
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
విశాఖపట్నం
శుక్రవారం 11 ఆగస్టు 2017 | 16



పల్లె నిద్ర



- వారంలో ఒక రోజు గ్రామాల్లో రాత్రి బస
- పథకాల అమలు తీరుపై పరిశీలన.. ఆకస్మికంగానే గ్రామ సందర్శన
- ఫిర్యాదుల పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ సెంటర్
- సీఎం దత్తత పంచాయతీ పెదలబుడులో చురుగ్గా అభివృద్ధి పనులు
- కొత్త సిలిండర్ల కొరతతో 'దీపం' జాప్యం
- సిట్ జాబితాలో వున్న రెవెన్యూ ఉద్యోగులకు త్వరలో నోటీసులు
- జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

6

పల్లెల్లో అంధకారం

ఎడాపెడా విద్యుత్ కోత



విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో చీకటిలో ఉన్న చోడవరం మెయిన్ రోడ్డు

- గంటల తరబడి సరఫరా నిలిపివేత
- నిర్వహణ పనుల పేరుతో పగలు...
- ఎమర్జెన్సీలోడ్ రిలీఫ్ పేరుతో రాత్రిపూట...
- ఉక్కపోత, దోమల మోతతో అల్లాడుతున్న జనం
- విద్యుత్ మిగులు రాష్ట్రంలో ఇదేమి దుస్థితి అంటున్న వినియోగదారులు

చోడవరం, ఆగస్టు 10: వేసవికాలం ముగిసి రెండు నెలలు దాటింది. సుమారు నెల రోజుల నుంచి ఎండలు తీక్షణంగా కాస్తున్నాయి. జనం ఉక్కపోతతో ఇబ్బంది పడుతున్నారు. మరోవైపు ఎమర్జెన్సీ లోడ్ రిలీఫ్(ఈఎల్ఆర్)

(మిగతా 14వ పేజీలో)

ఆటోల టెర్రర్



ప్రమాద సంఘటన దృశ్యం



మృతి చెందిన సత్యనారాయణ



మృతి చెందిన స్వరాజ్య లక్ష్మి(ఫైల్)

- అనకాపల్లి వద్ద రక్తమోడిన రహదారి
- మార్టూరు జంక్షన్ వద్ద ఎదురెదురుగా ఢీకొన్న ఆటోలు
- అక్కడికక్కడే ఒక యువకుడి దుర్మరణం
- చికిత్స పొందుతూ మరో ఇద్దరి మృతి
- ఏడుగురికి తీవ్ర గాయాలు.. ఆటోలు నుజ్జునుజ్జు
- మితిమీరిన వేగమే ప్రమాదానికి కారణమంటున్న ప్రత్యక్ష సాక్షులు

10

దూకుడుకు కళ్లెం వేయరా?

- అడ్డగోలుగా నిబంధనల ఉల్లంఘన
- మితిమీరిన వేగంతో డ్రైవింగ్
- పరిమితికి మించి ప్రయాణికుల తరలింపు
- డ్రైవర్‌కు ఇరువైపుల కూడా..
- గాల్లో కలుస్తున్న ప్రజల ప్రాణాలు
- చోద్యం చూస్తున్న రవాణా, పోలీస్ అధికారులు



10

పంట భూముల్లో చేపల చెరువులు



అల్లిపురం వద్ద చేపల చెరువులు

దేవరాపల్లి ప్రాంతంలో యథేచ్ఛగా తవ్వకం

- చేపల ఆహారంగా హానికరమైన వ్యర్థాల వినియోగం
- అడ్డగోలుగా నిబంధనల ఉల్లంఘన
- కాసులతో కళ్లు మూసేసుకున్న నియంత్రణ అధికారులు
- భూగర్భ జలాలకు పొంచి వున్న కాలుష్యం ముప్పు



పంట పొలాల మధ్య చేపల చెరువు

ఒకప్పుడు ఆ భూముల్లో వరి, ఇతర మెట్ట పంటలు పండించేవారు. వరి కలిసి రాక సరుగుడు తోటలు వేస్తే ధర పడిపోవడంతో ఏం చేయాలో రైతులకు తోచలేదు. అటువంటి తరుణంలో ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాలకు చెందిన వారు అడిగితే చేపల పెంపకానికి ఇచ్చారు. అయితే భూగర్భ జలాలు కలుషితం అవుతాయని చుట్టుపక్కల రైతులు ఆందోళన చెందుతున్నారు. -సెంటర్‌స్ప్రెడ్‌లో..

ఆ మూడు శాఖల.. లోగుట్టుపై 'సిట్' ఆరా!



రెవెన్యూ, రిజిస్ట్రేషన్, భూసర్వే శాఖలపై ప్రత్యేక దృష్టి
వివరాల సేకరణలో దర్యాప్తు బృందాలు

11

పిచ్చికుక్క దాడి

ఎనిమిది మందికి గాయాలు
ఎ.కొత్తపల్లిలో ఘటన

-వార్త 10వ పేజీలో..



కాలుపై పిచ్చికుక్క గాట్లు

విశాఖ-రాయపూర్ పాసింజర్ పునరుద్ధరణ

నేటి నుంచి అందుబాటులోకి..

విశాఖపట్నం: ఒడిశాలో గత నెల కురిసిన భారీ వర్షాల కారణంగా కూలిన రైల్వే వంతెన పునర్నిర్మాణ పనుల నేపథ్యంలో రద్దు చేసిన విశాఖ-రాయపూర్-విశాఖ పాసింజర్ సర్వీసులను (58528/58527) తిరిగి పట్టాలెక్కించారు. 58528 నంబరుతో నడిచే విశాఖ-రాయపూర్ పాసింజర్ గురువారం నుంచి, 58527 నంబరుతో నడిచే రాయపూర్-విశాఖ పాసింజర్ శుక్రవారం నుంచి రాకపోకలు సాగిస్తాయని వాల్తేరు డివిజన్ డీసీఎం బి.రామ్మోహనరావు తెలిపారు. కొన్ని రైళ్ల రద్దు, దారి మళ్లింపు, గమ్యం కుదింపు ఆగస్టు నెలాఖరు వరకు కొనసాగుతుందని పేర్కొన్నారు.

రద్దయిన రైళ్లు..

దుర్గ్-విశాఖ-దుర్గ్ (58529/58530), సంబల్‌పూర్-కోరాపుట్-సంబల్‌పూర్ ((58301/58302), రూర్‌కేలా-కోరాపుట్-రూర్‌కేలా (18107/18108), దుర్గ్-జగదల్‌పూర్-దుర్గ్ (18211/18212) పాసింజర్ రైళ్లను ఆగస్టు 31వ తేదీ వరకు రద్దు చేశారు.

దారి మళ్లింపు రైళ్లు..

హటియా-యశ్వంతపూర్-హటియా (12835/12836), అసన్సోల్-చెన్నై-అసన్సోల్ (12376/12375), టాటా-యశ్వంత్‌పూర్-టాటా (12889/12890), హటియా-యశ్వంత్‌పూర్-హటియా (18637/18638), హటియా-ఎర్నాకులం-హటియా (22837/22838), టాటా-యశ్వంత్‌పూర్-టాటా (18111/18112) ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆగస్టు 31వ తేదీ వరకు వయా బిలాస్‌పూర్, రాయపూర్, నాగపూర్, బల్లార్ష మీదుగా మళ్లించారు. కాగా బిలాస్‌పూర్-తిరుపతి-బిలాస్‌పూర్ (17481/17482) ఎక్స్‌ప్రెస్‌ను వయా రాయపూర్, గోండియా, బల్లార్ష, విజయవాడ మీదుగా మళ్లింపు మార్గంలో నడిపిస్తున్నారు.

రైళ్లకు పెళ్లిళ్ల సీజన్ ఎఫెక్ట్

చాంతాడంత నిరీక్షణ జాబితా

సికింద్రాబాద్, చెన్నై, హౌరా, బెంగళూరు రైళ్లకు డిమాండ్

విశాఖపట్నం: శ్రావణ మాసంలో వరుస పెళ్లి ముహూర్తాల ప్రభావం రైలు ప్రయాణాలపై పడింది. సికింద్రాబాద్, చెన్నై, బెంగుళూరు, హౌరా వెళ్లే రైళ్లకు డిమాండ్ పెరిగింది. వివాహాలకు స్వాతంత్ర్య దినోత్సవం, వారంతపు సెలవుల తోడవడంతో రైళ్లన్నీ రద్దీగా మారాయి. విశాఖ నుంచి బయలుదేరే ఎక్స్‌ప్రెస్‌లతోపాటు విశాఖ మీదుగా దూర ప్రాంతాల వెళ్లే రైళ్లకు తాకిడి నెలకొంది. సికింద్రాబాద్‌కు ప్రతిరోజూ నడిచే గోదావరి (12727), విశాఖ (17015), గరీబ్‌రథ్ ఎక్స్‌ప్రెస్ (12739), ఎల్‌టీటీ (18519) ఎక్స్‌ప్రెస్‌లతోపాటు విశాఖ-నాందేడ్ నాగావళి ఎక్స్‌ప్రెస్ (12755) రైళ్లకు ఈనెల 21వ తేదీ వరకు బెర్తులు నిండిపోయి 150కు పైగా నిరీక్షణ జాబితా ఏర్పడింది. 21వ తేదీ తరువాత కూడా రెండు, మూడు ఖాళీలు మినహా నెలాఖరు వరకు వెయిటింగ్ లిస్టు ఉంది. ఇక చెన్నై వెళ్లే మెయిల్ (12839), కోరమండల్ (12841), బొకారో (13351) ఎక్స్‌ప్రెస్ రైళ్లకు ఈనెల 21వ తేదీ వరకు బెర్తులు నిండిపోయాయి.

హౌరా, బెంగళూరు రైళ్ల తీవ్ర డిమాండ్

విశాఖ మీదుగా బెంగళూరు, హౌరా వెళ్లే రైళ్లకు తీవ్ర డిమాండ్ ఏర్పడింది. బెంగళూరు వెళ్లే ప్రశాంతి ఎక్స్‌ప్రెస్ (18463), హౌరా-యశ్వంత్‌పూర్ (12863) ఎక్స్‌ప్రెస్‌కు నెలాఖరు వరకు బెర్తులు నిండిపోయాయి. ఈ రైళ్లలో చాంతాడంత నిరీక్షణ జాబితా చూపుతోంది. ఇక హౌరా వెళ్లే ఫలక్‌నామా (12704) ఎక్స్‌ప్రెస్‌కు 16వ తేదీ వరకు రిగ్రెట్ ఆ తరువాత నెలాఖరు వరకు వెయిటింగ్ లిస్ట్ ఏర్పడడం గమనార్హం. ఫలక్‌నామాతోపాటు మెయిల్, కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌లలో నెలాఖరు వరకు బెర్తు లభించే పరిస్థితి లేదు. కాగా విశాఖ నుంచి విజయవాడకు ప్రతిరోజు నడిచే జన్మభూమి సింహాద్రి, రత్నాచల్ ఎక్స్‌ప్రెస్‌లకు తాకిడి ఏర్పడింది. ఏసీ చైర్ కార్ సీట్లకు డిమాండ్ ఏర్పడింది.



బొమ్మల తయారీకి కర్రను చిత్రిపడుతున్న మహిళలు

భళా.. వారి హస్తకళ

తరుణి

ఒకనాడు వంటింటికే పరిమితమైన ఆ మహిళలు నేడు కుటుంబానికి బాసటగా నిలుస్తున్నారు. తాము పొందిన శిక్షణతో అందమైన బొమ్మలను చెక్కుతూ అందరితో ఔరా.. అనిపించుకుంటున్నారు. ఇప్పటి వరకు ఏటికొప్పాక బొమ్మలంటే పురుషులు మాత్రమే తయారు చేస్తారని అందరికీ తెలుసు. కానీ మహిళలు కూడా ఈ వృత్తిలో చేయి తిరిగి ఉన్నారంటే నిజంగా ఆశ్చర్యమే అనిపిస్తుంది. ఈ రంగంలోనే కాకుండా ఈ మహిళలు వ్యాపార లావాదేవీలు దగ్గర్నుంచి, పిల్లలకు ఉన్నత చదువులు, వివాహాలు తదితర అన్ని బాధ్యతల్లో ఇంటి యజమానితో సమానంగా కీలకభూమిక పోషిస్తుండడం విశేషం.

- ఎలమంచిలి

ఏటికొప్పాకలో మహిళా వికాసం

స్వశక్తితో ఎదుగుతూ కుటుంబానికి బాసట

పురుషులకు దీటుగా హస్త కళారంగంలో రాణిస్తున్న మహిళలు

బతుకు నేర్పిన 'స్త్రీనిధి'

గ్రామంలోని సుమారు 50 మందికిపైగా మహిళలు డ్వాక్రా సంఘాల్లో ఉన్నారు. స్త్రీనిధి పథకం ద్వారా బ్యాంకుల నుంచి రుణాలు పొందారు. తీసుకున్న ఆ రుణాలతో అంకుడు కర్రను కొనుగోలు చేసిన దగ్గర్నుంచి వాటిని అపురూపమైన కళా ఖండాలుగా తీర్చిదిద్దే వరకు శ్రమిస్తారు. అనంతరం అందమైన బొమ్మలను తయారు చేస్తారు. ఈ హస్తకళాఖండాలను గ్రామంలోని బొమ్మల వ్యాపారులకు విక్రయిస్తుంటారు. ఆ వచ్చే డబ్బులలో కొంత బ్యాంకు రుణాన్ని తీర్చుతూ, మిగిలిన మొత్తాన్ని కుటుంబ పోషణకు ఖర్చుచేస్తున్నారు. ఇదిలావుండగా, గ్రామానికి చెందిన మరికొందరు కుమ్మరి సామాజికవర్గానికి చెందిన మహిళలు తమ వృత్తి నైపుణ్యతను పెంపొందించుకుని మట్టి వస్తువుల తయారీలో రాణిస్తున్నారు. ఇలా గ్రామంలో చాలామంది మహిళలు ఇంటిపని, వంటపనికే పరిమితం కాకుండా తమలోని నైపుణ్యానికి జీవంపోస్తూ ఇలా కుటుంబానికి చేదోడూ వాదోడుగా నిలుస్తూ పలువురి ప్రశంసలు అందుకుంటున్నారు.



స్వశక్తితో రాణిస్తున్న మహిళలు

అంకుడు కర్రతో ఎన్నెన్నో అందాలు

జాతీయ స్థాయిలో పేరుగాంచిన ఏటికొప్పాక గ్రామంలోని హస్త కళారంగంలో నేడు మహిళలు కూడా ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. అంకుడు కర్రను వివిధ పని ముట్ల సాయంతో తీర్చిదిద్దిన దగ్గర్నుంచి, దానిని విద్యుత్ మోటారుపై చిత్రిపట్టే వరకు శ్రమిస్తారు. అనంతరం అరుదైన హస్తకళా ఖండాలను సృష్టిస్తుంటారు. ఇలా తయారైన బొమ్మల ద్వారా రోజుకు రెండు వందల నుంచి మూడొందల రూపాయల వరకు సంపాదిస్తున్నారు. కేవలం వంటిల్లుకే పరిమితం కాకుండా స్వయం శక్తితో ఎదుగుతూ కుటుంబ పోషణకు చేదోడు వాదోడుగా నిలస్తున్నారు.



అందమైన బొమ్మలు తయారు చేస్తున్న దృశ్యం

స్వశక్తితో ఎదగాలన్నదే లక్ష్యం



బ్యాంకు నుంచి మా గ్రూపు సభ్యులమంతా కలిసి ఐదు లక్షల రూపాయలను రుణంగా తీసుకున్నాం. ఈ మొత్తంతో కొందరు లక్క బొమ్మలు తయారీ ద్వారా, మరి కొందరు నాతో పాటు పాడి గేదెలను కొనుగోలు చేసుకుని పాలసేకరణ ద్వారా రాణిస్తున్నాం. వాటి ద్వారా వచ్చే డబ్బులతో కుటుంబ పోషణకు మా వంతు సహకారం అందిస్తున్నాం.

- నక్కా ఈశ్వరమ్మ. డ్వాక్రా సంఘం అధ్యక్షురాలు, ఏటికొప్పాక

లక్క బొమ్మల తయారీలో శిక్షణ పొందాం



గ్రామంలో మా గ్రూపు మహిళలమంతా కలిసి లక్క బొమ్మల తయారీలో శిక్షణ పొందాం. ప్రస్తుతం నిత్యం లక్క బొమ్మలు తయారు చేయడంతో పాటు వాటిని గ్రామంలో ఉన్న వ్యాపారులకు విక్రయించడం కూడా మేమే చేస్తున్నాం. రోజుకు రూ. 200 నుంచి 300 వరకూ సంపాదిస్తున్నాం.

- బంగారి నాగరత్నం, హస్తకళాకారిణి

ఆధ్యాత్మికం

న్యాయంపూడి దుర్గాదేవి ఆలయంలో పూజలతో సకల శుభాలు

శ్రావణమాసంలో ఎక్కడ అమ్మవారి ఆలయం ఉన్నాసరే సాక్షాత్ లక్ష్మీ స్వరూపంగా భావించి పూజించడం వల్ల ఎంతో మంచి చేకూరుతుంది. ఆలయాలెన్ని ఉన్నా అమ్మవారు ఒక్కరేనన్న భావన చాలా మందిలో ఉంటుంది. శ్రావణమాసంలో వరలక్ష్మీ వ్రతం చేయడానికి వీలుపడని మహిళలు ఈ నెలలో వచ్చే ఏ శుక్రవారమైనా సరే వరలక్ష్మీ వ్రతం చేసుకోవచ్చునని పండితులు చెబుతుంటారు. నక్కపల్లి మండలం న్యాయంపూడి గ్రామంలో ఉన్న దుర్గాదేవి ఆలయానికి ఎంతో చరిత్ర ఉంది. శ్రావణమాసంలో ఇక్కడి ఆలయంలోని అమ్మవారిని దర్శించి, సంధ్యవేళల్లో దీపారాధన చేసి కుంకుమపూజలు చేయడం వల్ల ఏడాది పొడవునా సుఖసంతోషాలు కలుగుతాయని అర్చకులు శ్రీపాద కృష్ణశర్మ చెప్పారు.



శ్రీపాద కృష్ణశర్మ
అర్చకులు

పూజ చేసేటప్పుడు ఏ వస్తువులు అమ్మవారికి సమర్పించామనేది కాకుండా, భక్తి శ్రద్ధలతో సమర్పించామా? లేదా ?అనేదే ముఖ్యమన్నారు. పూజ అంటే ఒక వస్తువును భక్తితో, మనస్సుతో భగవంతుడికి అర్పించడమేనన్నారు. ఆధ్యాత్మిక భావాలు గల వారిలో ఎక్కువగా సత్వగుణం వుంటుందన్నారు. మహిళలు అమ్మవారి పూజ చేసేటప్పుడు ఏకాగ్రతతో అమ్మవారిని ధ్యానించాలని సూచించారు. న్యాయంపూడి గ్రామంలోని అమ్మవారిని దర్శించుకుని ఎక్కడికైనా వెళితే కార్యక్రమం దిగ్విజయమవుతుందన్న నమ్మకం భక్తుల్లో వుందన్నారు. సంతానలక్ష్మిగా, ధనలక్ష్మిగా ఆ తల్లి కాపాడుతుందని చెప్పారు.

నక్కపల్లి

14న పీఆర్‌టీయూ జిల్లా సమావేశం

కొత్తూరు : అనకాపల్లి పట్టణంలో ఈనెల 14న పీఆర్‌టీయూ జిల్లా సమావేశం నిర్వహిస్తున్నట్టు యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డీజీ నాథ్ తెలిపారు. గురువారం ఇక్కడ విలేకరులతో మాట్లాడారు. జిల్లా కమిటీ నియామకం, ఉపాధ్యాయుల పదోన్నతులు, బదిలీలు అంశాలపై చర్చించేందుకు మధ్యాహ్నం మూడు గంటలకు ఈ సమావేశం ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు.

జీఎస్ఎల్ఐ నగదు విడుదల

విశాఖపట్నం: సర్వీసులో ఉండగా మృతి చెందిన విశాఖ స్టీల్‌ప్లాంట్ కార్మికుల కుటుంబాలకు గ్రూప్ సేవింగ్ లింకడ్ ఇన్సూరెన్స్ నగదును ఎల్ఐసీ విడుదల చేసిందని ఉక్కు గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్, పీఎఫ్ ట్రస్టీ సభ్యులు పీవీ రమణమూర్తి, మంత్రి గోపినారాయణ తెలిపారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో మృతి చెందిన కార్మికులకు సంబంధించి రూ.34,85,747ను ఎల్ఐసీ విడుదల చేసిందని తెలిపారు. కార్మికుల కుటుంబాలు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నారని గతంలో పలుమార్లు విన్నవించిన నేపథ్యంలో ఎల్ఐసీ సంస్థ నగదు విడుదల చేసిందని పేర్కొన్నారు.

ఆర్డీవో వెంకటేశ్వర్లుపై బిగుస్తున్న ఉచ్చు

ఆయన జారీచేసిన ఉత్తర్వులపై దర్యాప్తునకు ఆదేశం.. ఇద్దరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ల నియామకం

విశాఖపట్నం, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): విశాఖ రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకటేశ్వర్లు ఎదుర్కొంటున్న ఆరోపణలపై కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ దర్యాప్తునకు ఆదేశించారు. ఈనాం, సింహాచలం దేవస్థానం భూముల విషయంలో ఆర్డీవో నిబంధనలకు విరుద్ధంగా కొన్ని ఉత్తర్వులు జారీ చేసినట్టు అభియోగాలు ఎదుర్కొంటున్నారు. ఆయనపై సిట్‌కు ఫిర్యాదులు అందాయి. దీనిపై వాస్తవాలను తెలుసుకొనేందుకు కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఇద్దరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను విచారణకు నియమించినట్లు తెలిసింది.

ఇటీవల విశాఖ ఆర్డీవో కార్యాలయం నుంచి భూముల విషయంలో జారీ అయిన అన్ని రకాల ఉత్తర్వులు సక్రమమా..? లేక నిబంధనలు ఉల్లంఘన జరిగిందా? అనే దానిపై ఎస్‌డీసీలు దర్యాప్తు జరిపి కలెక్టర్‌కు నివేదిక అందజేయనున్నారు. ఆర్డీవోపై అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ సిట్‌కు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో షోకాజ్ నోటీసులు జారీకి సిద్ధమవుతున్న తరుణంలో ఆర్డీవోపై ఇతరత్రా ఫిర్యాదులపై కలెక్టర్ ఇద్దరు ఎస్‌డీసీలను నియమించడం రెవెన్యూ ఉద్యోగ వర్గాల్లో చర్చనీయాంశమైంది.

ఆలయాల్లో దేవతా వృక్షాలకు ప్రాధాన్యం

దేవాదాయ శాఖ డీసీ మూర్తి: ఘనంగా టర్నర్ చౌల్ట్రీలో వనం-మనం

విశాఖపట్నం: దేవాదాయ శాఖ పరిధిలోని అన్ని ఆలయాల్లో దేవతా వృక్ష జాతులను నాటనున్నట్టు దేవాదాయ శాఖ ఉప కమిషనర్ ఎన్.వి.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. టర్నర్ చౌల్ట్రీలో గురువారం నిర్వహించిన వనం-మనం కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా చౌల్ట్రీలో దేవతా వృక్ష జాతులను ఆయన నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన వనం-మనం కార్యక్రమంలో దేవాదాయ శాఖ ముఖ్యభూమిక పోషిస్తున్నదన్నారు. దేవాదాయ శాఖ పరిధిలోని వందలాది ఆలయాల్లో దేవతా వృక్షాలైన రావి, మర్రి, కదబం, ఉసిరి, మారేడు, నేరేడు తదితర 18 రకాల వృక్షాలు నాటడానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. వాటిని నాటడంతో పాటు పరిరక్షణ బాధ్యతను ఆలయ సిబ్బంది చూసుకోవాలని సూచించామన్నారు. ఈ కార్యక్రమంలో టర్నర్ చౌల్ట్రీ ఈవో అల్లు జగన్నాథరావు, దేవాదాయ శాఖ పర్యవేక్షకులు బి.ఆర్.వి.వి.ప్రసాద్ పట్నాయక్, దేవాదాయ శాఖ ఈవోలు రామాబాయి, బండారు ప్రసాద్ పాల్గొన్నారు.


మొక్క నాటుతున్న దేవాదాయ శాఖ డీసీ మూర్తి

పింఛన్‌కు ఎన్నిసార్లు తిరగాలి..?

జన్మభూమి కమిటీ అంగీకరించకపోతే ఇవ్వరా?

పూట గడపడం కష్టమవుతోంది.. ఓ వృద్ధుడి ఆవేదన

రావికమతం: ఆయన వయస్సు 70 సంవత్సరాలు. భార్య తనువు చాలించింది. ఒక్కగానొక్క కొడుకు ఉపాధి కోసం తండ్రిని వదిలిపోయాడు. దీంతో నా అనే వారు లేక రోజు గడపడానికి నానా అగచాట్లు పడుతున్నాడు. రూ.1000 పింఛన్ వస్తే కొంత ఊరటగా ఉంటుందని పరితపిస్తున్నాడు. ఇందుకోసం ప్రభుత్వ కార్యాలయాలకు కాళ్లరిగేలా తిరుగుతున్నాడు. అయినా స్పందించే నాథులేక కునారిల్లిపోతున్నాడు. ఇదీ మండలంలోని మరుపాక పంచాయతీ శివారు గొల్లలపాలెం గ్రామానికి చెందిన చంద్రన దేముడు దీన గాథ.


ఆధార్ కార్డు చూపుతున్న దేముడు

నిరుపేద కుటుంబానికి చెందిన దేముడు భార్య రెండేళ్ల క్రితం మృతి చెందింది. అందొచ్చిన కుమారుడికి పెళ్లి కావడంతో పొట్టకూటికోసం తండ్రిని విడిచి ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాడు. బాగోగులు చూసే వారు లేకపోవడం.. వయస్సు మీదన పడడం సత్తువ లేక తిండికి ఇబ్బంది పడుతున్నాడు. దీంతో పింఛన్ వస్తే ఊరట ఉంటుందని గత ఏడాది కాలంగా దరఖాస్తు చేస్తున్నాడు. అయితే, పింఛన్‌కు అర్హత ఉన్నప్పటికీ ఆయన దరఖాస్తును తిరస్కరిస్తున్నారు. దీంతో రోజూ మండల పరిషత్ కార్యాలయానికి వస్తూ పింఛన్ ఇప్పించాలని అధికారులను వేడుకుంటున్నాడు. చివరికి తనకు పింఛన్ ఎందుకు రావడం లేదని అధికారులను గురువారం నిలదీశారు. జన్మభూమి కమిటీ ఆమోదం ఉంటేనేగాని ఏమీ చేయలేమని వారు తేల్చి చెప్పేశారు. దీంతో తన గోడు విలేఖరుల వద్ద వెలిబుచ్చుకున్నాడు. వృద్ధాప్యంలో ఉన్నప్పటికీ తనపై ఎవరూ జాలి చూపడం లేదని, జన్మభూమి కమిటీ సిఫారసు ఉంటేగాని పింఛన్ ఇవ్వలేమని చెబుతున్నారని, ఇదెక్కడి న్యాయమని దేముడు వాపోయాడు.

ఈ విషయమై ఎంపీడీవో జయప్రకాశరావును వివరణ కోరగా, అర్హత ఉన్న వెయ్యిమంది పింఛన్‌దారుల జాబితాను ప్రభుత్వానికి పంపామని చెప్పారు. డిసెంబర్ దాటితేగాని వాటి గురించి చెప్పలేమని పేర్కొన్నారు. అయితే దేముడు అనే వారెవరూ తనను కలవ లేదని ఎంపీడీవో స్పష్టం చేశారు.

15న కాఫీ మొక్కలు నాటే కార్యక్రమం

ఐడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి

పాడేరు: మన్యంలో ఈ నెల 15న భారీగా కాఫీ మొక్కలు నాటే కార్యక్రమం చేపడతామని ఐటీడీఏ పీవో రవి పట్టన్‌శెట్టి తెలిపారు. ఉపాధి హామి పథకం, ఐటీడీఏ, కాఫీ బోర్డు ఆధ్వర్యంలో 12 వేల ఎకరాల్లో కాఫీ తోటల పెంపకం చేపడుతున్నట్టు చెప్పారు. రైతుల ద్వారా కోటి 20 లక్షల కాఫీ మొక్కలు సెకండరీ నర్సరీలో పెంచుతున్నట్టు చెప్పారు. రైతులు వారి భూముల్లో అడవి శుభ్రత, లైన్ మార్కింగ్ తదితర పనులు చేసుకుని మొక్కలు నాటుకోవడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన చెప్పారు. ఉపాధి పథకం, కాఫీ ఫీల్డ్ ఉద్యోగులను ఒక్కొక్కరిని ఒక్కో గ్రామానికి కేటాయించి, వారి ద్వారా సంబంధిత రైతులతో కాఫీ మొక్కలు నాటిస్తామని పీవో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని హార్టికల్చర్ కన్సల్టెంట్, ఎంపీడీవో, ఉపాధి పథకం ఏపీడీ, ఏపీవో, అసిస్టెంట్ డైరెక్టర్(కాఫీ) పర్యవేక్షణలో చేపడతామని ఆయన వివరించారు.

జడ్పీ స్థాయి సంఘ సమావేశం రేపు

విశాఖపట్నం, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): జిల్లా పరిషత్ స్థాయి సంఘ సమావేశం శనివారం జరుగుతుందని జడ్పీ సీఈవో జయప్రకాశ్‌నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. జడ్పీ సమావేశ మందిరంలో జరగనున్న సమావేశానికి కమిటీల ప్రతినిధులు, అధికారులు హాజరుకావాలని కోరారు.

రూ.8 కోట్లతో అప్పన్న మెట్ల మార్గం అభివృద్ధి

సింహాచలం : వరాహ లక్ష్మీనృసింహ స్వామి మెట్ల మార్గం ఆకర్షణీయంగా అభివృద్ధి చేసేందుకు పక్కా ప్రణాళిక ప్రకారం కృషి చేస్తున్నట్టు దేవాదాయశాఖ రాష్ట్ర కమీషనర్ వైవీ అనురాధ అన్నారు. అప్పన్న ఆలయ అనువంశిక ధర్మకర్త, కేంద్ర మంత్రి పూసపాటి అశోక్‌గజపతిరాజు సూచన మేరకు సింహగిరి మెట్లమార్గాన్ని సుమారు రూ.ఎనిమిది కోట్లు వెచ్చించి అభివృద్ధి చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో గురువారం దేవాదాయ శాఖ పర్యవేక్షక ఇంజనీర్ సుబ్బారావు, సింహాచల దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కోడూరి రామచంద్రమోహన్‌తో కలిసి ఆమె మెట్లమార్గంలో కాలినడకన పరిశీలించారు.

ఈ సందర్భంగా స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ ప్రకృతి అందాలకు ప్రాధాన్యం ఇస్తూ మెట్లమార్గాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఇందులో భాగంగా జలధారల నుంచి వచ్చే నీటిని ప్లాస్టిక్ గొట్టాల ద్వారా కాకుండా మెట్లమార్గాన్ని ఆనుకుని రాతితో దోనెల్లా చేయాలని ఆమె సూచించారు. ఆ విధంగా మెట్ల పక్కగా నీటి ప్రవాహం ఉంటే అరకు, అనంతగిరిలోని ఆహ్లాదకర వాతావరణం ఇక్కడ కూడా ఆవిష్కృతం అవుతుందన్నారు. ఇంజనీర్లు ప్రతిపాదించిన డ్రెస్డ్‌గ్రానైట్ మెట్ల నిర్మాణం వల్ల వ్యయం సుమారు 30 శాతం పెరిగే అవకాశం ఉందని, అంతేగాకుండా సహజత్వం కోల్పోయే అవకాశం ఉన్నందున ప్రస్తుతం ఉన్న ఎస్‌డీఆర్‌నే వాడాలని సూచించినట్టు తెలిపారు. మార్గం మధ్యలో రెస్టింగ్ ప్లేస్‌లను మరింత అందంగా తీర్చిదిద్దాలన్నారు. ఈ పర్యటనలో ఆమె వెంట దేవస్థానం కార్యనిర్వాహక ఇంజనీర్ కోటేశ్వరరావు, డీఈలు బి.మల్లేశ్వరరావు, సీహెచ్‌వీ రమణ, స్థపతులు డీవీఎస్ రాజు (శిల్పి రాజు), అమ్మన్‌రాజా, ఏఈ బి.రాంబాబు, ఎస్.సన్యాసిరావు తదితరులు ఉన్నారు.

కనకమ్మకు ప్రత్యేక పూజలు

వన్‌టౌన్ : శ్రీకనకమహాలక్ష్మీ అమ్మవారిని దేవాదాయ శాఖ రాష్ట్ర కమిషనర్ వైవీ అనూరాధ గురువారం రాత్రి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆమె ఆలయ అభివృద్ధి పనులపై దేవస్థాన ఈవో ఎస్.జ్యోతిమాధవి, డిప్యూటీ ఎడ్యుక్యూటివ్ ఇంజనీర్ చలమలశెట్టి వెంకటరమణతో చర్చించారు. ఆలయంలో ఇటీవల ఏర్పాటు చేసిన వాహన పార్కింగ్ ప్రదేశాన్ని పరిశీలించారు. ఆధునీకరించిన వంటశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

లబ్బూరు మార్గంలో ఆర్టీసీ బస్సులు కరువు

ఆరేళ్ల క్రితమే రూ. ఏడున్నర కోట్లతో రోడ్డు నిర్మాణం పూర్తి

అయినా 68 గ్రామాల గిరిజనులకు తప్పని నడక కష్టాలు

ముంచంగిపుట్టు, ఆగస్టు 10: మండలంలో గల లబ్బూరు జంక్షన్ నుంచి లక్ష్మీపురం వరకూ నూతనంగా నిర్మించిన ప్రధాన రహదారి అలంకార ప్రాయంగా మారింది. సుమారు రూ. 7కోట్ల 50 లక్షలు వెచ్చించి తారురోడ్డు నిర్మాణం చేపట్టి సుమారు ఆరేళ్లు కావస్తోంది. అయినా నేటికీ అటుగా ఆర్టీసీ బస్సు సర్వీసులను నడపడంలేదు. దీంతో కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా తప్పా గిరిజనులకు రవాణా కష్టాలు గట్టెక్కడంలేదు. నూతన రహదారి నిర్మాణంతో జోలాపుట్టు, బరడ, లక్ష్మీపురం, రంగబయలు, బుంగాపుట్టు, బాబుసాల తదితర పంచాయతీలకు సంబంధించి సుమారు 68 గ్రామాల గిరిజనుల రవాణా కష్టాలు తీరుతాయనుకున్న వారి ఆశ నిరాశగానే మిగిలిపోయింది. అలాగే నూతన రహదారి నిర్మాణం కాంట్రాక్టర్ల జోబులు నింపాయే తప్పా ప్రజలకు ఆశించిన స్థాయిలో ఉపయోగపడటంలేదు. గత్యంతరం లేక ప్రైవేటు వాహనాలు ఎక్కడంతో తరచూ ప్రమాదాల బారిన పడుతున్నామని ఆ ప్రాంతీయులు వాపోతున్నారు. కొన్ని సందర్భాల్లో ప్రైవేటు వాహనాలు లేకపోతే పదుల కిలోమీటర్లు కాలినడకన మండల కేంద్రానికి చేరుకుంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లబ్బూరు జంక్షన్ నుంచి బరడ మీదుగా లక్ష్మీపురం పంచాయతీ కేంద్రం వరకూ పక్కారహదారి సౌకర్యం కల్పించినా .. ఆర్టీసీ బస్సుసర్వీసును అధికారులు నడపడంలేదు. దీంతో ఆ రహదారిపై ఆధారపడి ఉన్న గిరిజనులు రాకపోకలు సాగించేందుకు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. ఏచిన్నపాటి అవసరానికైనా పంచాయతీ కేంద్రానికి వెళ్ళాలన్నా, మండల కేంద్రం రావాలన్నా కాళ్ళకు పనిచెప్పాల్సి దుస్థితినెలకొంది. అదే విధంగా మండల కేంద్రంలో నిర్వహించే వారపు సంతతో పాటు జోలాపుట్టు, రూడకోడ, బూసిపుట్టు, బంగారుమెట్టలో నిర్వహించే వారపు సంతలకు వివిధ రకాల నిత్యావసర సరకులను విక్రయించేందుకు వెళ్లడం కష్టసాధ్యంగా ఉంటుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



నిరుపయోగంగా ఉన్న లబ్బూరు రహదారి



కాలినడకన వెళుతున్న లక్ష్మీపురం ప్రాంతీయులు

అర్ద దశాబ్దం క్రితమే ఆర్టీసీ సర్వే

ఇప్పటికే పలు మార్లు ఆర్టీసీ అధికారులు లక్ష్మీపురం-లబ్బూరు మార్గంలో ఆర్టీసీ బస్సు సర్వీసును నడిపేందుకు సర్వేలు నిర్వహించారు. సర్వేలు చేపట్టి ఐదు సంవత్సరాలు కావస్తున్నా బస్సు సర్వీసులు నడపక పోవడంతో స్థానికులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి ఇటుగా ఆర్టీసీ బస్సు సర్వీసులు నడపాలని కోరుతున్నారు.

ప్రైవేటు వాహనాలతో ప్రమాదాలు



లక్ష్మీపురం మార్గంలో ఆర్టీసీ బస్సు సర్వీసును అధికారులు పడిపేందుకు తగు చర్యలు తీసుకోవాలి. బస్సు నడపాలని అధికారులు. ప్రజాప్రతినిధులకు ఎన్ని సార్లు వినతులు అందించిన ఫలితం కానరావడంలేదు. ప్రైవేటు వాహనాలు ఎక్కడం వలన తరచూ ప్రమాదాల బారినపడుతున్నాం

- కె. త్రినాథ్, వైస్ ఎంపీపీ, కర్లాపొదర్ గ్రామం

కావిడి, గుర్రాలపైనే ఆధారం

రహదారి సౌకర్యం ఉన్నప్పటికీ బస్సు సౌకర్యంలేకపోవడం వలన వివిధ పనులు నిమిత్తం పంచాయతీ, మండల కేంద్రాలకు వెళ్ళేందుకు కాలినడకన వెళుతున్నాం. సంతల్లో సరకులు విక్రయించేందుకు తీసుకువెళ్ళేందుకు కావిడి, గుర్రాలు, ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సిన దుస్థితి నెలకొంది. బస్సు నడిపితే రవాణా కష్టాలు గట్టెక్కుతాయి.

- కె. చంద్రుపడాల్, దొరగూడ గ్రామం

ముఖ్యమంత్రి ఆకస్మిక రాకతో

ఆగ్రహానికి గురయ్యాం

పున్నమి రిసార్ట్ నిర్వహణ అంశమై పర్యాటక శాఖ జనరల్ మేనేజర్ రామకృష్ణ

సిబ్బంది బాధ్యతగా పనిచేస్తేనే సంస్థలో మనుగడ



రిసార్టు ఆవరణలో పర్యాటక శాఖ జీఎం రామకృష్ణ, తదితరులు

అరకురూరల్: పున్నమివేలీ రిసార్టును పరిశుభ్రం చేసే లోపే ముఖ్యమంత్రి రావడంతో ఆయన ఆగ్రహానికి గురయ్యామని.. పర్యాటక శాఖ జీఎం రామకృష్ణ వివరణ ఇచ్చారు. రిసార్టు నిర్వహణతీరుపై ముఖ్యమంత్రి ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో పర్యాటక శాఖ జీఎంను విలేకరులు గురువారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిస్థితిని వివరించారు. వాస్తవానికి ముఖ్యమంత్రి బుధవారం ఉదయం వస్తారని తమకు తెలియదని, సభ ముగిసిన తర్వాతే రిసార్టుకు వస్తారనే సమాచారం ఉందన్నారు. సీఎం పర్యటనలో విధులకు వచ్చిన పలువురు ముందురోజు రాత్రి భోజనాలు చేసిన తర్వాత ఆ గదులను సిబ్బంది శుభ్రం చేయలేదన్నారు. దీనికి తోడు రిసార్ట్‌లోని ఈతకొలను, పరిసరాలు మరమ్మతుల దశలో ఉన్నాయని పేర్కొన్నారు. వీటిన్నింటినీ పరిశీలించిన ముఖ్యమంత్రి అసంతృప్తి చెంది ఉంటారన్నారు. ఏది ఏమైనా సిబ్బంది విధులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాల్సిన బాధ్యత ఉందన్నారు. దిగువ స్థాయి ఉద్యోగి అయినా బాధ్యతయుతంగా వ్యవహరిస్తేనే ఆ సంస్థలో మనుగడ ఉంటుందన్నారు.

కాగా ఈ రిసార్టులను త్రీస్టార్ స్థాయికి అభివృద్ధి పరిచే కార్యక్రమానికి చర్యలు తీసుకుంటున్నట్టు తెలిపారు. ఇందులో భాగంగానే ఇటీవల టూరిజం ముఖ్యకార్యదర్శి ముఖేశ్‌కుమార్ మీనా, ఎండీ శుక్లా పర్యటనకు వచ్చారన్నారు. జీఎం వెంట డీవీఎం సుదర్శన్, ఈఈ గంగరాజు, డీఈఈ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

గురుకులాల్లో సీఆర్టీ పోస్టుల భర్తీకి కౌన్సెలింగ్

పాడేరు రూరల్: మన్యంలోని ఏపీఆర్ గురుకుల కళాశాల, పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను అర్హత గల సీఆర్టీలతో భర్తీ చేసేందుకు గురువారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు స్థానిక గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కెఎస్ఎస్. శర్మ, గుమ్మకోట పాఠశాల ప్రిన్సిపాల్ జె. వేణుప్రసాద్ కౌన్సెలింగ్ చేశారు. అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలించారు.

అనంతరం ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులకు పాఠాలను భోధించే విధంగా డెమో తరగతులను నిర్వహించి అభ్యర్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. అలాగే గురుకుల కళాశాలల్లో పోస్టుల భర్తీకి కూడా కౌన్సెలింగ్ నిర్వహించారు.

ప్రతి నెలా మందులు అందజేయరూ..

ఎన్టీఆర్ ట్రస్ట్‌కు కిడ్నీ బాధితుడి వినతి

అరకురూరల్: పీజీ చదువుకుని ప్రైవేటు స్కూల్‌లో టీచర్‌గా పని చేస్తున్న అరకులోయ యువకుడు బి.గిరిధర్‌కు ఓ కిడ్నీ పాడైంది. దీంతో అతడి తల్లి కిడ్నీ ఒకటి ఇవ్వడంతో ప్రాణాపాయం తప్పింది. అయితే గిరిధర్ మందులను జీవితాంతం వాడాల్సిన అవసరం ఉంది. ఈ క్రమంలో నెలకు రూ.పదివేలు వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గత ఏడాది ఆదివాసీ దినోత్సవంకు అరులోయకు విచ్చేసిన ముఖ్యమంత్రికి ఈ కిడ్నీ సమస్య అనంతరం జరిగిన కిడ్నీ మార్పిడి, అందుకు అయిన ఖర్చులను వివరిస్తూ సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ఆర్థిక సాయం చేయాలని వినతిపత్రం అందజేయడంతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి సాయం అందించారు. అయితే ఎన్‌టీఆర్ ఛారిటబుల్ ట్రస్ట్ వారు ఇలాంటి వ్యాధిగ్రస్తులకు మందులు నేరుగా అందజేస్తారని తెలిసింది. ఈ క్రమంలో మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడును బుధవారం స్థానికులతో కలిసి గిరిధర్ వినతిపత్రం అందజేశారు. ఇందుకు అయ్యన్నపాత్రుడు సానుకూలంగా స్పందించి ఎన్‌టీఆర్ ట్రస్ట్ ప్రతినిధులతో మాట్లాడి మందులు పంపిణీ చేసేలా తనవంతు సాయం చేస్తానన్నారు.



మంత్రి అయ్యన్నపాత్రుడికి వినతిపత్రం అందిస్తున్న బి.గిరిధర్

కల్వర్టుకు మరమ్మతులు చేయాలి

● తలాబుతోటవాసుల డిమాండ్



దెబ్బతిన్న కల్వర్టును చూపుతున్న గిరిజనులు

ముంచంగిపుట్టు: మండలంలోని సుజనకోట పంచాయతీ తలాబుతోట సమీపంలో దెబ్బతిన్న కల్వర్టు మరమ్మతు పనులు చేపట్టాలని ఆ ప్రాంత గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. గురువారం ఆ ప్రాంతీయులు ఎస్.లైకోన్, కె.మోహన్‌రావు, కె.కొండబాబు, ఎస్.వెంకటరమణలు విలేకర్లతో మాట్లాడుతూ, తలాబుతోట ప్రధాన రహదారి మార్గం మధ్యలో నూతనంగా నిర్మించిన కల్వర్టు కోతకు గురైందన్నారు. కల్వర్టు బీటలు బారిపోవడంతో పాటు కల్వర్టు ఇరువైపులా సిమ్మెంట్ పెచ్చులూడిపోతున్నాయి. దీంతో ఏ క్షణంగా కల్వర్టు నేల మట్టం అవుతుందోనన్న భయాందోళన నడుమ వాహన రాకపోకలు సాగిస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా స్పందించడం లేదని వాపోయారు.

డిజిటల్ తరగతులను వినియోగించుకోండి: డీడీ

పాడేరు రూరల్: ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు డిజిటల్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయకుమార్ సూచించారు. పట్టణంలోని శ్రీకృష్ణాపురం బాలికల పాఠశాలలో గురువారం డిజిటల్ తరగతులు, ల్యాప్‌టాప్‌లను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గిరిజన ప్రాంత విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపర్చేందుకు 50 ఏ-గ్రేడు పాఠశాలలను గుర్తించి డిజిటల్ తరగతులను ఏర్పాటు చేశామన్నారు. ఈ తరగతుల వల్ల విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయన్నారు. అలాగే విద్యార్థుల్లో కంప్యూటర్‌పై అవగాహన పెంచేందుకు ల్యాప్‌టాప్‌లు దోహదపడతాయని చెప్పారు. విద్యార్థులకు ఆరు నెలల శిక్షణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మూన్నాళ్ల ముచ్చటే!

ఆశ్రమాల్లో గ్యాస్ వినియోగంపై ఐటీడీఏ వైఖరి ● నిలిచిన సిలెండర్ల సరఫరా

పొగ రహిత జిల్లాలో కాలుతున్న కట్టెలపొయ్యిలు



వంటకు వినియోగిస్తున్న కట్టెలు

అనంతగిరిరూరల్, ఆగస్టు 10: ఏ ఇంటిలోనూ కర్రల పొయ్యిలు వెలగడానికి వీలులేదు. గ్యాస్ స్టవ్‌లను వినియోగించడం ద్వారా జిల్లాను పొగరహితం చేస్తున్నామని ప్రభుత్వం ప్రకటనలు గుప్పిస్తోంది. ఐతే గిరిజన ప్రాంతంలో ఆశ్రమ పాఠశాలల్లో ఐటీడీఏ తీరు అందుకు విరుద్ధంగా ఉంది. పదేళ్ల కిందట ఆశ్రమ పాఠశాలలకు ఇచ్చిన గ్యాస్ కనక్షన్‌లు మూలకు చేరగా.. గత ఏడాది అప్పటి పీఓ హరినారాయణన్ వసతి గృహాల్లో తప్పని సరిగా గ్యాస్ పొయ్యిలనే వాడాలని ఆదేశాలు జారీ చేశారు. ఇదే క్రమంలో ఇండేన్ గ్యాస్‌ను సరఫరా చేశారు. అయితే సరఫరా అర్ధాంతరంగా నిలిచిపోవడంతో ఆశ్రమాల్లో గ్యాస్ వినియోగం మూణాళ్ల ముచ్చటగానే మారింది. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ఇప్పటి వరకు ఏ వసతి గృహానికి గ్యాస్ సరఫరా కాకపోవడంతో మళ్లీ వంటకోసం కట్టెలనే వినియోగిస్తున్నారు. పేరుకు పొగరహిత జిల్లా అయినప్పటికీ ఆశ్రమ పాఠశాలల్లో మాత్రం పొగపూరిత కట్టెలపొయ్యిలే వంటకు ఆధారం అవుతున్నాయి. పాఠశాలల్లో వంటకు భారీగా వంటచెరకు అవసరం కావడంతో సమీప అడవుల్లో సేకరించిన కట్టెలను వినియోగిస్తున్నారు. దీనివల్ల పర్యావరణానికి ముప్పు వాటిల్లుతోంది. మరోవైపు వంటచెరకు పేరిట నిధులు సైతం అధికంగా ఖర్చుచేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇదిలా ఉండగా ఈ ఏడాది అనంతగిరి, పెదబయలు, హుకుంపేట వంటి మండలాల్లో జీసీసీ గ్యాస్ గొడౌన్‌లు ప్రారంభించింది. దాంతో ఆయా గొడౌన్‌ల నుంచి పాఠశాలలకు గ్యాస్ సరఫరాచేస్తారని అందరూ భావించారు.



అలంకార ప్రాయంగా ఉన్న గ్యాస్ సిలెండర్లు

పాఠశాలలతో పాటు అంగన్‌వాడీలకు గ్యాస్ సరఫరా జరుగుందని ఆశించారు. కాని వాస్తవ పరిస్తితి అందుకు భిన్నంగా ఉంది. జీసీసీ గొడౌన్‌లలో కార్యకలాపాలు పూర్తిగా ప్రారంభం కాకపోగా, వసతి గృహాలకు గతంలో ఇచ్చిన ఇండేన్ కనక్షన్‌లు సమీపంలో ఏర్పాటుచేసిన గ్యాస్ కంపెనీలకు మార్పుచేసుకోవాల్సి ఉంది. ఈ చర్య ఇప్పటికీ ప్రారంభం కాకపోవడంతో వసతి గృహాల్లో వంట చెరకే ఆధారం అవుతోంది. ఫలితంగా వేలాది రూపాయలతో మంజూరు చేసిన గ్యాస్‌స్టవ్‌లు, సిలెండర్లు పాఠశాలల్లో అలంకారప్రాయమయ్యాయి. ఇప్పటికైనా దీనిపై ఐటీడీఏ ఒక విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని మన్యం వాసులు కోరుతున్నారు.

ఏటీడబ్ల్యుఓ వివరణ

ఈ అంశమై అనంతగిరి ఏటీడబ్ల్యూవో సూర్యనారయణను 'ఆంధ్రజ్యోతి' వివరణ కోరింది. ఆయన స్పందన ఆయన మాటల్లోనే.. అనంతగిరితోపాటు అరుకులోయ డుంబ్రిగుడ వంటి మండలాల్లో ఈ ఏడాది గ్యాస్‌సరఫరా జరగడంలేదు.చింతపల్లి కొయ్యూరు మండలాల్లో జూన్ వరకు సరఫరా జరిగినా బిల్లులు కాకపోవడంతో ప్రైవేటు గ్యాస్ ఏజన్సీ సరఫరా నిలిపివేసింది దాంతో ఆయా మండలాలలకు సమీపంలో ఉండే గ్యాస్ ఏజెన్సీలకు వసతిగృహలలోని గ్యాస్ కనెక్షన్‌లను బదిలీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం



కొత్తూరు కస్తూర్బా పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న గ్యాస్ స్టవ్




కట్టెల పొయ్యిపై చేస్తున్న వంట

పాఠశాలలు లేని గ్రామాలు గుర్తిస్తున్నాం

కె. నాగభూషణం, ఇన్‌చార్జ్ ఎంఈవో, ముంచంగిపుట్టు

ఇంటర్వ్యూ



ప్రశ్న: గిరిజన విద్యార్థులకు సంపూర్ణ విద్య అందించేందుకు ఎటువంటి చర్యలు చేపడుతున్నారు?

జవాబు: నాన్ రెసిడెన్సియల్ స్పెషల్ ట్రైనీ క్యాంప్(ఎన్ఆర్ఎస్‌టీసీ)లో భాగంగా గ్రామాల్లో సర్వే నిర్వహించి పాఠశాలలు లేని గ్రామాలను గుర్తించడం జరుగుతోంది. ఇప్పటికే 15 గ్రామాలను గుర్తించాం. సర్వే పూర్తి అయిన వెంటనే ఆయా గ్రామాలో చదువుకు దూరంగా ఉన్న పిల్లలకు విద్య బోధన ప్రారంభమవుతుంది. అలాగే బడిఈడు పిల్లలు బడికి వెళ్లే విధంగా చూస్తున్నాం. గిరిజన విద్యార్థులకు సంపూర్ణ విద్య అందే విధంగా కృషిచేస్తున్నాం.

ప్రశ్న: విద్యార్థులకు పుస్తకాల పంపిణీ పూర్తి అయిందా?

జవాబు: ఈ ఏడాదికి సంబంధించి పుస్తకాలు పంపిణీ 90 శాతం పూర్తైంది. మొత్తం 45 వేలు పుస్తకాలకు ప్రతిపాదనలు పంపగా 42 వేల 200 పుస్తకాలు వచ్చాయి. రెండో విడతలో 2వేల 600 పుస్తకాలు కావాలని ప్రతిపాదనలు పంపించాం.

ప్రశ్న: శిథిలం చేసిన పాఠశాల భవనాల స్థానంలో నూతన పాఠశాల భవనాలు నిర్మాణం జరగకపోవడానికి కారణం ?

జవాబు: విద్యాశాఖ అధికారుల ఆదేశాల ప్రకారం మండలంలో శిథిలావస్థకు చేరిన సుమారు 118 పాఠశాల భవనాలను గుర్తించి నేలమట్టం చేశాం. వాటి స్థానంలో నూతన భవనాలు, అదనపు భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తాం.

ప్రశ్న: విద్యార్థుల సమస్యలు పరిష్కారానికి ఎటువంటి చర్యలు చేపడుతున్నారు?

జవాబు: పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి ఉన్నతాధికారుల దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకు వెళుతున్నాం. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా కృషి చేస్తున్నాం.

- ముంచంగిపుట్టు

నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

పెదబయలు: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం సామారం తనిఖీలకు ప్రజావేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో సత్యనారాయణ గురువారం తెలిపారు. ఈ నెల 2వ తేదీ నుంచి 10వ తేదీ వరకు ఉపాధి హామి పథకంలో భాగంగా కొనసాగుతున్న పనులపై సామాజిక తనిఖీల ఆడిట్ తుదిదశకు చేరుకుంది. దీంతో శుక్రవారం 10 గంటలకు ప్రజావేదికను ప్రజా ప్రతినిధులు, అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు.

క్రీడాకారులకు రిజర్వేషన్‌పై హర్షం

పాడేరు రూరల్: ప్రతిభ గల క్రీడాకారులకు ఉద్యోగ నియామకాల్లో రెండు శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై గిరిజన క్రీడాకారుల విభాగం నాయకులు ఎస్.రాంబాబు, ఎం.కొండబాబు హర్షం వ్యక్తం చేశారు. గురువారం విలేఖరులతో వారు మాట్లాడుతూ, గిరిజన క్రీడాకారులకు సరైన ప్రోత్సాహం లేక ఎంతో మంది మరుగున పడిపోతున్నారన్నారు. ఈ తరుణంలో ప్రభుత్వం ప్రతిభగల క్రీడాకారులకు రాయితీని వర్తింపజేయడంపై ఆనందదాయమన్నారు. ఐటీడీఏ పరిధిలో ప్రతి క్రీడాకారులకు రాయితీ కల్పించాలని కోరారు.

ఉపాధ్యాయులు పోరాటలకు సిద్ధం కావాలి

యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పి.నీలకంఠం



యూటీఎఫ్ జెండాను ఆవిష్కరిస్తున్న నీలకంఠం

ముంచంగిపుట్టు, ఆగస్టు 10: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటానికి సిద్ధం కావాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి పి.నీలకంఠం పిలుపునిచ్చారు. యూటీఎఫ్ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో గురువారం ఘనంగా నిర్వహించారు. సంఘం జెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి యూటీఎఫ్ నిరంతరం ఉద్యమిస్తుందన్నారు. అలాగే రాష్ట్రంలో అత్యధిక సభ్యత్వం కలిగిన ఏకైక పెద్ద సంఘం యూటీఎఫ్ అని అన్నారు. ఇదిలా ఉండగా తాము 2015 జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. ఉన్నత పాఠశాలల్లో యోగా విద్యను బలవంతంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టడం మానుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు కె. సూర్యనారాయణ, కె. రామారావు, ఎల్. దాసు, బి. బాబూరావు, ఎస్. మాలయ్య, ఎం. ధర్మారావు, సీహెచ్ రాజుపడాల్, కె. గణపతి తదితరులు పాల్గొన్నారు.

రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు


కొయ్యూరు: రాయితీ రుణాల మంజూరుకు గురువారం అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, బ్యాంకు మేనేజర్లు ఈ ప్రక్రియను చేపట్టారు. ముందుగా అభ్యర్థులకు అవగాహన కల్పించారు. అనంతరం వారి ధ్రువపత్రాలను పరిశీలించారు. అయితే ఎస్సీ కార్పొరేషన్ ద్వారా తొమ్మిది, బీసీలకు 80, కాపు కార్పొరేషన్ ద్వారా 95, వికలాంగులకు తొమ్మిది, మైనార్టీలకు మూడు చొప్పున యూనిట్లు మంజూరు కాగా, ట్రైకార్ లక్ష్యం ఎంత అనేది స్పష్టం కాకపోవడంతో ఎస్టీ అభ్యర్థులు నిరాశ చెందారు. అలాగే బ్యాంకర్లకు కూడా లక్ష్యాలు నిర్దేశించకపోవడంతో లబ్ధిదారుల ఎంపిక విషయమై తర్జనభర్జన పడ్డారు. దీంతో అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలించి వెనక్కి పంపేశారు.

బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ మొరాయింపు

పెదబయలు: మండల కేంద్రంలో బీఎస్ఎన్ఎల్ బ్రాడ్‌బ్యాండ్‌తో పాటు 3జీ సేవలు సైతం సక్రమంగా పనిచేయకపోవడంతో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం నుంచి బ్రాడ్‌బ్యాండ్, 3జీ సిగ్నల్ పనిచేయక వివిధ అవసరాలకు మారుమూల ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనులు నానా అవస్థలు పడ్డారు. ఆన్‌లైన్ పనులు జరగడం లేదని వాపోతున్నారు. బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ పనిచేయకపోయనా టెలికం అధికారులు కనీసం పట్టించుకోకపోవడంతో బీఎస్ఎన్ఎల్ వినియగదారులు తీవ్ర మండిపడుతున్నారు. తరచూ ఇలాంటి ఇబ్బందులు తలెత్తుతున్నా శాశ్వత పరిష్కారానికి ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని, దీంతో ఆన్‌లైన్ పనులకు ఆటంకం కలుగుతుంది. వేరే నెట్‌వర్క్ లేకపోవడంతో బీఎస్ఎన్ఎల్‌నే నమ్ముకోవాల్సి వస్తుంది. ఇది సక్రమంగా పనిచేయక నానా అవస్థలు పడుతున్నామని వాపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ సమస్యను శాశ్వత పరిష్కారానికి తగు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు, మారుమూల ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

అనంతగిరి వాసులకు ఉచిత వైఫై

అనంతగిరిరూరల్: అనంతగిరి మండల కేంద్ర వాసులకు బిఎస్ఎన్ఎల్ ఉచిత వైఫైను అందుబాటులోకి తేనుంది. అరకులోయ ఎంపీ కొత్తపల్లి గీత దత్తత గ్రామమైన అనంతగిరిలో ఫ్రీ వైఫైను ఏర్పాటుచేయాలని ఆమె ఆదేశించడంతో ఆదిశగా బిఎస్ఎన్ఎల్ చర్యలు ప్రారంభించింది. ఈమేరకు స్థానిక ఎక్స్ఛేంజ్‌లో వైఫైను ప్రయోగాత్మకంగా వైఫైను ఏర్పాటు చేశారు.సాంకేతికంగా అన్ని ఏర్పాట్లు చేసి మరి కొన్ని రోజుల్లో మండల కేంద్ర వాసులకు ఫ్రీవైఫైను అందుబాటులోకి తేనున్నారు. అనంతగిరిలో సమాచార వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉన్న నేపధ్యంలో ఫ్రీ వైఫై పూర్తిగా అందుబాటులోకి వస్తే ఎంతో ప్రయోజనమని అనంతగిరి వాసులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.





పల్లె నిద్ర

విశాఖపట్నం, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఏదో ఒక గ్రామంలో వారంలో ఒక రోజు పల్లెనిద్ర చేసి, ఆయా గ్రామాల పరిధిలోని ప్రభుత్వ పథకాల అమలు తీరును పర్యవేక్షిస్తామని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ వెల్లడించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. పల్లెనిద్ర కార్యక్రమం ఎక్కడ వుంటుందో ఒక్క రోజు ముందుగా కూడా ప్రకటించకుండా, ఆకస్మికంగా గ్రామాన్ని సందర్శిస్తానన్నారు. సీఎం ఆదేశాల మేరకు జిల్లాలో ఫిర్యాదుల పర్యవేక్షణకు ఇప్పటికే తాత్కాలిక కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను నిర్వహిస్తున్నామని, 500 చదరపు అడుగుల విస్తీర్ణంలో విశాఖలో ప్రత్యేక కమాండ్ కట్రోల్ సెంటర్ ఏర్పాటుకు అవసరమైన చర్యలు చేపడతున్నామని పేర్కొన్నారు. కమాండ్ సెంటర్‌లో సీసీ కెమెరాల ద్వారా జిల్లాలో జరుగుతున్న అన్ని కార్యక్రమాలను నిరంతరం పర్యవేక్షించే అవకాశం ఉంటుందన్నారు. సీపీ సూచనలతో ముందుగా నగర పరిధిలో ప్రభుత్వ కార్యాలయాలకు అనుసంధానం చేసి, క్రమంగా జిల్లాలో అన్ని కార్యాలయాలకు విస్తరిస్తామని తెలిపారు.

సీఎం దత్తత గ్రామం పెదలబుడులో అన్ని రకాల పనులకు పరిపాలనా పరమైన ఆమోదం ఇచ్చామని కలెక్టర్ తెలిపారు. టెండర్లు దక్కించుకున్న కాంట్రాక్టర్లు కొన్ని పనులు చేపట్టడంలో జాప్యం చేస్తున్న మాట వాస్తవమేనని, ఆయా పనులు కూడా వేగవంతం చేసేందుకు గడువు నిర్దేశించామని చెప్పారు. జిల్లాలో దీపం వంట గ్యాస్ కనెక్షన్ల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిచేశామని, గ్యాస్ సిలిండర్లు అవసరం మేరకు లేకపోవడంతో పంపిణీ పూర్తిచేయలేకపోయామని తెలిపారు. ఒకటి, రెండు వారాల్లో జిల్లాకు అవసరమైన వంటగ్యాస్ సిలిండర్లు అందుబాటులోకి వస్తాయన్నారు. ఉపాధి పనులకు సంబంధించి కన్వర్జెన్సీ నిధులు విడుదలయ్యాయని, కొన్ని మండలాల్లో కూలీలకు చెల్లింపులు జరగలేదన్నారు. నిధులు విడుదల కాగానే చెల్లింపులు జరపాలని డ్వామా అధికారులను ఆదేశించామన్నారు. గ్రామీణ గృహనిర్మాణ పనులు, అంగన్‌వాడీ, పంచాయతీ భవన నిర్మాణ పనులు పూర్తిచేయాలని ఆయా శాఖల అధికారులకు గడువు నిర్దేశించామని పేర్కొన్నారు. జిల్లాను పర్యాటక రంగంగా మరింత గుర్తింపు తేవాలని సీఎం చంద్రబాబు ఆలోచిస్తున్నారని, అరకు, విశాఖ నగర పరిధిలోని మరిన్ని పర్యాటక స్థలాలను గుర్తించి అభివృద్ధి చేసేందుకు రూ.110 కోట్ల అంచనాలతో ఐఎల్‌ఎఫ్‌ఎస్ ద్వారా డీపీఆర్ సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు.

సిట్ సూచనలను పరిశీలిస్తున్నాం..

సిట్ విచారణలో భాగంగా గుర్తించిన ప్రతి అంశాన్ని పరిగణలోకి తీసుకొని పరిశీలిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. రెండు వేలకు పైగా ఫిర్యాదుల విషయంలో ఎక్కువగా ప్రైవేటు వ్యక్తుల ఫిర్యాదులే ఉన్నాయన్నారు. రెవెన్యూ శాఖలో ఉద్యోగులకు సిట్ సూచన మేరకు త్వరలోనే నోటీసులు జారీ చేస్తామన్నారు. ఎంతమందికి నోటీసులు ఇస్తామనేది ఇంకా నిర్ణయించలేదని తెలిపారు. ఎవరికి ఏ కారణంతో నోటీసులు జారీ చేశామనే వివరాలు త్వరలోనే మీడియాకు వెల్లడిస్తామన్నారు. సిట్ విచారణ పారదర్శకంగా సాగుతున్నదని, దీంతో జిల్లాలో పరాధీనంలో వున్న ప్రభుత్వ భూములు తిరిగి స్వాధీనం చేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

అత్యాచార బాధితులకు 'వన్‌స్టెప్' ఆశ్రయం


మహారాణిపేట : అత్యాచారాలకు గురైన బాధితులకు వన్‌స్టెప్ పేరుతో చికిత్సతో కూడిన ఆశ్రయం ఏర్పాటు చేయనున్నట్టు కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ జి.అర్జున్ తెలిపారు. ఇందుకోసం ఆస్పత్రి ప్రాంగణంలోనే 3000 చదరపు అడుగల స్థలాన్ని సేకరించినట్టు తెలిపారు. ఇందుకు సంబంధించి గురువారం ఆయన వివరాలను వెల్లడించారు. యాసిడ్ దాడులు, నిర్భయ కేసుల్లో బాధితులకు చికిత్స అందిస్తూ వారికి ఆసరా అందించే విధంగా రూ.45 లక్షల కేంద్ర ప్రభుత్వ నిధులతో భవనాన్ని నిర్మించనున్నట్టు చెప్పారు. ఈ భవన నిర్మాణం కోసం ఆస్పత్రిలోని పాథాలజీ విభాగం ఎదురుగా ఉన్న స్థలాన్ని సేకరించి ప్రతిపాదనలు పంపినట్టు తెలిపారు. ఇటువంటి వాటిని ప్రతి జిల్లాలో నిర్మించే ప్రతిపాదనలో భాగంగా కేజీహెచ్‌లో ఏర్పాటు చేస్తున్నట్టు అర్జున్ వెల్లడించారు.

కోస్టుగార్డులో క్రాస్‌కంట్రీ ఛాంపియన్‌షిప్

విశాఖపట్నం, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి) : కోస్టుగార్డు ఆధ్వర్యంలో గురువారం క్రాస్‌కంట్రీ చాంపియన్‌షిప్ పోటీలు నిర్వహించారు. కోస్తాలో పలుచోట్ల వున్న కోస్టుగార్డు అధికారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. మొత్తం 12 కిలోమీటర్ల ఈవెంట్‌లో నౌకల్లో అధికారులు పలు సాహసాలు చేపట్టారు. పోటీల్లో ప్రథముడిగా నిలిచిన చందన ప్రసాద్‌కు ట్రోఫీని డీఐజీ కైలాస్‌నేగి అందజేశారు. కాగా రెడ్‌క్రాస్ సంస్థతో కలిసి కోస్టుగార్డు రెండురోజుల శిక్షణా శిబిరాన్ని నిర్వహించింది. విపత్తు సమయంలో బాధితులకు సాయం అందజేయడంలో ప్రతి ఒక్కరు ముందుండాలని అధికారులు కోరారు.









విప్పలపాలెం మినీ రిజర్వాయర్ నీరు విడుదల



నీరు విడుదల చేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు తారకవేణుగోపాల్

కృష్ణాదేవిపేట: ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వం ధ్యేయమని గొలుగొండ జడ్పీటీసీ సభ్యుడు చిటికెల తారక వేణుగోపాల్ అన్నారు. గురువారం గొలుగొండ మండలం విప్పలపాలెం మినీ రిజర్వాయర్ నీటిని కాలువలోకి ఆయన విడుదల చేశారు. ఈ సాగునీటి కాలువ సిమెంట్‌గట్టు, చెక్‌డ్యామ్, కొత్తగేట్ల ఏర్పాటుకు సుమారు కోటి రూపాయలు ఖర్చు చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ వేణుగోపాల్ మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు పడకూడదన్న ఉద్దేశంతో ప్రభుత్వం సాగునీటి వనరుల అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. విప్పలపాలెం సాగునీటి కాలువ గట్టు సిమెంట్ లైనింగ్ చేసినంత ఆయకట్టు వరకూ సాగునీరు అందేలా ఇరిగేషన్ అధికారులు చర్యలు చేపట్టారన్నారు. దీంతో ఆయకట్టు పరిధిలో ఉన్న ఎనిమిది వందల ఎకరాల్లో ఎక్కడా నీరుందలేదన్న మాట వినిపించకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. సాగునీటి కొరత లేకుండా రెండు పంటలు పండించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విప్పలపాలెం సాగునీటి కాలువ చైర్మన్ లగుడు రామ్మూర్తి నాయుడు, ఇరిగేషన్ నర్సీపట్నం డీఈఈ చిన్నంనాయుడు, ఏఈ పాత్రుడు, గొలుగొండ టీడీపీ మండల అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, కొయ్యూరు జడ్పీటీసీ గాడి శ్రీరామూర్తి, తెలుగు యువత మండల అధ్యక్షుడు బెల్లపు కొండలరావు, నాయుకులు ఆదపురెడ్డి ప్రభాకర్, పెట్ల నారాయణమూర్తినాయుడు, దేవాడ శేషు, రైతులు పాల్గొన్నారు.

ప్రతి విద్యార్థికీ లక్ష్యసాధన ఉండాలి



విద్యార్థిని రంజితకు నగదు అందజేస్తున్న దృశ్యం

నెహ్రూచౌక్ (అనకాపల్లి): ప్రతి విద్యార్థికి జీవితంలో ఏదైన సాధించాలనే పట్టుదల ఉండాలని అప్పుడే అనుకున్న గమ్యాన్ని చేరతామని ఆంధ్రా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ కె.పి.జె.హేమలత అన్నారు. పట్టణంలోని డీవీఎన్ డిగ్రీ కళాశాల ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డేను గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక రైతు భారతి ఏసీ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ఏ రంగంలోనైనా ఎదగాలంటే ఉన్నత లక్ష్యాలు అవసరమని విద్యార్థులకు సూచించారు. ప్రపంచంలో భారతదేశం అగ్రగామి కాబోతుందని, పౌరులుగా అందులో మన పాత్ర ఎంత ఉందో గుర్తుంచుకోవాలన్నారు. కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ కళాశాల విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. అనంతరం ఆంధ్రా యూనివర్సిటీలో రెండు బంగారు పతకాలు సాధించిన కళాశాల విద్యార్థిని డి.రంజిత పట్నాయక్‌ను 15 వేల నగదు బహుమతి ఇచ్చి అభినందించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పులువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కోరిబిల్లి రమేష్, వైస్ ప్రిన్సిపాల్ దయామాధురి, ఇతర అధ్యాపకులు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలలకు కోడిగుడ్ల సరఫరా

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

నక్కపల్లి : మండలంలోని మెరక గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు కోడిగుడ్లను సరఫరా చేశారు. నక్కపల్లి మండలంలోని డొంకాడ, జి.జగన్నాథపురం, సీతానగరం, చీడిక, దోసలపాడు, రేబాక తదితర గ్రామాల్లోని పాఠశాలలకు గుడ్లు సరఫరా చేయకపోవడంతో విద్యార్థులకు పెట్టలేదు. 'మధ్యాహ్న భోజనంలో గుడ్డు సున్నా' శీర్షికతో 'ఆంధ్రజ్యోతి'లో బుధవారం కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి అధికారులు స్పందించారు. తక్షణమే ఈ పాఠశాలలకు కోడిగుడ్లు పంపిణీ చేయాలని కాంట్రాక్టర్‌ను ఎంఈవో డీవీడీ ప్రసాద్ ఆదేశించారు. దీంతో బుధవారం సాయంత్రం నుంచి గురువారం వరకూ ఆయా పాఠశలలకు కోడి గుడ్లను సరఫరా చేశారు.

తమ పాఠశాలకు బుధవారం సాయంత్రం కోడిగుడ్లను పంపించారని సీతానగరం పాఠశాల హెచ్‌ఎం తోడపు వెంకటరమణ చెప్పారు.

6500 హెక్టార్లలో సూక్ష్మ నీటి సేద్యం

మైక్రో ఇరిగేషన్ పీడీ శ్రీనివాసరావు

రోలుగుంట : జిల్లాలో ఈ ఏడాది 6500 హెక్టార్లల్లో తుంపర, బిందు సేద్యానికి లక్ష్యంగా పెట్టుకున్నామని ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆర్.శ్రీనివాసరావు అన్నారు. గురువారం మండలంలోని గుండుబాడు పంచాయతీ బలిజిపాలెం, జె.నాయుడుపాలెం గ్రామాల్లో రైతుకు బిందు సేద్యంపై అవగాహన కల్పించారు. సంప్రదాయక పద్ధతుల్లో పంట వేసి ఆశించిన దిగుబడులు రాక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెట్టుబడి ఖర్చులు అధికమవుతున్న నేటి తరుణంలో వర్షాబావ పరిస్థితుల కారణంగా ఆందోళన చెందుత్ను రైతులకు మైక్రో ఇరిగేషన్ ఆసరాగా ఉంటుందన్నారు. బిందు్య సేద్యం ద్వారా అనంతపురం జిల్లాలో కూరగాయలు, పత్తి తదితర పంటలను సాగు చేసి మంచి దిగుబడులు సాధిస్తున్నారని చెప్పారు. ఆ దిశగా జిల్లా రైతులను కూడా వినిమోగించుకోవాలనే ఉద్దేశంతో ఈ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రైతులు సంప్రదాయక పద్ధతును మాని ఆధునిక, యాంత్రీకరణ వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేసుకోవాలని కోరారు. రైతులకు మోటారు, బోర్ వెల్ ఉంటే రాయితీపై అవసరమైన పరికరాలను అందజేస్తామన్నారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు 100 శాతం రాయితీపై బిందు సేద్యం పరికరాలను అందిస్తున్నామన్నారు. 5 నుంచి 10 ఎకరాల లోపు ఉన్న సాధారణ రైతులకు 70 శాతం రాయితీ, 10 ఎకరాలు దాటిన రైతులకు 50 శాతం రాయితీ, 5 ఎకరాల లోపు ఉంటే 90 శాతం రాయితీపై అందిస్తున్నట్లు తెలిపారు. బిందు సేద్యం ద్వారా 100 శాతం సాగు చేయాలని ఆ దిశగా రెతులను ప్రోత్సహిస్తున్నామన్నారు. సాధారణ సాగు ద్వారా చెరకు ఎకరానికి 30 టన్నులు దిగుబడి వస్తే బిందు సేద్యం ద్వారా ఎకరానికి 70 టన్నుల వరకు దిగుబడిని సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బడుగు వెంకట రమణ, బలిజి రామారావు, ఎంపీఈఓలు రామస్వామి, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పీడీ శ్రీనివాసరావు

రాజీవ్ జ్యోతి సద్భావన యాత్రకు ఘన స్వాగతం

పాయకరావుపేట : రాజీవ్ జ్యోతి సద్భావన యాత్రకు గురువారం సాయంత్రం పాయకరావుపేటలో ఘన స్వాగతం లభించింది. పెరంబదూర్‌లో ప్రారంభమైన యాత్ర సాయంత్రం పాయకరావుపేట వద్ద విశాఖ జిల్లాలోకి ప్రవేశించింది. మాజీ మంత్రి, డీసీసీ అధ్యక్షుడు పి.బాలరాజు ఆధ్వర్యంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు వై జంక్షన్ వద్ద సద్భావన యాత్రకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం సాంకేతికంగా అభివృద్ధి సాధించేందుకు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారన్నారు. ఆయన శృతి చిహ్నంగా ప్రతి ఏటా ఆగస్టు తొమ్మిదో తేదీన పెరంబదూర్‌లో ప్రారంభమైన రాజీవ్ జ్యోతి సద్భావన యాత్ర దేశవ్యాప్తంగా కొనసాగి ఢిల్లీ చేరుకుంటుందన్నారు. ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు భావితరాలకు తెలియజేసేందుకు ఈ యాత్ర ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జగతా శ్రీను, పాయకరావుపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిక్కాల శ్రీనివాసరావు, మహిళా అధ్యక్షురాలు కె.వరలక్ష్మి పాల్గొన్నారు.



స్వాగతం పలికిన డీసీసీ అధ్యక్షుడు బాలరాజు తదితరులు

ఎల్ఐసీ క్రీడా సంబరం

- ఘనంగా సౌత్ సెంట్రల్ జోనల్ క్యారమ్స్, చెస్ పోటీలు ప్రారంభం
- అంతర్జాతీయ క్యారమ్స్ క్రీడాకారిణులు అపూర్వ, నిర్మలకు సత్కారం



సాంస్కృతిక కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం



అపూర్వ, నిర్మలకు సత్కారం

విశాఖపట్నం (స్పోర్ట్సు): భారత జీవిత బీమా సంస్థ విశాఖ డివిజన్ నిర్వహిస్తున్న ఎల్ఐసీ సౌత్ సెంట్రల్ జోనల్ క్యారమ్స్, చెస్ పోటీలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. రెండు రోజులపాటు నిర్వహించే ఈ పోటీలను జీవీఎంసీ స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ బెలూన్లను గాల్లో ఎగురవేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మక జోనల్ స్థాయి పోటీలను విశాఖలో నిర్వహించడం ఆహ్వానించదగ్గ విషయమన్నారు. ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటకకు చెందిన 17 డివిజన్ల నుంచి క్రీడాకారులు పాల్గొనడం విశేషమన్నారు. ఇటువంటి టోర్నీలు వర్ధమాన, ఔత్సాహిక క్రీడాకారుల్లో స్ఫూర్తిని కలిగిస్తాయన్నారు. ఉద్యోగాలు చేస్తూ క్రీడల్లో రాణించడం అభినందనీయమని, వారు తమ పిల్లలను కూడా చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రోత్సహిస్తే ఉన్నత స్థాయికి చేరతారని సూచించారు. క్రీడల్లో రాణించిన వారికి రాష్ట్ర ప్రభుత్వం విశేషంగా ప్రోత్సహిస్తోందని తెలిపారు. అనేక ఉన్నత స్థాయి టోర్నీల నిర్వహణతో విశాఖ క్రీడారంగం శరవేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. అనంతరం అంతర్జాతీయ క్యారమ్స్ క్రీడాకారిణులు ఎస్.అపూర్వ, పి.నిర్మలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసీ రీజనల్ మేనేజర్ హైదరాబాద్ కె.విద్యానాథ్, టోర్నీ ఆర్గనైజింగ్ సెక్రటరీ డీవీఎస్‌వై శర్మ, మేనేజర్ (పీఅండ్ఐఆర్) ఎ.నాగేంద్రకుమార్, స్పోర్ట్సు ప్రమోషనల్ బోర్డు సభ్యులు ఎంవీఎన్ కిషోర్ కుమార్, జీఏ అంబేద్కర్ తదితరులు పాల్గొన్నారు.

క్యారమ్స్ తొలి రోజు ఫలితాలు

పురుషుల విభాగంలో ఎ.సుధాకర్, ఎస్.సత్యనారాయణ, బి.అజయ్‌కుమార్, పీవీ ప్రసాద్, డీఎన్ శివదాస్, భీమన్న, వీరలింగం. మహిళల కేటగిరీలో టి.సునంద, జీవీ పద్మావతి, అమలాదేవి, వీకే కాగిమల్లి గెలుపొందారు.

చెస్ తొలిరోజు ఫలితాలు

మహిళల విభాగంలో రాధికా దేవి, రేణుకా కుమారి, రాధాకుమారి. పురుషుల విభాగంలో కె.నారాయణ భట్, ఆర్.శ్రీధర్, ఎస్ఎం.రవిప్రకాష్ తలో రెండు పాయింట్లు సాధించారు.



చేపల చెరువుల కోసం పంట భూములను ఎక్సకవేటర్‌తో తవ్వుతున్న దృశ్యం



చేనులపాలెంలో చేపలు తీస్తున్న కూలీలు

దేవరాపల్లి ప్రాంతంలో యథేచ్ఛగా చెరువుల తవ్వకం

పంట భూముల్లో చేపల చెరువులు



చెరువుల్లో పట్టిన జెల్ల రకం చేపలు

దేవరాపల్లి, ఆగస్టు 10: దేవరాపల్లి మండలంలోని ఆ గ్రామాల్లో గతంలో వరి, ఇతర మెట్ట పంటలు వేసేవారు. వ్యవసాయం కలిసిరాకపోవడంతో సరుగుడు తోటలు వేశారు. ఇప్పుడు వాటి ధర కూడా పడిపోవడంతో ఏం చేయాలో పాలుపోలేదు. ఈ తరుణంలో ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాలకు చెందిన భూస్వాములు, చేపల పెంపకందారులు గ్రామాలకు వచ్చారు. పొలాలను చేపల పెంపకం కోసం లీజుకు ఇవ్వాలని అడిగారు. కనీస ఆదాయం వస్తుందన్న ఉద్దేశంతో రైతులు మొగ్గు చూపుతున్నారు. ఇంకేముంది పంట పొలాలను ఎక్స్‌కవేటర్లతో అడ్డగోలుగా చేపల చెరువులుగా మార్చేస్తున్నారు. చేపలకు ఆహారంగా వేసే వ్యర్థాలు, ఇతర రసాయనాల వల్ల భూగర్భ జలాలు కలుషితం అవుతాయని, వర్షపు నీరు పోయే మార్గం లేక తమ పంటలు ముంపునకు గురవుతాయని చుట్టుపక్కల రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎటువంటి అనుమతులు లేకుండా పట్టపగలు యథేచ్ఛగా చేపల చెరువుల తవ్వకాలు చేపడుతుంటే సంబంధిత నియంత్రణ అధికారులు తమకేమీ పట్టనట్టుగా వ్యవహరిస్తున్నారు.



పంట కాలువ పక్కనే చేపల చెరువు



రవాణా చేయడానికి చేపలను కాటా వేస్తున్న దృశ్యం

ప్రశాంత వాతావరణానికి, పచ్చని పంట పొలాలకు, ఉద్యాన తోటలకు దేవరాపల్లి మండలం పేరుగాంచింది. కానీ ఈ పచ్చదనానికి తూట్లు పడుతున్నాయి.... ప్రశాంతతకు భంగం వాటిల్లుతున్నది. భూమాతను కాలుషితం చేసే చేపల చెరువులు రాబోతున్నాయి. మండలంలోని దేవరాపల్లి, తారువ, ఎం.అలమండ, కొత్తపెంట, చేనులపాలెం, వీరభద్రపేట, కలిగొట్ల గ్రామాల్లో, రైవాడ జలాశయానికి సమీపంలో చేపల చెరువులు తవ్వుతున్నారు. గతంలో వ్యవసాయ పంటలకు గిట్టుబాటు ధరలు లభించక సరుగుడు తోటలు వేసుకున్న రైతులు... ఇప్పుడు సరుగుడు ధర కూడా పడిపోవడంతో చేపల చెరువుల కోసం పొలాలను ఐదు నుంచి 10 సంవత్సరాల పాటు ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాలకు చెందిన భూస్వాములు, చేపల పెంపకందారులకు లీజుకు ఇచ్చేస్తున్నారు. లేదంటే ఏ ఏడాదికాఏడాది లీజ్ ఒప్పందం చేసుకుంటున్నారు.

గత ఏడాది ఇక్కడ వున్న చేపల చెరువుల్లో క్యాట్ ఫిష్‌ను సాగు చేసేవారు. వాటికి ఆహారంగా కుళ్లిన కోడిగుడ్లు, కోళ్ల గెత్తం, చికెన్ షాపుల నుంచి సేకరించిన వ్యర్థాలను వేసేవారు. వీటిపై ఫిర్యాదులు రావడంతో క్యాట్ ఫిష్ సాగును తగ్గించారు. ఇప్పుడు క్యాట్ ఫిష్ తరహాలోనే వుండే జెల్ల రకం చేపలను పెంచుతున్నారు. ఈ చెరువుల్లో చేపలను పట్టిన తరువాత, నీటిని(మురుగు) పంట పొలాల్లోకి, గెడ్డల్లోకి విడిచిపెడుతున్నారు. తరువాత రైవాడ జలాశయం పంట కాలుల నుంచి నీటిని చేపల చెరువుల్లోకి నింపి, కొత్తగా చేప పిల్లలను వేస్తున్నారు.

పంటలు నీట మునిగిపోతున్నాయి.



రైవాడ జలాశయానికి సమీపంలో చేపలు చెరువులు తవ్వడం వల్ల దిగువన ఉన్న పంట పొలాలకు నష్టం జరుగుతున్నది. నీరు కలుషితం అవుతున్నది. చేపల చెరువుల చుట్టూ పెద్ద ఎత్తున గట్లు వేయడంతో మా పొలాల్లో కురిసిన అధిక వర్షపునీరు బయటకు వెళ్లే మార్గం వుండడంలేదు. దీంతో పంటలు తెగుళ్లబారిన పడుతున్నాయి.

కొల్లి కొండబాబు, రైతు, దేవరాపల్లి

అనుమతులు లేకుండా చేపల చెరువుల తవ్వకం



ప్రభుత్వ శాఖల అనుతులు లేకుండా ఇష్టారాజ్యంగా చేపల చెరువులు తవ్వుతున్నారన్నారు. గిరిజనులకు రైతులకు డబ్బు ఎరగా వేసి, పంట భూమును చెరువులుగా మార్చేస్తున్నారు. వీటివల్ల భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించి అనుమతులు లేకుండా చేపల చెరువులు తవ్విన వారిపై చర్యలు తీసుకోవాలి.

సీహెచ్ రాజు, గిరిజన సంఘం నాయకుడు

అనుమతి లేని చెరువులకు నోటీసులు

ఎస్.నారాయణరావు, ఏడీ, మత్స్యశాఖ, విశాఖపట్నం

అనుమతులు లేకుండా చేపల పెంపకం కోసం చెరువులు తవ్విన వారికి నోటీసులు ఇచ్చే అవకాశం ఉంది. తవ్విన చెరువుకు దరఖాస్తు చేసుకుని, అనుమతి పొందాలని ఆదేశాలిస్తాం. ఆ మేరకు చెరువు తవ్వకందారులు తమ చెరువులకు అనుమతి పొందాల్సి ఉంటుంది. చెరువు అనుమతికి 500 రూపాయల డీడీ తీసి ద రఖాస్తు చేసుకుంటే, మండలస్థాయిలో వ్యవసాయ, ఉద్యానవన, మత్స్య శాఖ అధికారులతో కూడిన కమిటీ సదరు స్థలాన్ని పరిశీలించి, చెరువు అనుమతి కోసం కలెక్టర్‌కు నివేదిస్తుంది. చెరువు తవ్వకాలకు అనుమతి కోసం పరిసర రైతుల నుంచి ఎలాంటి అభ్యంతరాలు ఉండకూడదు. చెరువు పక్కన ఉన్న రైతులు అభ్యంతరాలు వ్యక్తం చేస్తే అనుమతి మంజూరు విషయంలో పునరాలోచన ఉంటుంది. చెరువు తవ్వే భూమి జిరాయితీ అయి ఉండాలి. కనీసం రెండు ఎకరాల భూమి ఉండాలి. పంటపొలాలకు 15 మీటర్ల దూరం ఉండాలి.

దేవరాపల్లి మండలంలో 40 ఎకరాల్లో 25 చెరువులు వున్నట్టు మా దృష్టికి వచ్చింది. ఒక్క కలిగొట్ల పంచాయతీ నుంచి ఒక చెరువుకు మాత్రమే దరఖాస్తు వచ్చింది. ఇది పరిశీలనలో ఉంది.

ఆర్టీసీ విశాఖ విహారం

సందర్శనీయ స్థలాలకు ప్రత్యేక సర్వీసులు

ద్వారకా బస్‌స్టేషన్, ఆగస్టు 10: ఆర్టీసీ విశాఖ రీజియన్ యాజమాన్యం 'విశాఖ విహారం' పేరుతో ప్రత్యేక సర్వీసులు నడిపేందుకు నిర్ణయించింది. పర్యాటక స్వర్గధామంగా విశాఖ నగరం మారుతున్న నేపథ్యంలో వివిధ ప్రాంతాల సందర్శనకు నిత్యం వందలాది మంది విశాఖ వస్తున్నారు. ముఖ్యంగా వారాంతపు సెలవు రోజులు, పర్వదినాల్లో వచ్చే వారి సంఖ్య చాలా ఎక్కువ. వీరంతా నగరంలోని దర్శనీయ స్థలాలను తిలకించేందుకు ఆసక్తి చూపుతున్నారు. వీరిని కోరుకునే చోటుకు తీసుకువెళ్లి నగర అందాలు, ప్రఖ్యాత స్థలాలను దర్శించుకునేందుకు వీలుగా ఆర్టీసీ ఈ విశాఖ విహారం ప్రత్యేక సర్వీసులు ఆపరేట్ చేసేందుకు నిర్ణయించింది. ప్రధానంగా ప్రతి శని, ఆది వారాలు, ఇతర పర్వదినాల్లో వీటిని నడిపేందుకు నిర్ణయించి అందుకు ఏర్పాట్లు చేసింది. శనివారం నుంచే ఈ ప్రత్యేక బస్సులు ఆపరేట్ చేసేందుకు అధికారులు నిర్ణయించారు. ఈ ప్రత్యేక సదుపాయంలోని ముఖ్యాంశాలను ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జి.సుధేశ్‌కుమార్ తెలిపారు.

- ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం ఏడు గంటల వరకు ఈ పర్యటన ఉంటుంది. ద్వారకాబస్‌స్టేషన్, గురుద్వారా, మద్దిలపాలెం బస్‌స్టేషన్, అక్కయ్యపాలెం ప్రాంతాల నుంచి విశాఖ విహారం ప్రత్యేక బస్సులు బయల్దేరనున్నాయి.
- సింహాచలం దేవస్థానం, తొట్ల కొండ, భీమిలి గోకార్డింగ్, రుషికొండ, కైలాసగిరి, వుడా పార్కు , ఆర్‌కే బీచ్‌లను దర్శించిన తరువాత తిరిగి బయల్దేరిన స్థలానికే బస్సు చేరుకుంటుంది.
- ప్రయాణచార్జీ మనిషి ఒక్కంటికీ రూ.300లు, పిల్లలకు, సీనియర్ సిటిజన్స్‌కు టిక్కెట్టులో రాయితీ ఉంటుంది. వాటర్ బాటిల్ కాంప్లిమెంట్‌గా ఇస్తారు.
- ఆర్టీసీ ద్వారకా కాంప్లెక్సులోని రిజర్వేషన్ కౌంటర్‌లోకాని, ఆన్‌లైన్‌లో ముందస్తుగా టిక్కెట్టు రిజర్వు చేసుకోవాలి.





వర్మీ కంపోస్టు యూనిట్లు

చీడికాడలో ప్రయోగాత్మక కేంద్రం
ప్రతి ఇంటికీ రెండు డస్ట్‌బిన్‌లు
రోజూ తడి, పొడి చెత్త సేకరణ
ప్రత్యేకంగా సిబ్బంది ఏర్పాటు
సంపద కేంద్రంలో నాలుగు వర్మీ కంపోస్టు యూనిట్లు
ప్రతి యూనిట్ నుంచి ఏటా మూడు వేల కిలలో ఎరువు ఉత్పత్తి
వర్మీకంపోస్టు కిలో రూ.15 కొనుగోలుకు ముందుకు వచ్చిన సంస్థలు
పొడి చెత్తను వేరుచేసి, తుక్కు కింద విక్రయం
పంచాయతీకి అదనపు ఆదాయం
రాష్ట్రస్థాయి రిసోర్స్ కేంద్రంగా గుర్తింపు



'చెత్త నుంచి సంపద తయారీ' కేంద్రం

చెత్త నుంచి సంపద

చీడికాడ: చెత్త నుంచి సంపద తయారీ కేంద్రంలో ఉత్పత్తి అవుతున్న వర్మీకంపోస్టు కొనుగోలుకు మార్క్‌ఫెడ్, నందినీ సంస్థలు ముందుకు రావడంతో చీడికాడలో యూనిట్ పనులను వేగవంతం చేశారు. వర్మీకంపోస్టు కిలో రూ.15లుగా నిర్ణయించడంతో పంచాయతీకి ఏటా రెండు లక్షల రూపాయలకుపైగా ఆదాయం రానున్నది.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు సుమారు రూ.7.5 లక్షలతో చీడికాడలో 'చెత్త నుంచి సంపద తయారీ' కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా షెడ్డు నిర్మించారు. వర్మీకంపోస్టు ఫిట్స్ ఏర్పాటు చేశారు. ఇక్కడ పనిచేసే సిబ్బంది కోసం రెండు మరుగుదొడ్లు నిర్మించారు. చుట్టూ కంచె వేసి, ఆవరణలో పూలమొక్కలు నాటారు. మరోవైపు గ్రామంలో ప్రతి ఇంటి నుంచి తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేందుకు, ఇంటికి రెండేసి డస్ట్‌బిన్‌లు ఇచ్చారు. సుమారు రెండు వేల డస్ట్‌బిన్‌లు పంపిణీ చేయగా, వీటి కొనుగోలుకు అవసరమైన నిధులు సుమారు లక్ష రూపాయలను మాడుగుల ఎమ్మెల్యే బూడి ముత్యాలనాయుడు అందజేశారు. గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బంది లాగుడు బండితో రోజూ ప్రతి ఇంటికి వెళ్లి తడి, పొడి చెత్తలను సేకరిస్తారు. ఇందుకుగాను ఐదుగురు సిబ్బందిని ప్రత్యేకంగా నియమించారు. ఇళ్లల్లో నుంచి తడి, పొడి చెత్తలను సేకరించడమే కాకుండా ఆయా వీధుల్లో చెత్తను ఎరివేస్తారు. మురుగు కాలువలను శుభ్రం చేస్తారు. ఇదే సమయంలో వీధుల్లో చెత్త వేయడం వల్ల కలిగే అనర్థాల గురించి ప్రజలకు వివరించి వారిని చైతన్య పరుస్తారు. వీధులన్నీ శుభ్రంగా వున్నాయా? లేదా? అన్నది పరిశీలించి, పంచాయతీ అధికారులకు సమాచారం ఇవ్వడానికి 'పంచాయతీ రిపోర్టర్'ను నియమించారు. ఇతను రోజూ అన్ని వీధుల్లో తిరిగి పరిశీలిస్తారు. సంపద తయారీ కేంద్రానికి నైట్ వాచ్‌మన్‌ని నియమించారు.

రోజూ సేకరించే తడి, పొడి చెత్తలను ఈ కేంద్రానికి తరలిస్తారు. తడి చెత్తను వర్మీకంపోస్టు యూనిట్‌లో వేస్తారు. దీనిలో వానపాములను వదులుతారు. వర్మీ కంపోస్టు తయారీ కోసం నాలుగు యూనిట్లను ఏర్పాటు చేశారు. ప్రతి నెలా ఒక యూనిట్‌లో తడి చెత్తను వేస్తారు. రెండో నెలలో మరొకటి.... ఈ విధంగా నాలుగు నెలలకు

పొడి చెత్త నుంచి ఎరువు...

నాలుగు యూనిట్లు. నాలుగో నెల చివర మొదటి యూనిట్‌లో ఎరువు సిద్ధమవుంది. కంపోస్టు నుంచి వానపాములను వేరు చేసి, కంపోస్టును బస్తాల్లోకి నింపుతారు. మళ్లీ చెత్త వేయడం ప్రారంభించి, వానపాములను దానిలో వదులుతారు. ఒక్కో యూనిట్ నుంచి ఏడాదికి మూడుసార్లు వర్మీ కంపోస్టు లభిస్తుంది. ఒక్కో యూనిట్ నుంచి ఒక్కోసారి 1000 కిలోల వర్మీకంపోస్టు వస్తుంది. నాలుగు యూనిట్ల నుంచి ఏటా 12 వేల కిలోల ఎరువు వస్తుంది. కిలో రూ.15 చొప్పున మార్క్‌ఫెడ్, నందినీ సంస్థ కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకున్నాయి. వర్మీ కంపోస్టు అమ్మకం ద్వారా రెండు లక్షల రూపాయల వరకు ఆదాయం వస్తుందని అంచనా.



'చెత్త నుంచి సంపద తయారీ' కేంద్రాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్(ఫైల్)

పొడి చెత్త నుంచి....

పొడి చెత్తలో ఇనుప ముక్కలు, ప్లాస్టిక్ కవర్లు/గ్లాసులు, ప్లాస్టిక్ బాటిల్స్, గాజుసీసాలు, తదితర వ్యర్థాలు వుంటాయి. వీటిని వేరు చేసి చేస్తారు. ఇనుము మినహా మిగిలిన వాటిని ముక్కలుగా చేయడానికి యంత్రాన్ని ఏర్పాటు చేశారు. వీటిని తుక్కు వ్యాపారులకు విక్రయిస్తారు.



రెండు రంగుల డస్ట్‌బిన్‌లు

రాష్ట్ర రిసోర్సు కేంద్రంగా చీడికాడ సంపద కేంద్రం:

చీడికాడలో నిర్మించిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని రాష్ట్ర రిసోర్సు కేంద్రంగా రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ ఎంపిక చేశారు. ఇప్పటికే సుమారు 10 పంచాయతీల పాలకసభ్యులు, సిబ్బంది ఇక్కడకు వచ్చి, ఈ కేంద్రాన్ని పరిశీలించి వెళ్లారు.


వీధులన్నీ పరిశుభ్రంగా వుంటున్నాయి



రోజూ ఇళ్ల నుంచి చెత్త తీసుకెళ్లడంతో వీధులన్నీ పరి శుభ్రంగా వుంటున్నాయి. రోడ్ల మీద చెత్తను కూడా ఎప్పటి కప్పుడు తీసేస్తున్నారు. చెత్తాచెదారం వల్ల కలిగే అనర్థాల గురించి సిబ్బంది తెలియపరుస్తున్నారు. గ్రామంలో చాలా వరకు సీసీరోడ్లు వేశారు. కొన్ని వీధుల్లో డ్రైనేజీలు నిర్మించాల్సి వుంది.

లాలం మహలక్ష్మి, గృహిణి, చీడికాడ

చీడికాడలో ప్రయోగాత్మకం....



చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని చీడికాడలో ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేశాం. స్వచ్ఛభారత్‌లో భాగంగా గ్రామాన్ని పరిశుభ్రంగా వుంచడం, పంచాయతీకి ఆదాయం సమకూరేలా ఏర్పాట్లు చేశాం. గ్రామస్థులు కూడా బాగా సహకరిస్తున్నారు. వర్మీకంపోస్టు కొనుగోలుకు రెండు సంస్థలు ముందుకు వచ్చాయి. పంచాయతీకి అదనపు ఆదాయం వస్తుంది. దీనిని రాష్ట్రస్థాయిలో రెండో ఆదర్శ కేంద్రంగా గుర్తించి, రాష్ట్ర రిసోర్సు కేంద్రంగా ఎంపిక చేయడం ఆనందంగా వుంది.

బి.చైతన్య, ఈవోపీఆర్‌డీ, చీడికాడ

చెత్తను పూర్తిగా తొలగిస్తున్నాం



చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం ఏర్పాటుతో గ్రామం పరిశుభ్రంగా మారింది. వీధుల్లో ఎవరూ చెత్త వేయకుండా చర్యలు చేపట్టాం. చెత్తవల్ల పారిశుధ్యం లోపిస్తుందని, దీనివల్ల రోగాలు వస్తాయని ప్రజలకు వివరిస్తున్నాం. వర్మీకంపోస్టు కొనుగోలుకు రెండు సంస్థలు ముందుకు రావడంతో ఎరువు తయారీని మరింత పెంచాలని అనుకుంటున్నాం. దీనివల్ల పంచాయతీకి ఆదాయం పెరుగుతుంది.

దాసరి పంపురు, సర్పంచ్
యర్రా అప్పారావు, ఉపసర్పంచ్

చెత్తరహిత పంచాయతీగా చీడికాడ



చీడికాడను చెత్తరహిత పంచాయతీగా చేయడానికి రూ.7.50 లక్ష ఉపాధి నిధులతో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని నిర్మించాం. ఉన్నతాధికారుల ఆదేశాలు, సూచనల మేరకు దీనిని ఆదర్శంగా తీర్చిదిద్దాం. ప్రస్తుతం నాలుగు కుండీల ద్వారా వర్మీకంపోస్టు ఉత్పత్తి అవుతుంది. మరో నాలుగు కుండీల ఏర్పాటుకు అధికారులు నిధులు మంజూరు చేస్తే పంచాయతీకి ఆదాయం పెరుగుతుంది. ప్రజలు కూడా బాగానే సహకరిస్తున్నారు. .

జి.సత్యప్రసాద్, పంచాయతీ కార్యదర్శి



గ్రామంలో పరిశుభ్రంగా ఉన్న ఒక వీధి

ప్రయాణం విషాదమైంది. అతివేగం మూడు కుటుంబాలను శోక సంద్రంలోకి నెట్టింది. ఓవర్ స్పీడ్ ప్రాణాలతో చెలగాటమన్న అధికారుల హెచ్చరికలను నిజం చేసింది. గురువారం ఉదయం అనకాపల్లి మండలంలోని మార్టూరు జంక్షన్ వద్ద ఎదురెదురుగా రెండు ఆటోలు ఢీకొనడంతో అక్కడికక్కడే ఒకరు మృతి చెందగా.. చికిత్స పొందుతూ ఇద్దరు మృతి చెందారు. ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాద స్థలం స్థానికులను భయాందోళనకు గురి చేసింది.

ఆటోల టెర్రర్



ప్రమాదంలో నుజ్జు నుజ్జు అయిన ఆటో

- అనకాపల్లి వద్ద రక్తమోడిన రహదారి
- ఎదురెదురుగా ఢీకొన్న ఆటోలు
- అక్కడికక్కడే గుర్తు తెలియని వ్యక్తి దుర్మరణం
- కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మరో ఇద్దరు ...



మృతి చెందిన చిన్నారి







గాయపడిన ఆటో డ్రైవర్ సత్తిబాబు, ఆయన భార్య నారాయణమ్మ, ఫణీంద్ర

అనకాపల్లి టౌన్ : మండలంలోని తుమ్మపాల సమీపంలో గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. తుమ్మపాల సమీపంలోని టింబర్ డిపో వద్ద అనకాపల్లి నుంచి చోడవరం వైపు వెళుతున్న ఆటో, అదే మార్గంలో ఎదురుగా వస్తున్న మరో ఆటోను ఢీకొనడంతో ఈ ప్రమాదం ఉంది. పోలీసులు, స్థానికులుతెలిపిన వివరాల మేరకు...అనకాపల్లి మండలంలోని రామాపురం కాలనీకి చెందిన ఆటోడ్రైవర్ కొప్పలసత్తిబాబు బుధవారం ఆయన భార్య నారాయణమ్మ,కుమార్తెలు హిమబిందు, చిన్నారితో కలిసి చోడవరంలో జరిగిన వివాహానికి వెళ్లారు. తిరిగి గురువారం ఉదయం అక్కడి నుంచి స్వగ్రామానికి వస్తుండగా అనకాపల్లి పట్టణ సమీపంలో చోడవరంలోని గాంధీ గ్రామ్‌కు చెందిన వి. స్వరాజ్యలక్ష్మి, ఆమె కుమార్తె హారిక ఎక్కారు.ఆటో మార్టూరు జంక్షన్‌దాటి తుమ్మపాల వస్తుండగా టింబర్ డిపో వద్ద అనకాపల్లి నుంచి చోడవరం వైపు బియ్యం లోడుతో వెళుతున్న ఆటో వేగంగా వచ్చి ఢీకొంది. దీంతో సత్తిబాబు ఆటోలో ప్రయాణిస్తున్న చోడవరం మండలం పీఎన్‌పేట గ్రామానికి చెందిన సత్యనారాయణ అక్కడిక్కడే మృతి చెందగా సత్తిబాబు, ఆయన భార్యనారాయణమ్మ, కుమార్తెలు హిమబిందు, చిన్నారితో పాటు స్వరాజ్యలక్ష్మి, హారిక తీవ్రంగా గాయపడ్డారు. అలాగే బియ్యం లోడుతో ఉన్న ఆటోలో డ్రైవర్ బొట్టా కుంచారావు,గజపతినగరానికి చెందిన గన్నేపల్లి ఫణీంద్ర, కె.ముత్యాలనాయుడు, దాడి నరసింగరావుకి కూడా తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు వారిని పట్టణంలోని ఎన్‌టీఆర్ వైద్యాలయానికి తరలించారు. ఇందులో స్వరాజ్యలక్ష్మి,హారిక,ముత్యాలనాయుడు, నరసింగరావు, కుంచారావు, చిన్నారి పరిస్థితి విషమంగా ఉండడంతో కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ స్వరాజ్యలక్ష్మి, చిన్నారి మృతి చెందారు.కాగా సత్యనారాయణ స్వగ్రామం పీఎన్‌పేట. ఆయన ఎలమంచిలి మండలంలోని పులపర్తి విశాఖ డెయిరీలో ఎలక్ట్రీషిన్‌గా పని చేస్తున్నారు. ట్రాఫిక్ సీఐ కె.శ్రీనివాసరావు దర్యాప్తు చేస్తున్నారు.

'చిన్న'బోయిన రామాపురం

ఈ ప్రమాదంలో బాలిక చిన్నారి మృతితో రామాపురం కాలనీ మూగబోయింది. బాలిక తండ్రి సత్తిబాబు ఆటో డ్రైవర్ కాగా ఆమె తల్లి నారాయణమ్మ ఇంటి వద్ద టైలరింగ్ చేస్తూ... కుటుంబానికి అండగా ఉంటుంది. వారి ఇద్దరి కుమార్తెల్లో చిన్నారి స్థానిక ఏఎంఏఏ ఉన్నత పాఠశాలలోఆరవ తరగతి చదువుతోంది. కుటుంబంలో ఒకరు మృతి చెందడం,మిగతా వారు తీవ్రంగా గాయ పడడంతో బంధువులు, గ్రామస్థులు విషాదంలో మునిగిపోయారు. ఆ కుటుంబానికి ఎంత కష్టం వచ్చిందని రోదిస్తున్నారు.

శోకంలో గాంధీగ్రామ్

చోడవరం : అనకాపల్లి సమీపంలోని మార్టూరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వి. స్వరాజ్యలక్ష్మి (45) స్వగ్రామం గాంధీగ్రామ్. ఆమె చోడవరం పట్టణంలోనివిజ్ఞాన్ పాఠశాలలో 15 ఏళ్లుగా ఉపాధ్యాయినిగా పని చేస్తున్నారు. ఆమె భర్త సుబ్రహ్మణ్యం ఓ ప్రైవేటు సంస్థలో ఉద్యోగి. వీరికి ఇద్దరు కుమార్తెలు. పెద్ద కుమార్తె హారికను గాజువాకలోని ప్రైవేటు కళాశాలలో చేర్పించడానికి గురువారం ఉదయం ఆమె కుమార్తెతో పాటు అనకాపల్లి వచ్చింది. అక్కడ సత్తిబాబు ఆటో ఎక్కింది. అయితే ప్రమాదంలో ఆమె మృతి చెందడం, హారిక తీవ్రంగా గాయపడడంతో గ్రామస్థులు శోక సంద్రంలో మునిగిపోయారు. లక్ష్మి మృతి చెందిన సమాచారం తెలియడంతో విజ్ఞాన్ పాఠశాలకు చెందిన ఉపా ధ్యాయులు విశాఖ తరలివెళ్లారు. పాఠశాల డైరెక్టర్ రాజు, ప్రిన్సిపాల్ జ్ఞానేశ్వరి ఆమె కుటుంబసభ్యులను పరామర్శించారు. అందరితో ఎంతో సఖ్యతగా ఉండడంతో పాటు, నిబద్ధతతో పనిచేసే ఉపాధ్యాయిని మరిలేరన్న విషయాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులు జీర్ణించుకోలేకపోతున్నారు.



గాయపడిన హిమబిందు



స్వాధీనం చేసుకున్న గంజాయి బస్తాలు, పక్కన ట్యాంకర్

ఆయిల్ ట్యాంకర్‌లో గంజాయి

- విలువ సుమారు రూ. కోటిన్నర
- పట్టుకున్న మల్కన్‌గిరి పోలీసులు

సీలేరు : ఒడిశా నుంచి ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి ఆయిల్ ట్యాంకర్‌లో తరలిస్తున్న గంజాయిని మల్కాన్‌గిరి పోలీసులు గురువారం ఉదయం పట్టుకున్నారు. దీని విలువ సుమారు కోటిన్నర ఉంటుందని వారు తెలిపారు. ఒడిశా పోలీసులు తెలిపిన వివరాల మేరకు..బలిమెల నుంచి ఆయిల్ ట్యాంకర్‌లో భారీగా గంజాయి రవాణా అవుతున్నట్టు మల్కాన్‌గిరి పోలీసులకు ముందస్తుగా సమాచారం వచ్చింది. దీంతో వారు మల్కాన్‌గిరి నుంచి ఛత్తీస్‌ఘడ్ వెళ్లే మార్గంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈమేరకు ఓ ఆయిల్ ట్యాంకర్ లోపలి భాగంలో పరిశీలించగా గంజాయి బస్తాలు లభించాయి. వెంటనే పోలీసులు ట్యాంకర్‌లో ఉన్న ముగ్గురిని అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. ట్యాంకర్‌లో సుమారు వంద బస్తాలు ఉన్నాయి. దీని విలువ రూ. కోటిన్నర పైగా ఉంటుందని పోలీసులు తెలిపారు.గంజాయిని చిత్రకొండ కటాఫ్ ఏరియా నుంచి బలిమెల వరకు గిరిజనులతో మోయించి బలమెల అటవీ ప్రాంతంలో ట్యాంకర్‌లో లోడు చేశారు. దీన్ని ఛత్తీస్‌ఘడ్‌లోని సుకుమా మీదుగా గుజరాత్ తరలిస్తున్నట్టు నిందితులు అజయ్‌బంగ్లీ, సోమనాథ్, రఘు కాలాంకర్ తెలిపారు.

దూకుడుకు కళ్లెం వేయరా?

అనకాపల్లి టౌన్ : ఆటో డ్రైవర్ల నిర్లక్ష్యం ప్రయాణికులకు శాపంగా మారుతోంది. అతివేగం, పరిమితికి మించి ప్రయాణాలపై ఒకవైపు అధికారులు హెచ్చరికలు జారీ చేస్తూనే మరోవైపు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. నిబంధనలు పాటించాలని పదేపదే చెబుతున్నారు. కానీ కొందరు డ్రైవర్లలో మార్పు రావడం లేదు. మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం వల్ల తరచూ ప్రమాదాలు జరిగి ప్రయాణికుల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. గురువారం అనకాపల్లి మండలంలోని మార్టూరు జంక్షన్ వద్ద రెండు ఆటోలు ఢీకొనడానికి మితిమీరిన వేగమేనని కారణమని పోలీసులు భావిస్తున్నారు. నిబంధనలు అతిక్రమించి పట్టణాల్లో ఆటోలు నడుపుతున్న వారిపై రవాణాశాఖ, పోలీసులు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అనకాపల్లి నుంచి చోడవరం, కశింకోట, సబ్బవరం, గాజువాక వైపు వెళ్లే ఆటోల్లో కనీసం ఆరు నుంచి ఎనిమిది మంది రాకపోకలు సాగిస్తున్నారు. వాస్తవానికి నలుగురికి మించి చిన్న ఆటోలో ప్రయాణం చేయరాదు. పెద్ద ఆటోల్లో అయితే ఏడుగురి వరకు ప్రయాణం చేయవచ్చు. ఇలా ప్రయాణం చేస్తేనే ప్రయాణికులు కూడా తమ ప్రయాణంలో ఎటువంటి ఇబ్బందులు పడకుండా గమ్యస్థానం చేరుస్తారు. అయితే కొందరు డ్రైవర్లు అతి వేగంగా గమ్యస్థానం చేరిపోవాలని, రోజులో ఎక్కువ ట్రిప్పులు వేసి డబ్బు సంపాదించాలన్న అత్యాశతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. దీని వలల ఏదైనా ప్రమాదం ప్రమాదం జరిగితే తనతోపాటు ఆటోలో ఉన్న ప్రయాణికులకు కూడా హాని జరుగుతుందన్న ఆలోచన చేయడం లేదు. అంతేకాకుండా ఆటోలో ప్రయాణించే ప్రయాణికుల లగేజీ పెట్టుకొనే ప్రదేశంలో కూడా ప్రయాణికులను నిబంధనలకు విరుద్ధంగా ఎక్కించి మరీఆటో నడుపుతున్నారు.ఇవన్నీ కళ్ల ముందు కనిపిస్తున్నా... అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. డ్రైవర్ కుడివైపుగాని, ఎడమవైపుగాని ప్రయాణికులను ఎక్కించరాదని నిబంధనలు ఉన్నా.. ఎవరూ పాటించడం లేదు.



పరిమితికి మించి ఆటోలో ప్రయాణికులు

పిచ్చికుక్క దాడిలో ఎనిమిది మందికి గాయాలు



దేవరాపల్లి : మండలంలోని ఎ. కొత్తపల్లి గ్రామంలో పిచ్చికుక్క దాడి చేయడంతో ఎనిమిది మందికి గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన ఎన్. గురువులమ్మ (70), లక్కరాజు, లోకేష్ (40)ను గురువారం ఉదయం పిచ్చికుక్క కాలుపై తీవ్రంగా గాయపరిచింది. అలాగే అదే గ్రామానికి చెందిన కోరుకొండ శ్రీను (30), కన్నంరెడ్డి అప్ప లనాయుడు (68), కంచిపాటి రమణమ్మ (40), కొల్లూరు, శివాజీ (40), నెల్లూరు వెంకట రమణ, జాగరపు నాగభూషణం (28)పై కూడా దాడి చేసింది. బాధితులకు కె.కోటపాడు పీహెచ్‌సీలో చికిత్స చేశారు. కుక్కను గ్రామస్థులు హతమార్చారు. కాగా అన్ని గ్రామాల్లోనూ కుక్కల బెడద ఎక్కువగా ఉంది. అధికారులు స్పందించి ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

శారదా నదిలో గుర్తు తెలియని మృతదేహం



అనకాపల్లి టౌన్: పట్టణంలోని శారదా నదిలో గురువారం సాయంత్రం గుర్తు తెలియని మృత దేహం బయటపడింది. నది ఒడ్డున ఉన్న ఉమారామలింగస్వామి ఆలయ వెనుక భాగంలో పైకి తేలి ఉంది. నదిలో పడి కొన్ని రోజులు కావడంతో గుర్తుపట్టలేనంతగా తయారైంది.

గర్భిణులను చైతన్యవంతం చేయాలి

కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాలలోనే మాతృమరణాలు ఎక్కువగా సంభవిస్తున్న నేపథ్యంలో గర్భిణులను చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని.. కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. వైద్యసేవలు అందించడంలో నిర్లక్ష్యం చేస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం మాతృ,శిశు మరణాలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గర్భిణుల సంక్షేమం, ఆరోగ్య పరిరక్షణ కోసం గ్రామస్థాయిలో ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు వంటి పటిష్టమైన వ్యవస్థ ఉందన్నారు. గర్భిణులు అనారోగ్యానికి గురికాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రమేష్ మాట్లాడుతూ జిల్లాలో మే నెలలో ముగ్గురు, జూన్ నెలలో ఏడు మాతృ మరణాలు సంభవించాయన్నారు. కేజీహెచ్ గైనికాలజీ విభాగాధిపతి డాక్టర్ సంధ్య ప్రతి కేసు గురించి కలెక్టర్ వివరణ ఇచ్చారు. సీలేరు పీహెచ్‌సీ పరిధిలోని మహిళ మరణంపై కారకులపై చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. గన్నెల పీహెచ్‌సీ పరిధిలోని మే నెలలో గిరిజన మహిళ మరణంపై కారకులపై , విధులపట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన దిమిలి పీహెచ్‌సీ వైద్యాధికారిపై శాఖాపరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ నాయక్, డీఐసీవో డాక్టర్ వసుంధర, వివిధ పీహెచ్‌సీల వైద్యాధికారులు హాజరయ్యారు.

బీఎస్ రెడ్డికి ఐబీఎం అవార్డు

(ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం)

ఇటీవల మెర్లిన్ అవార్డు పొందిన విశాఖవాసి బీఎస్ రెడ్డికి మరో అరుదైన పురస్కారం లభించింది. ఇండియన్ బ్రదర్ హుడ్ ఆఫ్ మెజీషియన్స్ (ఐబీఎం) అవార్డు ఆయనకు దక్కింది. న్యూ ఢిల్లీ పార్లమెంటు రోడ్డులో ఉన్న ఎన్‌డీఎంసీ ఆడిటోరియంలో ఈ నెల ఆరో తేదీన జరిగిన కార్యక్రమంలో న్యూ ఢిల్లీ ఛీఫ్ ప్యాటర్న్ అశోక్ కర్బందా, ప్రఖ్యాత మెజీషియన్ సామ్రాట్ శంకర్ ఈ అవార్డును బీఎస్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ మ్యాజిక్ అకాడమీ ప్రతినిధులు విజయ్‌కుమార్, అన్వర్‌భాషా, సుదర్శన్ రాజ్, రవితేజ, రమణ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో రాష్ట్ర సదస్సుకు తరలిరండి

● ఉపాధ్యాయులకు ఫ్యాప్టో భాగస్వామ్య సంఘం పిలుపు

అచ్యుతాపురంరూరల్: స్వయం పోషక స్వతంత్ర పాఠశాలల ముసాయిదా బిల్లుకు వ్యతిరేకంగా.. ఈ నెల 13న విజయవాడలో నిర్వహించే రాష్ట్ర సదస్సుకు ఉపాధ్యాయులు తరలి రావాలని ఫ్యాప్టో భాగస్వామ్య సంఘం పిలుపునిచ్చింది. ఈ అంశమై మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో డీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.మధు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యాపారాన్ని విస్తరించేందుకు కార్పొరేట్ విద్యా సంస్థలకు స్వేచ్ఛనిస్తూ చట్టాన్ని తీసుకువచ్చేందుకు ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు.

ఈ చట్టం తీసుకు రావడం వల్ల ఉపాధ్యాయులు, విద్యార్థుల హక్కులకు గండిపడుతుందన్నారు. జీవో నెంబరు 1లో పేర్కొన్న నిబంధనలకు పూర్తి విరుద్ధంగా స్వయంపోషక స్వతంత్ర పాఠశాలల బిల్లు రూపొందిందన్నారు. ఈ బిల్లు ప్రకారం విద్యా సంస్థలు ప్రతీ ఏటా 12 శాతం ఫీజులు పెంచుకునే వీలుందన్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలు ఏర్పాటు చేసే ముసుగులో బడాబాబులు విలువైన ప్రభుత్వ భూములను ఆక్రమించుకునే అవకాశం ఉందన్నారు. ఈ బిల్లు రావడం వల్ల ప్రభుత్వ పాఠశాలలకు పరోక్షంగాను, చిన్న ప్రవేటు పాఠశాలలకు పరోక్షంగాను నష్టం వాటిల్లుతుందన్నారు. ఈ చట్టాన్ని అన్ని సంఘాల వారు ఏకగ్రీవంగా అడ్డుకోవాల్సి ఉందని అన్నారు. ఈ నేపథ్యంలో విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో కొనసాగే ఈ సదస్సుకు ఫ్యాప్టో భాగస్వామ్య సంఘాలంతా తమ శ్రేణులను ఈ సదస్సుకు తరలించాలని మధు కోరారు. ఈ సమావేశంలో ఆయా ఉపాధ్యాయ సంఘాల నాయకులు బి.వెంకటేశ్వరరావు, ఎస్.నూకరాజు, ప్రకాశ్, మారిశెట్టి వెంకటప్పారావు, దోని నూకరాజు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఫ్యాప్టో ప్రతినిధి మధు

కటికి రహదారికి మోక్షం కలిగేనా..?

ఫారెస్టు క్లియరెన్స్ లభించి ఆరు నెలలైనా ప్రారంభం కాని పనులు

అనంతగిరి: ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బొర్రాగుహలకు సమీపంలో ఉన్న కటికి జలపాతం రహదారి అధ్వానంగా ఉంది. విశాఖమన్యంలో గల ప్రముఖ పర్యాటక ప్రాంతాలలో కటికి జలపాతం ముఖ్యమైనదిగా పేరుగాంచింది. ఈ జలపాతం వద్ద అంతర్జాతీయ ర్యాప్లింగ్ రికార్డులు కూడా నమోదు చేశారు. అటువంటి ప్రాముఖ్యత కలిగిన జలపాతానికి చేరుకోవాలంటే పర్యాటకులు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో అనేక మంది అక్కడికి వెళ్లాని ప్రయత్నించినా.. మధ్య మార్గంలోనే వెనుతిరగాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. 2016వసంవత్సరంలో సుమారు 3 కోట్ల రూపాయలను కటికి రహదారి నిర్మాణానికి నిదులు మంజూరు చేశారు. ఇదే క్రమంలో అప్పటి సబ్ కలెక్టర్ లోతేటి శివశంకర్ ఈ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన కూడా చేశారు. దాంతో స్థానికులు అంతా కటికి రహదారి నిర్మాణం జరుగుతుందని భావించారు. కానీ నేటికి రహదారి నిర్మాణ పనులు జరగలేదు. కొంతకాలం రిజర్వు ఫారెస్ట్ క్లియరెన్సు రావాలని, ఆ క్లియరెన్సు వచ్చిన తరువాత పనులు ప్రారంబిస్తామని అధికారులు తెలిపారు. తీరా ఫారెస్టు క్లియరెన్స్ వచ్చి 6నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభించకపోవడం గమనార్హం. ఏది ఏమైనా కటికి జలపాతానికి రహదారి నిర్మించినట్టయితే పర్యాటకులతో పాటు.. ఎగువమామిడి, డెక్కాపురం, కుంట్యాసిమిడి, దలపతివలస తదితర గ్రామాల గిరిజనులకు నడక కష్టాలు తప్పుతాయని పలువురు ఆశాభావంతో ఉన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి రహదారి నిర్మాణానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.





అధ్వానంగా ఉన్న రహదారి, (పక్క చిత్రంలో) కటకిజలపాతం

ఆ మూడు శాఖల.. లోగుట్టుపై 'సిట్' ఆరా!

రెవెన్యూ, రిజిస్ట్రేషన్, భూసర్వే శాఖలపై ప్రత్యేక దృష్టి

వివరాల సేకరణలో దర్యాప్తు బృందాలు

(ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం)

విశాఖ భూ కుంభకోణంలో సిట్ అక్రమాల గుట్టు రట్టు అవుతున్నది. ప్రధానంగా భూ సంబంధిత వ్యవహారాలతో లింకులు ఉన్న రెవెన్యూ, భూ సర్వే విభాగం, భూముల రిజిస్ట్రేషన్ల శాఖలపై 'సిట్' దృష్టి కేంద్రీకరించింది. ఈ మూడు శాఖల మధ్య సమన్వయం లోపం కారణంగా జిల్లాలో వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు భూమాయగాళ్ల కధంబ హస్తాల్లోకి చేరాయని 'సిట్' ప్రాథమిక అంచనాకు వచ్చింది.

ప్రభుత్వ భూముల రక్షణలో చూసీచూడనట్టు వ్యవహరిస్తున్న రెవెన్యూ, భూసర్వే శాఖల ఉద్యోగుల వ్యవహారం, ప్రభుత్వానికి ఆదాయం వస్తుందనే కుంటిసాకుతో అడ్డగోలుగా రిజిస్ట్రేషన్లకు తలాడించిన ఆ శాఖలోని కొందరు ఉద్యోగులపై ఇప్పటికే సిట్‌కు అందిన ఫిర్యాదులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. మండలాలు, మున్సిపాలిటీల పరిధిలో అనేక ప్రభుత్వ శాఖలకు కేటాయించిన ప్రభుత్వ భూములను కొందరు కబ్జా చేసి కళ్లముందే నిర్మాణాలు చేపట్టినా ఆయా శాఖల్లో కనీస చలనం లేకుండా పోయింది. వాస్తవానికి ప్రభుత్వ భూములకు సంబంధించి సర్వే నెంబర్లతో సహా పూర్తి వివరాలను ఏటా స్థానిక రిజిస్ట్రేషన్ల శాఖకు రెవెన్యూశాఖ పూర్తి వివరాలు అందజేయాల్సి వుంది. ఎవరైనా ఆయా స్థలాల రిజిస్ట్రేషన్ల కోసం వస్తే అధికారులు అభ్యంతరం చెప్పాలి. అయితే జిల్లాలో చాలా ప్రభుత్వ శాఖలకు చెందిన భూముల వివరాలు కొన్నేళ్లుగా రిజిస్ట్రేషన్ల శాఖకు ఇవ్వడం లేదని సిట్ పరిశీలనలో వెల్లడైనట్టు తెలిసింది.

విశాఖ గ్రామీణ మండలానికి వస్తే 2009 నుంచే ప్రభుత్వ భూముల వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపర్చి, వెబ్‌ల్యాండ్‌లో నమోదు చేయాల్సివుండగా అది జరగలేదు. తాజాగా అధికారులు ప్రభుత్వ భూముల వివరాలు పొందుపర్చాల్సిన 22ఏ సమగ్ర రికార్డులను తయారు చేశామని చెబుతున్నారు. అసలు ఆ రికార్డులను ఇంతవరకు ఎందుకు తయారు చేయకపోవడానికి కారణాలు ఏమిటి? అనే దారిపై సిట్ ఆరా తీస్తున్నది. ఫిర్యాదులున్న ప్రతి రిజిస్ట్రేషన్ విషయంలోనూ సిట్ అధికారులు ఇప్పటికే వివరాలు సేకరించి విచారణ జరుపుతున్నారు.

విశాఖ గ్రామీణ రెవెన్యూ మండలాల పరిధిలో అటవీశాఖ, టూరిజం, ఇతరత్రా ప్రభుత్వ శాఖలకు కొన్నేళ్లుగా పెద్ద ఎత్తున భూముల కేటాయింపులు జరిగాయి. ఆయా భూముల విలువ అపరిమితంగా పెరిగిపోయాయి. ఎంతో విలువైన ఆయా భూముల పూర్తి వివరాలు పరిధిలోని రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అందుబాటులో లేవు. పైగా కార్యాలయానికి వచ్చే రిజిస్ట్రేషన్ల విషయంలో స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన తరువాతే రిజిస్ట్రేషన్ చేసే విధానం లేకపోవడం, రిజిస్ట్రేషన్లు చేసుకోడానికి వచ్చేవారు సమర్పించిన ధ్రువీకరణ పత్రాలే ఆధారంగా వ్యవహారాలు సాగించడంతోనే అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని సిట్ భావిస్తున్నది. రికార్డుల్లో సర్వే నెంబర్ల ఆధారంగా మార్కెట్ విలువ కట్టి స్టాంప్‌డ్యూటీ ఫీజు వసూలు చేసి రిజిస్ట్రేషన్లు కానిచ్చేస్తున్నారు. దీంతో కొన్నేళ్లుగా ప్రభుత్వ భూములపై కన్నేసిన కొందరు భూమాయగాళ్లు, రెవెన్యూ శాఖతో లోపాయకారి ఒప్పందాలు కుదుర్చుకొని ఎడాపెడా క్రయవిక్రయాలు జరిపేయడం, దీనివెనుక ఆ మూడు శాఖల పాత్రపై సిట్ విచారణలో స్పష్టమైనట్టు తెలుస్తున్నది.

తాజాగా విశాఖ గ్రామీణం, భీమిలి రెవెన్యూ మండలాల పరిధిలో మాన్సాస్, దేవాదాయ, అటవీ, శాఖలకు చెందిన ప్రభుత్వ భూముల సర్వే నెంబర్లను వన్‌బీ రికార్డుల్లో పదేపదే మార్పులు చేసి రిజిస్ట్రేషన్లు చేయించుకోవడం, పాసు పుస్తకాలు పొందడం వంటి అక్రమాలు చాపకింద నీరులా సాగిపోయాయి.

నగర పరిధిలో మండలాల్లోనే అధికం

విశాఖ గ్రామీణం, భీమిలి, ఆనందపురం, పెందుర్తి, సబ్బవరం, గాజువాక, అనకాపల్లి మండలాల పరిధిలో భూముల విలువ అమాంతంగా పెరిగిపోవడంతో భూ మాయగాళ్లు ఆయా మండలాలపైనే ప్రధానంగా కన్నేసి పెద్ద ఎత్తున అక్రమాలకు తెరలేపారు. ఆయా మండలాల్లో ప్రభుత్వ శాఖలకు కేటాయించిన సుమారు ఐదు వందల ఎకరాలకు సంబంధించిన భూములకు తప్పుడు మార్గంలో హక్కు పత్రాలు పొందిన భూమాయగాళ్లు ఆ భూములు తమకే చెందుతాయంటూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సుమారు 60కి పైగా భూ వివాదాలు ప్రైవేటు వ్యక్తులకు, రెవెన్యూ శాఖకు మధ్య కోర్టుల్లో కొనసాగుతున్నాయంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ప్రస్తుతం సిట్ కోర్టు కేసుల వివాదంలో తలదూర్చకపోయినా అసలు ఆ భూముల కేటాయింపుల్లో రెవెన్యూ, రిజిస్ట్రేషన్, భూ సర్వే శాఖలు అప్పట్లో లోపాయకారిగా జరిపిన వ్యవహారాల లోగుట్టును తవ్వేపనిలో పడింది.

అక్రమ రిజిస్ట్రేషన్లు, నిర్మాణాలపై నిఘా

నగర పరిధిలోని కొమ్మాది, మధురవాడ, భీమిలి, పెందుర్తి, ఆనందపురం, గాజువాక మండలాల్లో ప్రభుత్వ స్థలాల్లో రెవెన్యూ శాఖకు తెలియకుండానే రిజిస్ట్రేషన్లు చేయించుకొని పలుచోట్ల ఇప్పటికే పక్కా నిర్మాణాలు చేపట్టారు. భీమిలి, ఆనందపురం, విశాఖ గ్రామీణ మండలాల్లో ప్రభుత్వ భూముల్లో పాగావేసిన పలువురి వివరాలు సేకరించి సిట్ విచారణ సాగిస్తున్నది. ప్రభుత్వ, ప్రైవేటు భూముల రికార్డుల తారుమారు దొడ్డిదారి రిజిస్ట్రేషన్లకు అవకాశం కల్పించిన రెవెన్యూ, రిజిస్ట్రేషన్, సర్వే శాఖల్లో గతంలో పనిచేసి రిటైర్డ్, ప్రస్తుతం పని చేస్తున్న తహసీల్దార్లు, డిప్యూటీ తహసీల్దారు, సర్వేయర్లు, రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో ఉద్యోగులు అప్పట్లో గుట్టుగా సాగించిన లోపాయకారి వ్యవహారాలపై సిట్ కూపీ లాగుతున్నది. ఇప్పటికే ఇద్దరు తహసీల్దార్లపై క్రిమినల్ కేసులకు సిఫార్సు చేసిన సిట్ మిగిలిన ఫిర్యాదులపై విచారణలో క్రిమినల్ కోణంపై పూర్తి వివరాలు సేకరించింది. జిల్లాలో 30 మందికిపై తహసీల్దార్లకు, డిప్యూటీ తహసీల్దార్లకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్‌ను సిట్ కోరడంతో ఆ మూడు శాఖల ఉద్యోగుల్లో వణుకు మొదలైంది.

What is 'BHARAT 22' ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. A 'PCR' can potentially help banks in credit assessment and pricing of credit as well as in making risk-based, dynamic and countercyclical provisioning. What is PCR?
a) Computer
b) Public Credit Registry (PCR)
c) Video Game d) Public Telephone
e) None of these

2. Consequent to the change in the Repo rate, the Marginal Standing Facility (MSF) rate stands adjusted to what per cent (August,2017) ?
a) 6.25 b) 3 c) 4 d) 9 e) 10

3. Consequent to the change in the Repo rate, the Reverse Repo rate under the LAF stands adjusted to _____ percent (August, 2017).
a) 5.75 b) 12 c) 14 d) 18 e) None of these

4. Repo rate under the Liquidity Adjustment Facility (LAF) is reduced by 25 basis points from 6.25 per cent to _____ per cent (August, 2017).
a) 3.5 b) 6.0 c) 9 d) 12 e) None of these

5. Cash Management Bills will have the generic character of which of the following ?
a) Cheques b) Treasury Bills
c) DDs d) Cash Certificates
e) Gift Cheques

6. The Reserve Bank of India, in consultati on with the Government of India, has iss ued eight tranches of Sovereign Gold Bo nds for a total value of how much till date?
a) Rs. 5400 crore b) Rs.1000 Crores
c) Rs.500 Crores d) Rs.100 Crores
e) None of these

7. It is recognised that declaration of a natural calamity is in the domain of the 'Sovereign'. Here 'sovereign' means what ?
a) Central / State Governments b) NGOs
c) Family Trusts d) Private Companies
e) None of these

8. Which banks names have been excluded from the Second Schedule to the Re serve Bank of India Act, 1934 recently?
a) State Bank of Bikaner and Jaipur, State Bank of Hyderabad,
b) State Bank of Mysore, State Bank of Patiala,
c) State Bank of Travancore
d) BharatiyaMahila Bank
e) All the above six banks

9. Bank Rate stands adjusted by 25 basis points from 6.50 percent to 6.25 percent with effect from which date ?
a) August 02, 2017 b) 15.8.2017
c) 24.7.17 d) 1.7.2017
e) None of these

10. Which categories come under 'priority sector' in banks?
a) Agriculture ; Micro, Small and Medium Enterprises (MSMEs)
b) Export Credit ; Education
c) Housing ; Social Infrastructure
d) Renewable Energy e) All the above

11. What is 'BHARAT 22' ? Give details ?
a) It is a new Exchange Traded Fund (ETF)
b) Bharat 22 consists of 22 stocks of CPSE's, PSB's & strategic holding of SUUTI
c) Bharat 22 is a well diversified portfolio with 6 sectors (Basic Materials, Energy, Finance, FMCG, Industrials & Utilities).
d) All the above e) None of these

12. What is the target under priority sector lending for Small and Marginal Farmers etc.?
a) 8% b) 12% c) 4% d) 15%
e) None of these

13. During the first financial year of operation, how much Export Credit will be sanctioned as loan per borrower to units having turnover of up to Rs. 100 crore for classification as priority sector?
a) Subject to a limit of up to Rs. 25 crore
b) Rs.50 Crores c) Rs.75 Crores
d) Rs.40 Crores e) None of these

14. Upto which amount, the Educational loans sanctioned to individualswill be eligible for priority sector lending?
a) upto Rs.10 lakh irrespective of the sanctioned amount
b) Rs.50 Lakhs c) Rs.40 Lakhs
d) Rs.25 Lakhs e) None of these

15. Government had decided to open six new DRTs at which places ?
a) Ernakulam (Kerala),
b) Bengaluru (Karnataka),
c) Hyderabad (Telangana),
d) Dehradun (Uttarakhand), Chandigarh (UT) and Siliguri (West Bengal).
e) All the above

16. Bank loans up to a limit of Rs. 15 crore can be sanctioned to borrowers for which purposes?
a) Solar based power generators,
b) Biomass based power generators
c) Wind mills, micro-hydel plants and
d) For nonconventional energy based public utilities viz. street lighting systems, and remote village electrification.
e) All the above

17. Priority sector loans given to which of the following borrowers will be considered under Weaker Sections category?
a) Small and Marginal Farmers
b) Artisans, village and cottage industries where individual credit limits do not exceed? 1 lakh
c) Scheduled Castes and Scheduled Tribes
d) Distressed farmers indebted to non-institutional lenders
e) All the above

18. The term "all-inclusive interest" includes which of the following?
a) Interest (effective annual interest)
b) Processing fees c) Service charges
d) All the above e) None of these

19. What is currency of South African?
a) Pound Sterling b) Yuan
c) Rand d) Shilling e) Yen

20. Banks are allowed, at the time of sancti on of project loans, to sanction a 'stand-by credit facility' to fund unforseen pro ject cost overruns, if needed. Such 'stand by credit facilities' are sanctioned at the time of initial financial closure, but disbursed only when?
a) When there is a cost overrun.
b) When there are floods
c) When there is cyclone
d) When there is earthquake
e) None of these

21. At present in RBI, how many Dy. Governors are working?
a) N.S.Vishwanathan
b) Dr. Viral V. Acharya
c) Shri B.P.Kanungo
d) All the above three e) None of these

22. Hathkargha Samvardhan Sahayata Scheme under which Government of India assists whom?
a) Textile mill owners
b) Weavers by bearing 90% of the cost of new looms
c) Steel factories d) Zinc miners
e) Coal mines

23. Under MUDRA scheme, weavers can avail how much loan with no requirement for any security whatsoever?
a) Rs.20 Lakhs
b) Ranging from Rs. 50,000/- to Rs. 10 lakh
c) Rs.30 Lakhs d) Rs.40 lakhs
e) None of these

24. What is the prime objective of holding National Handloom Day (2017) in Guwahati?
a) Environment protection
b) To empower women and girls
c) Girls marriage d) Road transport
e) None of these

25. Weavers' Service Centres (WSCs) will henceforth serve as a one-stop centre for weavers, providing which services?
a) Banking, passport,
b) Insurance, PAN card, c) Voter ID
d) AADHAAR e) All the above

BANK PO/ CLERKS EXAM SPECIAL

26. How many 28 WSCs are there under the Office of Development Commissioner (Handlooms), Ministry of Textiles, functioning in various parts of the country ?
a) 50 b) 28 c) 100 d) 75
e) None of these

27. Accepting the request of Dr. Arvind Pa nagaria to relieve him from the post of Vice-Chairperson, NITI Aayog w.e.f. 31. 08.2017, who is appointed in that post?
a) Rajiv Gauba b) Dr. Rajiv Kumar
c) DurgaShanker Mishra d) NK Sinha
e) Aruna Sundararajan

28. What is the current grading pattern of NAAC for accreditation?
a) A++, A+, A, grades
b) B++, B+, B, grades
c) C grade d) D grade e) All the above

29. As per Reserve Bank of India (RBI), there were 11517 Non Banking Finan cial Companies (NBFCs) (as of March, 2017) registered with them. What are the different types of NBFCs?
a) Deposit accepting NBFCs (NBFC-D)
b) Systemically Important Non Deposit accepting NBFCs (NBFC-ND-SI)
c) State run NBFCs d) All the above
e) None of these

30. Under the 'Indradhanush Plan', the Government of India proposed to make available how much, out of budgetary allocations for four years (upto Fina ncial Year 2018-19)?
a) Rs.70,000 crores b) Rs.1 Lakh crores
c) Rs.2 Lakh crores d) Rs.3 Lakh cores
e) None of these

31. 1.71 crore assets of MGNREGS have be en geo-tagged so far and are in the public domain. 5.5 crore workers are alrea dy on the ABPS and the Aadhaar numbers of 9.23 crore workers have been see ded so far in NREGA Soft MIS. What is ABPS?
a) Income - Tax
b) Aadhaar-based Payment System
c) GST d) Passport e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

		9) a	15) e	21) d	27) b
		10) e	16) e	22) b	28) e
1) b	5) b	11) d	17) e	23) b	29) d
2) a	6) a	12) a	18) d	24) b	30) a
3) a	7) a	13) a	19) c	25) e	31) b
4) b	8) e	14) a	20) a	26) b	

JOBS ఉద్యోగాలు

ఎన్ఐఎ

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద(ఎన్ఐఎ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: లెక్చరర్స్(ద్రవ్యగుణ, ప్రసూతి తంత్ర & స్త్రీ రోగ, శరీర్ క్రియ& శరీర్ రచన, పంచకర్మ వైద్య), పాథాలజిస్ట్, మెడికల్ లేబొరేటరీ టెక్నాలజిస్ట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్
వయసు: పోస్టును అనుసరించి 35 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి
అర్హత: పోస్టును అనుసరించి (పీజీ/ఎండి)(ఆయుర్వేద/పంచకర్మ/ పాథాలజీ)/ డిగ్రీ(మెడికల్ లేబొరేటరీ) పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తు ఫీజు: రూ.2000(ఎస్సీ/ ఎస్టీలకు రూ.1000)
దరఖాస్తు పంపాల్సిన చిరునామా: Director, National Institute of Ayurveda, Jorawar singh Gate, Amer Road, Jaipur- 302002
వెబ్‌సైట్: www.nia.nic.in

ఐఐఎం(కోజికోడ్)

కోజికోడ్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: జూనియర్ ఇంజనీర్(సివిల్ 2, ఎలక్ట్రికల్ 1), అసిస్టెంట్ 5, అకౌంటెంట్ 2, చీఫ్ పర్చేజ్ మేనేజర్ 1, చీఫ్ మేనేజర్(హెచ్ఆర్ 1), ఇఆర్‌పి అడ్వైజర్ 1
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 8
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 25
చిరునామా: Senior Administrative Officer(HR), Indian Institute of Management Kozhikode, IIM Kozhikode Campus PO, Kunnamangalam Kozhikode, Kerala - 673570
వెబ్‌సైట్: www.iimk.ac.in

ఎన్‌సిడిసి

నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్(ఎన్‌సిడిసి)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 13
పోస్టులు: రీసెర్చ్ అసోసియేట్ 1, మెడికల్ సోషల్ వర్కర్ 6, ల్యాబ్ టెక్నీషియన్ 3, ఫీల్డ్ వర్కర్ 3
అర్హత: పోస్టును అనుసరించి పిహెచ్‌డి(లైఫ్ సైన్స్/ స్టాటిస్టిక్స్/ ఎపిడిమియాలజీ/ పబ్లిక్ హెల్త్)/ డిగ్రీ(సోషల్ వర్క్/ సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ పీజీ(సోషల్ వర్క్/సోషియాలజీ/ ఆంత్రోపాలజీ/ బయోలాజికల్ సైన్స్)/ ఇంటర్ + డిప్లొమా(మెడికల్ లేబరేటరీ టెక్నీషియన్)/డిఎంఎల్‌టి పూర్తిచేసి ఉండాలి.
వయసు: 28 నుంచి 40 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: స్కిల్ టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
అభ్యర్థులు రిజిస్టర్ చేసుకొనే తేదీ: ఆగస్టు 23
చిరునామా: Central Seminar Hall, NCDC, 22- Sham Nath Marg, Civil Lines, Delhi - 54
వెబ్‌సైట్: www.ncdc.gov.in

ఒఎన్‌జిసి

ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఒఎన్‌జిసి), సదరన్ సెక్టర్‌లో పలు పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
భర్తీ చేసే పోస్టులు: టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడ్-3 (కెమిస్ట్రీ), జూనియర్ అసిస్టెంట్ టెక్నీషియన్ (డిజీల్), జూనియర్ అసిస్టెంట్ (మెటిరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ మోటార్ వెహికిల్ డ్రైవర్, జూనియర్ ఫైర్‌మ్యాన్, అసిస్టెంట్ గ్రేడ్-3 (మెటిరియల్ మేనేజ్‌మెంట్), జూనియర్ అసిస్టెంట్ (మెటిరియల్ మేనేజ్‌మెంట్).
ఎంపిక: రాత పరీక్ష ఆధారంగా
రాత పరీక్ష తేదీ: సెప్టెంబర్ 17, 2017
దరఖాస్తు: ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబర్ 1, 2017
వెబ్‌సైట్: http://www.ongcindia.com/

మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయనం?

రసాయన పదార్థాలు

1. ఏ రసాయన పానీయాన్ని సేవిస్తే అంధత్వం వస్తుంది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) క్లోరోఫామ్ డి) ఏదీకాదు
2. కాగితం మీద పాత వేలి ముద్రలను అభివృద్ధి పరచేది?
ఎ) బెనెడిక్ట్ ద్రావణం బి) నిన్ హైడ్రిన్ ద్రావణం
సి) టోలెన్స్ ద్రావణం డి) అన్నీ
3. మానవ దేహం తట్టుకొనే గరిష్ఠ ఆల్కహాల్ గాఢత?
ఎ) 20% బి) 10% సి) 0.9% డి) 5%
4. రిసర్పిన్ ఔషధాన్ని దేనికి ఉపయోగిస్తారు?
ఎ) నిద్ర రావడానికి
బి) అధిక రక్తపోటును తగ్గించేందుకు
సి) శరీర ఉష్ణోగ్రతను తగ్గించేందుకు
డి) మత్తు కోసం
5. గాయాలు తగిలినపుడు రక్తస్రావాన్ని ఆపేందుకు దేనిని ఉపయోగిస్తారు?
ఎ) పొటాష్ ఆలం బి) వెనిగర్
సి) రిసర్పిన్ డి) నిన్ హైడ్రిన్ ద్రావణం
6. జిప్సం రసాయన నామం?
ఎ) కాల్షియం క్లోరైడ్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం కార్బొనేట్ డి) కాల్షియం సల్ఫేట్
7. హైపో రసాయన నామం?
ఎ) క్లోరోఫాం బి) సోడియం క్లోరైడ్
సి) సోడియం థయో సల్ఫేట్ డి) ఏదీకాదు
8. కోల్‌తారు, పెట్రోలియం శుద్ధిచేసేందుకు దేనిని వాడతారు?
ఎ) హైడ్రోక్లోరికామ్లం బి) నత్రికామ్లం
సి) ఎసిటికామ్లం డి) సల్ఫ్యూరికామ్లం
9. గ్యాస్ ఆయిల్, దేనికి సమానం?
ఎ) పెట్రోల్ బి) ఇంజనాయిల్
సి) డీజిల్ డి) వంటగ్యాస్
10. ఏ వస్త్రానికి ఎఫ్‌బిఏను అద్దకంగా ఉపయోగిస్తారు?
ఎ) ఉన్ని బి) నూలు సి) నైలాన్ డి) టెర్లిన్
11. అంటు వ్యాధుల నివారిణిగా ఏ ఔషధాన్ని వాడతారు?
ఎ) ఆస్పిరిన్ బి) రిసర్పైన్
సి) ఇన్సులిన్ డి) సల్ఫాథయాజోల్
12. మధుమేహ రోగుల మూత్రంలో ఏ పదార్థం ఉంటుంది?
ఎ) లాక్టోజ్ బి) మాల్టోజ్ సి) గ్లూకోజ్ డి) సుక్రోజ్
13. రసాయనికంగా తెల్ల స్పిరిట్ ఒక -----
ఎ) స్వచ్ఛమైన ఈథైల్ ఆల్కహాల్
బి) శుద్ధి చేసిన ఈథనోల్
సి) పెట్రోలియం హైడ్రో కార్బన్‌ల మిశ్రమం
డి) ఏదీకాదు
14. -273.2°C వద్ద పదార్థ రూపం?
ఎ) ద్రవ బి) ఘన సి) వాయు డి) పైవన్నీ
15. గన్ పౌడర్ తయారీలో ఉపయోగించని పదార్థం?
ఎ) చార్‌కోల్ బి) సల్ఫర్
సి) పొటాషియం నైట్రేట్ డి) టిఎన్‌టి
16. ఆహార పదార్థాలను నిల్వ ఉంచేందుకు వాడే రసాయనం?
ఎ) బెంజోయికామ్లం బి) టార్టారికామ్లం
సి) సోడియం కార్బొనేట్
డి) సోడియం మెటా బై సల్ఫేట్
17. వెల్లుల్లి వాసనకు కారణం?
ఎ) ఎసిటికామ్లం బి) సల్ఫర్ సమ్మేళనం
సి) క్లోరో సమ్మేళనం డి) ఫ్లోరిన్ సమ్మేళనం
18. పెట్రోలియం దొరికే ప్రాంతం?
ఎ) బురద నేల బి) అవక్షేప శిలలు
సి) అగ్ని శిలలు డి) రూపాంతర శిలలు
19. గాసోలిన్ అంటే?
ఎ) పెట్రోల్ బి) ముడి చమురు
సి) సహజవాయువు డి) డీజిల్
20. చక్కెర ద్రావణం కిణ్వ ప్రక్రియలో వెలువడే వాయువు?
ఎ) మీథేన్
బి) సల్ఫర్ డై ఆక్సైడ్
సి) కార్బన్ డై ఆక్సైడ్
డి) కార్బన్ మోనాక్సైడ్
21. మూత్రంలో చక్కెరను కనుగొనడానికి ఉపయోగించే ద్రావణం?
ఎ) ఫెహ్లింగ్ బి) టోలెన్స్
సి) బెనెడిక్ట్ డి) ఏదీకాదు
22. నిద్ర మాత్రలుగా ఉపయోగించే రసాయన నామం?
ఎ) పొటాషియం సల్ఫేట్
బి) పొటాషియం బ్రోమైడ్
సి) సిల్వర్ బ్రోమైడ్ డి) సిల్వర్ అయొడైడ్
23. పెయింట్స్‌ను కరిగించే నూనె ఏది?
ఎ) పెట్రోల్ బి) కిరోసిన్ సి) టర్పెంటైన్ డి) డీజిల్
24. కాంతి పడినపుడు మెరిసే పెయింట్‌లో ఏ రసాయనాన్ని వాడతారు?
ఎ) బేరియం క్లోరైడ్ బి) కాల్షియం క్లోరైడ్
సి) బేరియం సల్ఫేట్ డి) కాల్షియం సల్ఫేట్
25. ఇత్తడి పాత్రలకు పట్టే చిలుము రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) ఫెర్రిక్ క్లోరైడ్
సి) కాపర్ సల్ఫేట్ డి) కాపర్ నైట్రేట్

జనరల్ స్టడీస్ - కెమిస్ట్రీ

26. ఏ రసాయనాన్ని వాడి వస్త్రాలపై సిరా, తుప్పు మరకలను తొలగిస్తారు?
ఎ) ఎసిటికామ్లం బి) బెంజోయికామ్లం
సి) బోరికామ్లం డి) ఆక్జాలికామ్లం
27. టెలిఫోన్ పెట్టెల తయారీలో వాడే రసాయనం?
ఎ) ఫినోల్ - ఫార్మాల్డిహైడ్ బి) ఎసిటాల్డిహైడ్
సి) క్లాప్రోలక్టమ్ డి) బెంజాల్డిహైడ్
28. హెయిర్ సాల్ట్ రసాయన నామం?
ఎ) బేరియం క్లోరైడ్ బి) అమ్మోనియం సల్ఫేట్
సి) అల్యూమినియం సల్ఫేట్
డి) అమ్మోనియం క్లోరైడ్
29. ఏ రసాయన పదార్థాన్ని వాడి పొలాల్లో ఆమ్లత్వాన్ని తగ్గిస్తారు?
ఎ) సున్నం బి) అల్యూమినియం
సి) మెగ్నీషియం డి) ఏదీ కాదు
30. ఎక్కువ వేగంతో తిరిగే యంత్ర భాగాలను తయారు చేసేందుకు వినియోగించే ఉక్కు?
ఎ) ఇనుము బి) స్టెయిన్‌లెస్ స్టీలు
సి) టంగ్‌స్టన్ స్టీలు డి) డ్యూరాల్యూమినాన్
31. మైలతుత్తం రసాయన నామం?
ఎ) కాపర్ నైట్రేట్ బి) కాపర్ సల్ఫేట్
సి) కాపర్ క్లోరైడ్ డి) కాపర్ ఆక్సైడ్
32. ముత్యపు చిప్పలు, గవ్వల్లో ఉండే రసాయన పదార్థం?
ఎ) కాల్షియం కార్బొనేట్ బి) కాల్షియం ఆక్సైడ్
సి) కాల్షియం క్లోరైడ్ డి) కాల్షియం నైట్రేట్
33. యూరియా రసాయన నామం?
ఎ) కార్బమైడ్ బి) సోడామైడ్
సి) బెంజమైడ్ డి) ఏదీకాదు
34. LSD అంటే?
ఎ) Lyrergic Acid di ethylamide
బి) Lithium - Sodium devices
సి) Lanthamide Series diatoms
డి) Low Starch drugs
35. Taxol అనే రసాయనం ఒక
ఎ) యాంటి పైరటిక్ బి) యాంటి బయాటిక్
సి) యాంటి కేన్సర్ ఏజెంట్ డి) ఎనాలజిక్
36. యాంటిఫ్రీజ్‌లో ఉపయోగించే రసాయన సమ్మేళనం
ఎ) నీరు బి) ఈథైల్ ఆల్కహాల్
సి) గ్లైకాల్ డి) మిథనాల్
37. సబ్బుల తయారీలో ఉపయోగించే ఆల్కహాల్ ఏది?
ఎ) మిథైల్ ఆల్కహాల్ బి) ఈథైల్ ఆల్కహాల్
సి) డేకనాల్ డి) ఎరైల్ ఆల్కహాల్



వేముల అశోక్
సీనియర్ ఫ్యాకల్టీ

38. గ్యాసోల్ తయారీకి గ్యాసోలిన్, ------- మిశ్రమాన్ని వాడతారు
ఎ) మిథైల్ ఆల్కహాల్
బి) టెట్రా ఈథైల్ లెడ్
సి) ఈథైల్ ఆల్కహాల్ డి) బ్యుటేన్
39. సిల్వర్ హలైడ్‌లను ఫొటోగ్రఫిక్ ప్లేట్లలో ఉపయోగించడానికి కారణం?
ఎ) గాలిలో ఆక్సీకరణం చెందుతాయి
బి) వర్ణరహితం
సి) కాంతితో సులువుగా క్షయకరణం జరుగుతుంది
డి) హైపో ద్రావణంలో సులువుగా కరుగుతుంది
40. లెడ్ సంబంధిత విషపూరితానికి విరుగుడు?
ఎ) నికెల్ బి) సిస్ - ప్లాటిన్
సి) గుడ్డులోని తెల్లసొన
డి) ఈథైల్ డైమైన్ టెట్రా ఎసిటేట్
41. కింది వాక్యాల్లో ఏది సరైనది?
ఎ) ద్రవ రూప సోడియాన్ని న్యూక్లియర్ రియాక్టర్లలో మితకారిగా వాడతారు
బి) టూత్ పేస్ట్‌ల తయారీలో కాల్షియం కార్బొనేట్‌ను ఉపయోగిస్తారు
సి) బొరిడాక్స్ మిశ్రమంలో సోడియం సల్ఫేట్, లైన్‌లు ఉంటాయి.
డి) జింక్ ఆమ్లాలను పళ్లలో ఏర్పడిన ఖాళీలను పూరించేందుకు వినియోగిస్తారు.
42. కింది మూలకాల్లో వేటి లవణాలు, టపాకాయలకు రంగునిస్తాయి?
ఎ) జింక్, సల్ఫర్
బి) పొటాషియం - పాదరసం
సి) స్ట్రాన్షియం - బేరియం డి) క్రోమియం - నికెల్
43. కింది రసాయనాలను పరిశీలించండి
1. బెంజీన్ 2. కార్బన్ టెట్రా క్లోరైడ్
3. సోడియం కార్బొనేట్ 4. ట్రై క్లోరో ఈథిలీన్
పై వాటిలో డ్రై క్లీనింగ్ రసాయనాలుగా ఉపయోగపడేవి ఏవి?
ఎ) 1 మాత్రమే బి) 2 మాత్రమే
సి) 1, 2, 4 మాత్రమే డి) పైవన్నీ
44. ఆర్డీఎక్స్‌కు మరో పేరు?
ఎ) సయనోహైడ్రిన్ బి) డెక్స్ ట్రాఫ్
సి) సైక్లో హెక్సేన్ డి) సైక్లోనైట్
45. మానవ శరీరంలో, రక్తంలో కాల్షియం, ఫాస్ఫేట్స్‌ను క్రమబద్ధం చేసే హార్మోన్?
ఎ) గ్లూకోజన్ బి) వృద్ధి హార్మోన్
సి) పారా థైరాయిడ్ హార్మోన్ డి) థైరాక్సిన్
46. కింది వానిలో ఫార్మా రసాయన ఉత్పత్తుల పరిశ్రమ కానిది?
ఎ) చెవ్రాన్ బి) నికోలస్ పిరమిడల్
సి) ఫైజర్ డి) జెడూస్ కాడిలా
47. కింది వానిలో పేలుడు పదార్థంగా ఉపయోగించేది
ఎ) పాస్ఫరస్ ట్రై క్లోరైడ్ బి) మెర్క్యురిక్ ఆక్సైడ్
సి) గ్రాఫైట్ డి) నైట్రో గ్లిసరిన్
48. మిరపకాయల్లో ఘాటుకు కారణమయ్యే రసాయన పదార్థం?
ఎ) అమైడ్‌లు బి) కాప్సిసిన్
సి) సల్ఫర్ డి) ఏదీకాదు
49. అయోడిన్‌లను ఎందుకు ఉపయోగిస్తారు?
ఎ) యాంటి డాండ్రఫ్ బి) బ్లీచింగ్ ఏజెంట్
సి) యాంటి సెప్టిక్ డి) నొప్పిని తగ్గించడానికి
50. ఇథనాల్‌ను వేటి తయారీలో ఉపయోగిస్తారు?
ఎ) తేమకారిణి బి) సువాసనలు
సి) షాంపూ డి) డిటర్జెంట్స్

సమాధానాలు

		15) డి	24) ఎ	33) ఎ	42) సి	
		16) ఎ	25) సి	34) ఎ	43) డి	
1) ఎ	8) డి	17) సి	26) డి	35) సి	44) డి	
2) బి	9) సి	18) సి	27) ఎ	36) సి	45) సి	
3) సి	10) బి	19) డి	28) సి	37) డి	46) ఎ	
4) బి	11) సి	20) సి	29) ఎ	38) సి	47) డి	
5) ఎ	12) సి	21) ఎ	30) సి	39) ఎ	48) సి	
6) డి	13) సి	22) బి	31) బి	40) డి	49) సి	
7) సి	14) బి	23) సి	32) ఎ	41) ఎ	50) సి	

JOBS ఉద్యోగాలు

ఎస్‌జిఎంహెచ్

సంజయ్‌గాంధీ మెమోరియల్ హాస్పిటల్ (ఎస్‌జిఎంహెచ్)- **సీనియర్ రెసిడెంట్** పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
మొత్తం ఖాళీలు: 79
విభాగాలవారీ ఖాళీలు: సర్జరీ 7, స్కిన్ 1, ఆర్థోపెడిక్స్ 8, పాథాలజీ 2, ఐ 3, అనెస్థీషియా 14, ఫోరెన్సిక్ మెడిసిన్ 1, రేడియాలజీ 4, మెడిసిన్ 7, పీడియాట్రిక్స్ 13, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ 19
అర్హత: ఎంబీబీఎస్ ఉత్తీర్ణతతోపాటు పీజీ డిగ్రీ / డిప్లొమా/ డిఎన్‌బి గానీ రెండేళ్ల అనుభవం కానీ ఉండాలి.
వయసు: ఆగస్టు 21 నాటికి పీజీ డిగ్రీ , డిప్లొమా హోల్డర్స్‌కు 33 ఏళ్లు, పోస్ట్ డాక్టోరల్ డిగ్రీ హోల్డర్స్‌కు 35 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.67,700
ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్లో ఇచ్చిన దరఖాస్తు ఫారాన్ని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.
విభాగాలవారీ ఇంటర్వ్యూలు: ఆర్థోపెడిక్, పాథాలజీ, ఐ విభాగాలకు ఆగస్టు 29న; మెడిసిన్, సర్జరీ, స్కిన్ విభాగాలకు ఆగస్టు 30న; పీడియాట్రిక్స్, అబ్‌స్టెట్రిక్స్ & గైనకాలజీ విభాగాలకు ఆగస్టు 31న; అనెస్థీషియా, ఫోరెన్సిక్ మెడిసిన్, రేడియాలజీ విభాగాలకు సెప్టెంబరు 1న
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 21
చిరునామా: Medical Superintendent, Sanjay Gandhi Memorial Hospital, MangolPuri, Delhi - 110083
వెబ్‌సైట్: www.health.delhigovt.nic.in

ఐఎస్‌ఐ

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్‌ఐ)- ఫుల్‌టైమ్ పర్మినెంట్ ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
పోస్టులు: అసిస్టెంట్ / అసోసియేట్ ప్రొఫెసర్స్
క్యాంపస్: ఆర్.సి. బోస్ సెంటర్ ఫర్ క్రిప్టాలజీ అండ్ సెక్యూరిటీ ఆఫ్ ద ఇన్‌స్టిట్యూట్, కోల్‌కతా
అర్హత: క్రిప్టాలజీ & సెక్యూరిటీ విభాగంలో నైపుణ్యం ఉండాలి. పిహెచ్‌డి(కంప్యూటర్ సైన్స్) పూర్తిచేసి ఉండాలి. అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు మూడేళ్లు, అసోసియేట్ ప్రొఫెసర్‌కు ఆరేళ్ల అనుభవం ఉండాలి.
వయసు: 35 ఏళ్లు మించరాదు
ఆసక్తిగలవారు తమ దరఖాస్తును "Head, R.C.Bose Centre for Cryptology and Security, Indian Statistical Institute" at rcbose@isical.ac.in కు పిడిఎఫ్ ఫైల్ రూపంలో పంపుకోవాలి.
వెబ్‌సైట్: www.isical.ac.in/jobs.php

ఎన్‌హెచ్‌డిసి

ఎన్‌హెచ్‌డిసి లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 12
పోస్టులు: మెడికల్ ఆఫీసర్ 2, ట్రైనీ ఆఫీసర్(లా 2, కంపెనీ సెక్రటరీ 1, హెచ్‌ఆర్ 3, ఫైనాన్స్ 3), సూపర్‌వైజర్ (సేఫ్టీ) 1
అర్హత: పోస్టును అనుసరించి ఎంబిబిఎస్/ డిగ్రీ(లా)/గ్రాడ్యుయేషన్ ఇన్ కంపెనీ సెక్రటరీ/ (పీజీ/ పీజీ డిప్లొమా)(మేనేజ్‌మెంట్) / ఎంబీఏ/ పీజీ(సోషల్ వర్క్ - పర్సనల్ మేనేజ్‌మెంట్ & ఇండస్ట్రియల్ రిలేషన్స్ / హ్యూమన్ రిసోర్స్ & ఆర్గనైజేషనల్ డెవలప్‌మెంట్)/ సీఏ/ డిప్లొమా(సివిల్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ పవర్ సిస్టమ్స్ & హై ఓల్టేజ్/ పవర్ ఇంజనీరింగ్/ మెకానికల్/ ఇండస్ట్రియల్ సేఫ్టీ) పూర్తిచేసి ఉండాలి.
వయసు: జూలై 31 నాటికి 30 నుంచి 33 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
రాత పరీక్ష కేంద్రాలు: భోపాల్, ఢిల్లీ
రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
వెబ్‌సైట్: www.nhdcindia.com

బలిమెల నీటి వినియోగంపై తేలిన లెక్కలు

ఇరు రాష్ట్రాల అధికారుల చర్చలు

మొత్తం నీటి నిల్వ 44 టీఎంసీలు

ఆంధ్రా వాటా 13.9078... ఒడిశా వాటా 30.0922

సీలేరు: ఆంధ్రా, ఒడిశా ఉమ్మడి నిర్వహణలో ఉన్న బలిమెల జలాశయంలోని నీటి వినియోగంపై ఇరు రాష్ట్రాల అధికారులు లెక్కలు తేల్చుకున్నారు. దీనిపై మల్కన్‌గిరి జిల్లా చిత్రకొండలోని ఒడిశా పవర్ కార్పొరేషన్ అతిథి గృహంలో గురువారం సమావేశమై చర్చించారు. జూలైలో బలిమెల నుంచి 10.6015 టీఎంసీల నీటిని ఒడిశా వినియోగించుకుంచుకోగా, ఆంధ్రా తన వాటాగా కేవలం 0.0249 టీఎంసీలు వినిగించుకుందని లెక్కలు కట్టారు. గత ఏడాది ఒడిశా కంటే ఆంధ్రా 26.7611 టీఎంసీల నీటిని అధికంగా వాడుకుందని, ఈ లెక్కల ప్రకారం జూలై నాటికి ఆంధ్రా 16.1845 టీఎంసీల నీటిని ఒడిశా కంటే అధికంగా వినియోగించదని తేల్చారు.

అలాగే ఇటీవల కురిసిన వర్షాలకు బలిమెల జలాశయంలో 44 టీఎంసీల నీరు ఉన్నట్టు అధికారులు లెక్కించారు. దీని ప్రకారం ఆంధ్రా వాటాగా 13.9078 టీఎంసీలు, ఒడిశా వాటాగా 30.0922 టీఎంసీలు ఉన్నట్టు తేల్చారు. ప్రస్తుతం ఇరు రాష్ట్రాలకు విద్యుదుత్పత్తి, ఇరిగేషన్ అవసరాల నిమిత్తం ఆంధ్రా 4000 క్యూసెక్కులు, ఒడిశా 4200 క్యూసెక్కుల నీటిని బలిమెల జలాశయం నుంచి ఆగస్టు నెలాఖరు వరకూ వినిగించుకోవడానికి ఒప్పందం కుదుర్చుకున్నారు.



చిత్రకొండ ఓహెచ్‌పీసీ అతిథి గృహంలో అధికారుల చర్చలు

త్వరితగతిన మరమ్మతు పనులు పూర్తిచేయాలి

బలిమెల రిజర్వాయర్ అథారిటీ సూచనల మేరకు విద్యుత్ కేంద్రంలో వివిధ మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని బలిమెల రెగ్యులేటరీ అధికారులు ఇరు రాష్ట్రాల అధికారులకు సూచించారు. స్పిల్‌వే లో లెవల్‌లో ఒక వంతెన నిర్మాణానికి చర్యలు తీసుకోవడానికి ఒడిశా ఆర్‌అండ్‌బీ అధికారులకు సిఫారసు చేశామని, ఈ మేరకు హై లెవల్ వంతెన స్పిల్‌వే డౌన్‌స్ట్రీమ్‌లో నిర్మించడానికి ఆర్‌అండ్‌బీ అధికారులు టెండర్ల ప్రక్రియకు సిద్ధం చేశారని ఒడిశా అధికారులు తెలిపారు. ఈ సమావేశంలో ఆంధ్రా తరపున జెన్‌కో ఎస్ఈ మురళీమోహన్, ఈఈ వివెల్.రమేష్, ఏఈఈ బి.సింహాచలం, ఏఈ చలపతిరావు, ఒడిశా తరపున ఓహెచ్‌పీసీ ఎలక్ట్రికల్ మేనేజర్ ఎస్ఎస్‌పి.రావ్, డిప్యూటీ మేనేజర్లు పీకే మిశ్రా, పీకే జైనా, ఉమేష్‌పాత్రో, ఎంసీ.బారిక్, ఈఈ(సివిల్) ఎస్ఎన్.దాస్, ఏఈఈలు పాల్గొన్నారు.

పల్లెల్లో అంధకారం

(మొదటి పేజీ తరువాయి)

పేరుతో ఈపీడీసీఎల్ అధికారులు వేళాపాళా వేకుండా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారు. పగలు, రాత్రి అన్న తేడా లేకుండా గంటల తరబడి కరెంటు లేకపోవడంతో గ్రామీణులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

కొద్ది రోజులుగా గ్రామాలతో పాటు మండల కేంద్రాలలో కూడా విద్యుత్ కోతలు విధిస్తున్నారు. వర్షాకాలం వచ్చి రెండు నెలలు దాటినా... వానలు పెద్దగా కురవకపోవడం, ఇదే సమయంలో ఎండలు వేసవిని తలపించేలా ఉండడంతో అన్ని చోట్లా వేసవి వాతావరణమే నెలకొంది. కరెంటు లేకపోతే పగలుతోపాటు రాత్రివేళల్లో సైతం ఉక్కపోతతో జనం అల్లాడిపోతున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో రాత్రి వేళల్లో 7 గంటల నుంచి నుంచి 10 గంటల వరకు, కొన్నిసార్లు సాయంత్రం ఆరు నుంచి రాత్రి 11 గంటల వరకూ కరెంటు సరఫరా నిలిపివేస్తుండడంతో పల్లెవాసులు ఇబ్బందులు పడుతున్నారు.

బుచ్చెయ్యపేట మండలంలో బుధవారం రాత్రి 12 గంటలకు పోయిన విద్యుత్ సరఫరా గురువారం మధ్యాహ్నం 12 గంటలకు పునరుద్ధరణ రాలేదు. ఈ మండలంలో రాత్రివేళల్లో విద్యుత్ సరఫరాలో సమస్యలు ఎక్కువగా ఉంటున్నాయి. ఇక మాడుగుల మండలంలో రోజూ సాయంత్రం పూట కరెంటు కోతలు అమలవుతుండడం గమనార్హం. సాయంత్రం ఐదు గంటలకు పోయిన కరెంటు రాత్రి 8 లేదా 9 గంటలకు వస్తున్నది. చీడికాడ మండలంలో సైతం రాత్రివేళల్లో కరెంటు కోతలు అమలవుతున్నాయి. వారం రోజుల నుంచీ రోజూ రాత్రి వేళల్లో కనీసం రెండు గంటల పాటు సరఫరా నిలిచిపోతున్నది. చోడవరం మండలంలో కూడా ఇదే పరిస్థితి. రోజూ రాత్రి 10 గంటలకు లేదంటే 11 గంటలకు సరఫరా నిలిచిపోతుండగా, ఒక్కో రోజు రాత్రి ఏడు గంటలకే సరఫరా ఆగిపోతున్నది. గురువారం సాయంత్రం మండలంలో ఆరు గంటలకే విద్యుత్‌కోత అమలైంది. రావికమతం మండలంలో రాత్రి సమయాల్లోనే కాకుండా పగటి వేళల్లో కూడా కరెంటు కోత అమలువుతున్నది. కె.కోటపాడు మండల కేంద్రం వరకూ పరిస్థితి బాగానే ఉన్నా, గ్రామాల్లో మాత్రం విద్యుత్ సరిగా వుండడంలేదు. దేవరాపల్లి మండలంలోని గ్రామాల్లో సైతం నిత్యం రెండు గంటలపాటు కరెంటు కోత అమలవుతున్నది.

సబ్ స్టేషన్ నిర్వహణ పనులు, కశింకోట వద్ద బ్రేక్ డౌన్ పేరుతో అధికారులు అనధికార కోతలకు అధికారులు భాష్యం చెపుతున్నప్పటికీ, వాస్తవానికి కరెంటు కోతలు అనధికారికంగా అమలు చేస్తున్నట్టు సమాచారం. ప్రత్యేకించి ఓ సమయం అని కాకుండా, రోజులో ఏదో ఒక సమయంలో అనధికార కోతలు అమలు చేస్తున్నారు. వర్షాలు కురవకపోవడంతో వానాకాలంలో కూడా విద్యుత్ వినియోగం ఏమాత్రం తగ్గలేదని, అందువల్లే ఈ కోతలు అమలవుతున్నాయని అధికారులు చెబుతున్నారు. వర్షాలు మరింత ముమ్మరంగా కురిసి విద్యుత్ వినియోగం తగ్గేంత వరకూ అనధికార కోతలు అమలు చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు. వ్యవసాయ రంగానికి కూడా కోతలు విధిస్తున్నారు. పగలు రెండు నుంచి మూడు గంటలు మాత్రమే విద్యుత్ ఇస్తుండగా, రాత్రి వేళల్లో గంటకు మించి ఉండడం లేదని, ఒక్కోసారి అది కూడా ఉండడం లేదని రైతులు వాపోతున్నారు. కాగా రాష్ట్ర ప్రభుత్వం మిగులు విద్యుత్ రాష్ట్రంగా చెబుతున్నదని, అటువంటప్పుడు కోతలు ఎందుకు విధిస్తున్నారో అర్థం కావడంలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

విద్యుత్ కోతలు లేవు.. ఈఎల్ఆర్ మాత్రమే

-ప్రతాప్‌కుమార్, డీఈ, నర్సీపట్నం

విద్యుత్ సరఫరాలో కోతలు అమలు చేయడం లేదు. ఎమర్జెన్సీ లోడ్ రిలీఫ్ కారణంగా రెండు రోజుల పాటు సరఫరాలో సమస్య ఏర్పడింది. స్థానికంగా సమస్య ఉంటే సరఫరా ఆపడం మినహా, పైనుంచి ఎలాంటి సమస్యలు లేవు.

ఉపాధి కూలీల ఢిల్లీలో ధర్నా

రోలుగుంట: ఉపాధి పథకం కూలీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత వ్యవసాయ, కార్మిక సంఘం నాయకులు ఈరెల్లి చిరంజీవి, మట్టా రమణ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లాకు చెందిన సుమారు వంద మంది కూలీలు హాజరయ్యారు. ఏడాదికి 300 రోజులు పని కల్పించాలని, కనీస కూలి రూ.250 అందించాలని, భూసేకరణ చట్టం అమలు చేయాలని, నాన్ షెడ్యూల్డ్ గ్రామాలను ఐదో షెడ్యూల్‌లో చేర్చాలని ఈ సందర్భంగా వారంతా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భార వ్యవసా, కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



జంతర్ మంతర్ వద్ద ధర్నా చేస్తున్న నాయకులు, కూలీలు

అనకాపల్లి మార్కెట్ ధరలు

కూరగాయలు (కిలో)



ఉల్లిపాయలు	రూ.30
బంగాళదుంపలు	రూ.15
టొమేటో	రూ.40
వంకాయలు(తెల్లవి)	రూ.25
వంకాయలు(నల్లవి)	రూ.30
బీరకాయలు	రూ.30
బెండకాయలు	రూ.30
దొండకాయలు	రూ.30
క్యారెట్	రూ.40
క్యాబేజీ	రూ.25
బీన్స్	రూ.60
కొబ్బరి కాయ(చిన్నది)	రూ.10
కొబ్బరికాయ(పెద్దది)	రూ.15
బీట్‌రూట్	రూ.40
మిర్చి	రూ.50
చిక్కుడు	రూ.70
గోరుచిక్కుడు	రూ.30
బరబాటీ	రూ.40
అల్లం	రూ.50
చేమదుంపలు	రూ.30
దోసకాయ	రూ.30
కాకరకాయలు	రూ.30
ఆనపకాయ(చిన్నది)	రూ.10
ఆనపకాయ(పెద్దది)	రూ.15
అరటికాయలు (మూడు)	రూ.20


పప్పుదినుసులు (కిలో)

కందిపప్పు	రూ.65
పెసరపప్పు	రూ.65
మినపపప్పు	రూ.70
శనగ పప్పు	రూ.75
పంచదార	రూ.44
ఇడ్లీనూక	రూ.28
గోధుమ రవ్వ	రూ.34
చింతపండు	రూ.100
మైదా	రూ.28

నూనెధరలు (లీటర్)

పామోలిన్	రూ.62
సన్‌ప్లవర్	రూ.82
వేరుశనగ	రూ.120
కొబ్బరి	రూ.120
డాల్డా (కిలో)	రూ.70

కోడి గుడ్లు(నెక్)



వంద గుడ్లు రూ.లలో

విశాఖపట్నం	348
విజయనగరం	352
శ్రీకాకుళం	352

చికెన్ ధరలు

	వెన్‌కాబ్	బ్యాగ్
లైవ్ ధర	91.00	90.00
విత్ స్కిన్	127.00	150.00
స్కిన్ లెస్	150.00	160.00

బెల్లం ధరలు(రూ.లలో)

	కనిష్ఠ	గరిష్ఠ
మొదటి రకం	3050	4420
రెండో రకం	3070	3670
మూడో రకం	2420	3150

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 2, 6

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): పిల్లల విద్యా విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విదేశీ ప్రయాణాల కోసం చే సే ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రియతముల నుంచి ముఖ్యమైన సమాచారం అందుకుంటారు.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): గృహరుణాలు మంజూరవుతాయి. సమావేశాలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు. బంధుమిత్రుల కలయికతో ఇల్లు సందడిగా వుంటుంది. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): ప్రభుత్వ ఉద్యోగులు, రాజకీయ రంగానికి చెందిన వారికి ముఖ్య సమాచారం అందుతుంది. ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో నిరాశ తప్పకపోవచ్చు.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ప్రణాళిక లోపించడం వల్ల ఆర్థిక విషయాల్లో అంచనాలు తప్పుతాయి. విద్య, కళలు, న్యాయ, బోధన, రక్షణ రంగాల వారికి కొంత వరకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. చర్చలు, ప్రయాణాలకు అనుకూలం.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ఆస్పత్రి ఖర్చులు అంచనాలు మించుతాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై దృష్టి సారిస్తారు. విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. గతం నెమరవేసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, వేడుకల్లో ప్రముఖులను కలుసుకుంటారు. శ్రీవారు, శ్రీమతితో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. ప్రత్యర్థులపై ఒక కన్నేసి ఉంచాలి. భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆస్పత్రులు, హోటల్, కేటరింగ్ రంగాలకు చెందిన వారు ఆర్థిక విషయల్లో నిదానం పాటించాలి. సహోద్యోగులో ఆర్థిక విషయాలో చర్చకు వస్తాయి. వృత్తిపరమైన సమావేశాలు, శిక్షణా కార్యక్రమాల్లో పాల్గొంటారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి విద్యా కోర్సుల్లో చేరేందుకు పెద్దల సహకారం అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. సృజనాత్మక ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. చిన్నారులు, ప్రియతముల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): కుటుంబ వ్యవహారాల్లో అంచనాలు తప్పే అవకాశం వుంది. బదిలీలు, మార్పుల కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి. కుటుంబ సభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. సమావేశాలు ఫలిస్తాయి.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): విలువైన పత్రాలు అందుకుంటారు. నిధుల సర్దుబాటుకు సంబంధించిన చర్చలు, ప్రయాణాలు ఫలిస్తాయి.ఆర్థిక విషయాల్లో సోదరీసోదరుల సహకారం అందుకుంటారు. సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పందాలు, పోటీలు, స్పెక్యులేషన్లలో ఆచితూచి వ్యవహరించాలి. శ్రీవారు, శ్రీమతి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆస్పత్రులు, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారు లక్ష్య సాధన కోసం అధికంగా శ్రమించాలి. ఆహార నియమాలు పాటిస్తారు. వృత్తి, వ్యాపారాల్లో లక్ష్య సాధనపై దృష్టి కేంద్రీకరిస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ



థాయ్‌లాండ్‌లోని చియాంగ్ మాయ్ పట్టణానికి సమీపంలో ఉన్న అడవుల్లో ఓ ఏనుగుల సంరక్షణ కేంద్రం ఉంది. దాని పేరు 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'. అక్కడ చూస్తే.. ఓ వైపు ఏనుగులు.. ఫుట్‌బాల్‌తో బిజీగా ఆడుకుంటుంటాయి. ఇంకో వైపు గొప్ప కళాకారులకి మల్లే.. కాన్వాస్‌పై అందంగా బొమ్మలేస్తుంటాయి. మరోవైపు సందర్శకులను అంబారీపై కూర్చొపెట్టుకుని అరణ్య సోయగాల్ని చూపిస్తుంటాయి. జలకాలాడుతూ ఆనందించేవి కొన్నయితే.. భారీ దుంగలు మోస్తూ శ్రమించేవి ఇంకొన్ని.

ఎలిఫెంటాస్టిక్ ఆర్ట్

థాయ్‌లాండ్‌కు, ఏనుగులకు మధ్య ఎన్నో ఏళ్ల అనుబంధం! అందుకే థాయ్‌లాండ్ వాసులకు ఏనుగులంటే అమితమైన ప్రేమ. థాయ్‌లాండ్‌లో ఏనుగుల సంఖ్య కూడా ఎక్కువే. వాటి సంరక్షణ కోసం చియాంగ్ మాయ్‌లో 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' అనే ఓ సంరక్షణ కేంద్రం ఉంది. అందులో ఏనుగుల బాగోగులు చూడటంతో పాటు, వాటికి రకరకాల విద్యలు నేర్పిస్తారు. మేసా క్యాంప్‌లోని ఏనుగులు ఫుట్‌బాల్ ఆడతాయి, రన్నింగ్ రేసులో పాల్గొంటాయి. ముఖ్యంగా అందంగా బొమ్మలేస్తాయి. సందర్శకులను ప్రేమతో ఆశీర్వదిస్తాయి.



ఒకప్పటితో పోల్చితే థాయ్‌లాండ్‌లో ఏనుగులు సంఖ్య చాలా తగ్గిపోయింది. వాటి సంఖ్యను పెంచాలనే ఉద్దేశంతోనే 'మేసా ఎలిఫెంట్ క్యాంప్' ప్రారంభమైంది. అంతేకాదు వయసు అయిపోయిన, గాయపడిన ఏనుగులకు రక్షణ కల్పించాలన్నది కూడా ఈ క్యాంప్ ఉద్దేశం. ఎన్నో స్వచ్ఛంద సంస్థలు ఈ సంరక్షణ కేంద్రానికి తమ వంతు సాయాన్ని అందిస్తున్నాయి. 'చూచార్ట్ కల్మపిజిత్' అనే పర్యావరణవేత్త 'మేసా ఎలిఫెంట్ క్యాంప్'ను స్థాపించాడు.



'మావటి' కోర్సు

సింహాలను కూడా భయపెట్టే ఏనుగులను.. చిన్న చిన్న సైగలతోనే కంట్రోల్ చేయడమంటే మాటలా? అది 'మావటి'కి మాత్రమే సాధ్యం. ఏనుగులను ఎలా అదుపులో పెట్టుకోవాలి? ఏనుగులకు ఏ వేళల్లో ఆహారం తినిపించాలి? ఎంత వరకు తినిపించాలి? వాటితో ఎలా కమ్యూనికేట్ కావాలి? ఏనుగులను ఎలా చూసుకోవాలి? మొదలైన ఎన్నో అంశాలు తెలుసుకోవాలంటే 'మేసా క్యాంప్'లో నేర్పించే 'బేసిక్ మాహౌట్ కోర్సు'లో చేరాల్సిందే.

- మేసా క్యాంప్‌లో ఉండే దాదాపు ఓ పది ఏనుగులు బొమ్మలు వేయడంలో మంచి పట్టు సాధించాయి. కాన్వాసులపై అవి చకచకా బొమ్మలు గీసేస్తుంటాయ్.
- కళాకారులు వాటికి బొమ్మలు వేయడంతో శిక్షణ ఇస్తారు. వారి సూచనల ఆధారంగా కాన్వాసులపై అందమైన బొమ్మలు వేస్తుంటాయి. కొన్ని ఏనుగులు రంగుల్ని తొండంలో నింపుకుని కాన్వాస్‌పై చిమ్మేస్తాయి. అంతే ఓ 'ఆర్ట్' రెడీ అయిపోతుంది.
- అవి వేసిన చిత్రాలు దాదాపు 17 వేలు మొదలుకొని లక్ష రూపాయల వరకు ధర పలుకుతున్నాయి.
- ఏనుగులు వేసిన చిత్రాలతో అక్కడ 'ద ఎలిఫెంట్ ఆర్ట్ గ్యాలరీ'ని ఏర్పాటు చేశారు. దేశ, విదేశీ సందర్శకులను ఇవి ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి. సందర్శకులు వారికి నచ్చిన పెయింటింగ్‌లు వీటితో వేయించుకునే సదుపాయం కూడా ఉంది.
- పెయింటింగ్స్ అమ్మగా వచ్చిన డబ్బులను, ఏనుగుల సంరక్షణ కోసమే వినియోగిస్తారు.
- ప్రకృతి సిద్ధమైన రంగులను ఉపయోగిస్తారు.
- ఏనుగులకు సౌకర్యవంతంగా ఉండే బ్రష్‌లను ప్రత్యేకంగా తయారు చేశారు.
- తొమ్మిది సంవత్సరాల క్రితం చైనాకు చెందిన కళాకారుడు మొదటగా వీటికి శిక్షణ ఇచ్చారు.

పదాలు గుర్తించండి



Peter Pan
Captain Hook
Never Land
Shadow
Fairy
Tinkerbell
Flying
Magic

L	Y	N	Y	L	G	H	R	T	V	Z
J	U	U	K	Q	N	Q	T	I	P	Z
C	W	V	O	W	I	H	D	N	J	R
K	A	O	F	A	Y	H	J	K	H	Z
X	W	P	D	Q	L	N	U	E	Y	O
W	A	W	T	A	F	J	Y	R	V	L
C	U	D	K	A	H	R	T	B	N	M
J	D	M	O	J	I	S	Q	E	R	D
S	T	E	M	A	G	N	V	L	M	D
H	V	W	F	V	X	E	H	L	I	W
M	A	G	I	C	R	T	U	O	X	M
A	Q	N	K	L	D	D	U	M	O	Q
O	U	N	A	P	R	E	T	E	P	K
V	N	N	E	O	B	K	C	M	P	G
L	D	A	M	H	O	X	F	E	T	E

చుక్కలు కలపండి



జంతర్‌మంతర్

1. శఆయం ▶ ....
2. రుబవు ▶ ....
3. రువుత ▶ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. BWLO ▶ ....
2. HROE ▶ ....
3. SWET ▶ ....

రంగులు వేయండి




మీకు తెలుసా?

ప్రపంచవ్యాప్తంగా ఎవరి ఫేస్‌బుక్ అకౌంట్ అయినా బ్లాక్ చేయచ్చు... కానీ మార్క్ జుకర్ బర్గ్ ఖాతా మాత్రం ఎవరూ బ్లాక్ చేయలేరు. కావాలంటే ప్రయత్నించి చూడండి.




ఔనా!

మన కనురెప్పలు కంటిగుడ్డుపై సులువుగా కదలాడేందుకు రోజూ కనీసం 5 నుంచి 10 ఔన్సుల ప్రత్యేకమైన ద్రవం ఉత్పత్తి అవుతుంది.



దారి కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్

యాచకుడు : అమ్మా! కాస్త అన్నం ఉంటే పెట్టండి తల్లీ!
అక్షిత : వంట పూర్తి కాలేదు. తరువాత రా!
యాచకుడు : తల్లీ! నా మొబైల్ నెంబర్ నోట్ చేసుకో! వంట పూర్తి కాగానే ఒక్క మిస్డ్ కాల్ ఇవ్వమ్మా! క్షణాల్లో వచ్చేస్తాను.
అక్షిత : !!!!!!!!!!!!!!

జవాబులు

చెప్పగలరా? : పగలు జంతర్‌మంతర్ : 1. ఆశయం 2. బరువు 3. తరువు జంబ్లింగ్ వర్డ్స్ : 1. BLOW 2. HERO 3. WEST



తిరుమల సమాచారం



వసతి గదులు: రూ.500 : అక్టోబర్ 8 నుంచి డిసెంబర్3 వరకు ఉన్నాయి.
రూ.100 : అక్టోబర్ 8 నుంచి డిసెంబర్ 3 వరకు ఉన్నాయి.
శ్రీనివాసమ్: అక్టోబర్ 8 నుంచి డిసెంబర్ 3 వరకు ఉన్నాయి.
రూ.300 దర్శనం : ఆగస్టు 28 నుంచి నవంబర్ 30 వరకు ఉన్నాయి. (మధ్యలో సెప్టెంబరు 5,19, 23, 27, అక్టోబర్ 7 తప్ప)
రూ.50 దర్శనం : ఖాళీలు లేవు.
ఆర్జిత సేవలు : డిసెంబర్ 10వ తేదీ ఉన్నాయి.

రైల్వే సమాచారం



రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం... 139
ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182
అనకాపల్లి ఆర్పీఎఫ్ పోస్ట్ ఫోన్... 08924-226965

ఆర్టీసీ సమాచారం



APSRTC

అనకాపల్లి ఎంక్వైరీ	77300 37027
నర్సీపట్నం ఎంక్వైరీ	94932 11969
పాడేరు ఎంక్వైరీ (డీఎం)	73829 14859

గిరిజనుల ఆర్థిక ప్రగతికి మరింత కృషి

- గిరిజన సంక్షేమశాఖ స్పెషల్ కమిషనర్ పద్మ వెల్లడి
- అరకులోయ, హుకుంపేట, పాడేరు మండలాల్లో విస్తృత పర్యటన
- యాపిల్ సాగు, కాఫీ తోటల పెంపకం తీరుతెన్నులపై సమీక్ష



కొట్లగరువులో కాఫీ నర్సరీని పరిశీలిస్తున్న స్పెషల్ కమిషనర్ డాక్టర్ పద్మ

పాడేరు/ అరకులోయ : ఉద్యాన పంటలు, కాఫీ తోటల పెంపకంలో గిరిజనులకు చేయూతనిచ్చి, తద్వారా వారు మరింత ఆర్థిక పురోభివృద్ధి సాధించేలా చూడడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ స్పెషల్ కమిషనర్ డాక్టర్ ఎం.పద్మ తెలిపారు. ఏజెన్సీలోని అరకులోయ, హుకుంపేట, పాడేరు మండలాల్లో గురువారం విస్తృతంగా పర్యటించారు. ముందుగా అరకులోయ మండలం కొత్తవలస హెచ్ఎన్‌టీసీలో యాపిల్ ప్లాంటేషన్‌ను సందర్శించారు. ఏజెన్సీలో యాపిల్ పండ్లు పెరుగుదల, వాటి నాణ్యతపై తెలుసుకున్నారు. అనంతరం హట్టగుడలోని యాపిల్ ప్లాంటేషన్‌ను చూసి ఐటీడీఏ హార్టీకల్చర్ హబ్ రైతులతో చర్చించారు. ఈ సాగులో సమస్యలు, వారి అనుభవాలపై ఆరా తీశారు. అక్కడి నుంచి హుకుంపేట మండలం నిమ్మలపాడు గ్రామంలో ఐటీడీఏ చేపట్టిన గ్రావిటీ నీటి పథకాన్ని పరిశీలించారు. కొండల్లోని సహజ నీటి వనరును ఉపయోగించుకునే విధానాన్ని పరిశీలించారు. వాటర్ గ్రావిటీ పథకం నిర్వహణలో గ్రామస్థుల భాగస్వామ్యాన్ని ప్రశంసించారు. పాడేరు మండలం కొట్లగరువు గ్రామంలో కాఫీ సెకండరీ నర్సరీని తనిఖీలు చేశారు. మినుములూరులోని కాఫీ బోర్డు కార్యాలయాన్ని సందర్శించారు. కాఫీ తోటల పెంపకం, నాణ్యమైన కాఫీ గింజలను పొందే విధానం, వాటి అమ్మకం వలన రైతులు పొందుతున్న ఆదాయ వివరాలపై సమీక్షించారు. ఈ పర్యటనలో ఐటీడీఏ పీవో రవిపటన్ శెట్టి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పూలు, పండ్ల సాగుకు మరింత ప్రోత్సాహం



అరకులోయలో కమిషనర్ డాక్టర్ ఎం.పద్మ విలేకరులతో మాట్లాడారు. ఈ ప్రాంతంలో గిరి రైతులు కాఫీ పంటతో పాటు అదనపు ఆదాయం పొందే విధంగా పూలు, పండ్ల సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఇందులో భాగంగానే ఈ ప్రాంతంలో ఎంపిక చేసిన గిరి రైతుల ద్వారా స్ట్రాబెర్రీ, లిచ్చి, యాపిల్, మరికొన్ని రకాలైన పండ్ల పెంపకంతో పాటు పూలరకాలైన చైనాఆస్టర్, మేరీగోల్డ్ బంతి, లిల్లీపూలు, ఆర్కిడ్స్, గ్లాడియోలస్, కట్‌ఫ్లవర్స్, రోజెస్ వంటివి సాగు చేసేలా ప్రోత్సహించనున్నామన్నారు. వీటి సాగు ద్వారా గిరి రైతులకు ప్రతి ఏడాది అదనంగా రూ.3 లక్షలు వరకు ఆదాయం సమకూరుతుందన్నారు. త్వరలో ఈ కార్యక్రమం ప్రారంభించనున్నామని వెల్లడించారు. అలాగే ఈ ప్రాంతంలో నాణ్యమైన బంగాళాదుంపల పంట సాగుకు గిరి రైతులను ప్రోత్సహించనున్నామన్నారు. దీనికి కావాల్సిన విత్తనం ఉద్యానవనశాఖ ద్వారా అందించనున్నట్టు చెప్పారు. ఏజెన్సీలో ఎంపిక చేసిన గ్రామాల్లో గిరిరైతుల సాగు చేస్తున్న యాపిల్ పంటపై వారికి మరింత అవగాహన కల్పించేందుకు రాష్ట్రాలకు త్వరలో పంపే ఏర్పాట్లు చేపడతామన్నారు.



వ్యవసాయ శాఖాధికారులు, బ్యాంకర్లతో సమీక్ష నిర్వహిస్తున్న కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

ఖరీఫ్‌కు ఎరువులు అందజేయండి

కౌలు రైతులందరికీ ఎల్ఈసీ కార్డులు

వ్యవసాయాధికారుల సమీక్షలో కలెక్టర్ ప్రవీణ్ కుమార్

విశాఖపట్నం, ఆగస్టు 10 (ఆంధ్రజ్యోతి) : ఖరీఫ్ పంటకు సంబంధించి రైతులకు అవసరమైన ఎరువులు సరఫరాను వేగవంతం చేయాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం వ్యవసాయశాఖ అధికారులతో ఖరీఫ్ సాగుప్రణాళికపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయశాఖ, డీఆర్‌డీ అధికారులు సంయుక్తంగా గ్రామాల్లో సమావేశాలు నిర్వహించి ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ నెలాఖరులోగా ఎరువుల పంపిణీ పూర్తిచేయాలన్నారు. ఎరువుల పంపిణీలో ఈ పోస్ యంత్రాలను వినియోగించాలని సూచించారు. వ్యవసాయ శాఖ జేడీ శివప్రసాద్ మాట్లాడుతూ 2017 ఖరీఫ్ సాగుకు సంబంధించి జిల్లాలో 47,125 మెట్రిక్ టన్నుల ఎరువులు సరఫరా లక్ష్యం కాగా, ఇప్పటివరకు 1480 మెట్రిక్ టన్నుల ఎరువులు సరఫరాలు చేశామని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖరరెడ్డి, వ్యవసాయశాఖ అధికారులు, ఎరువుల కంపెనీల డీలర్లు పాల్గొన్నారు.

కౌలు రైతులకు రుణాలివ్వాలి

కౌలు రైతులకు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా రుణాలు తప్పనిసరిగా ఇవ్వాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులకు రుణ అర్హత, తదితర అంశాలపై కలెక్టర్ చర్చించారు. రైతులు నష్టపోకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. కౌలు రైతులకు ఎల్ఈసీ కార్డులు జారీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. బ్యాంకుల్లో రుణం పొందనివారు ఉంటే పసల్ బీమా కింద ప్రీమియం చెల్లించేవిధంగా చర్యలు చేపట్టాలన్నారు. లీడ్ బ్యాంకు మేనేజర్ శరత్‌బాబు మాట్లాడుతూ 3,112 మంది కౌలు రైతులకు కార్డులు ఇచ్చామని తెలిపారు. 842 మందికి బ్యాంకు రుణాలు మంజూరు చేశామన్నారు.



మత్స్యగెడ్డలో భారీ బంగారు పాప

ముంచంగిపుట్టు : మండలంలోని సుజనకోట సమీపంలో ప్రవహిస్తున్న మత్స్యగెడ్డలో గురువారం ఓ భారీ చేప జాలర్ల వలకు చిక్కింది. సుమారు 15 కిలోలున్న ఈ బంగారుపాప చేపను విక్రయించేందుకు మండల కేంద్రానికి తీసుకురావడంతో జనం ఎగబడి మరీ కొన్నారు. కిలో రూ.200 చొప్పున విక్రయించినా వెనక్కు తగ్గలేదు. ప్రస్తుతం వర్షాలు కురుస్తుండడంతో మత్స్యగెడ్డలోకి కొత్త నీరు వచ్చి చేరడంతో చేపలు వలలకు చిక్కుతున్నాయని జాలర్లు చెపుతున్నారు. ఇదిలావుంటే ఈ భారీ చేపను అంతా ఆసక్తిగా తిలకించారు.

మనటీవీలో తరగతుల బోధనకు గురుకులం విద్యార్థినులు

- పాడేరు పాఠశాల నుంచి నలుగురు ఎంపిక

పాడేరు రూరల్ : మనటీవీలో విద్యా బోధన చేపట్టేందుకు రాష్ట్రస్థాయికి పాడేరు ఏపీఆర్ గురుకుల పాఠశాలకు చెందిన నలుగురు విద్యార్థినులు ఎంపికయ్యారు. గత నెల 4న విశాఖపట్నంలోని మారికవలసలో నిర్వహించిన జోనల్‌స్థాయి కాలేజీ ఆఫ్ ఎక్సలెంట్, స్కూల్ ఆఫ్ ఎక్సలెంట్ తరగతులకు పాడేరు గురుకుల పాఠశాల నుంచి హాజరైన తొమ్మిదో తరగతి విద్యార్థినులు జి.రేవతి (తెలుగు), బి.అలేఖ్య (హిందీ), డి.హర్షిత (లెక్కలు), పదో తరగతి విద్యార్థిని కె.హిమబిందు (ఫిజికల్ సైన్స్) బోధనలో విజేతలుగా నిలవడంతో యాజమాన్యం ఆ నలుగుర్నీ రాష్ట్రస్థాయిలో మన టీవీలో తరగతులను నిర్వహించేందుకు ఎంపిక చేసినట్టు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కెఎస్ఎస్.శర్మ తెలిపారు. ఈ నెల 18వ తేదీ నుంచి హైదరాబాద్ మనటీవీ స్టుడియోలో నిర్వహించే తరగతులకు ఎంపికైన నలుగురు విద్యార్థినులతో పాటు గైడ్ టీచర్స్‌గా పి.సుమిత్ర (తెలుగు), ఐ.చంద్రశేఖర్‌దొర (సైన్స్), ఎస్‌డీ.జరీనా (హిందీ), జి.అనంతకుమార్(లెక్కలు) ఉపాధ్యాయులను హైదరాబాద్ పంపించనున్నామన్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులను అభినందించారు.

18నుంచి విద్యార్థుల బోధనలు

ఈ పాఠశాల విద్యార్థులు ఈ నెల 18న తెలుగు, 21న సైన్స్, 22న లెక్కలు, 24న హిందీ తరగతులను మనటీవీ ప్రసారంలో బోధిస్తారని ప్రిన్సిపాల్ వివరించారు.



ఎంపికైన విద్యార్థినులతో ప్రిన్సిపాల్ శర్మ, ఉపాధ్యాయులు



కొరియో గ్రాఫర్లుగా ఎంపికైన బిబిన్, తేజఅశ్విన్ కుమార్

పూడిమడక యువకులకు లక్కీ ఛాన్స్

బిబిన్, అశ్విన్ కుమార్‌లకు సినీ కొరియో గ్రాఫర్లుగా అవకాశం

అచ్యుతాపురం : మండలంలోని పూడిమడకకు చెందిన టి.బిబిన్, వాసుపల్లి తేజ అశ్విన్ కుమార్‌లకు సినీ కొరియో గ్రాఫర్లుగా ఛాన్స్ లభించింది. వీరిద్దరూ మత్స్యకార కుటుంబానికి చెందిన వారు. ఎస్‌వీకే క్రియేషన్స్ బ్యానర్‌పై శ్రీనివాస కళ్యాణ్ నటిస్తున్న హర్రర్, ప్రేమకథా చిత్రానికి బిబిన్ కొరియోగ్రాఫర్‌గా, తేజ అశ్విన్ కుమార్ అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా ఎంపి కయ్యారు. తేజ అశ్విన్‌కుమార్ తండ్రి అప్పారావు నాటకరంగంలో మంచి ప్రావీణ్యమున్న నటుడు. దీనికితోడు పూడిమడకలో పలువురు యువకులకు కొరియోగ్రాఫర్ పనిచేసేవారు. ఈ యువకులతో పలు సందర్భాల్లో డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమాలు నిర్వహించారు. ఇదే స్ఫూర్తితో బిబిన్ స్వయంగా పూడిమడకలో యువకులతో నృత్యాలు చేయించి యూట్యూబ్‌లో పెట్టేవాడు. ఇవి ఎంతగానో ప్రాచుర్యం పొందిన నేపథ్యంలో వీరిద్దరికీ ఈ చిత్రంలో ఛాన్స్ లభించింది. ఈ సినిమా షూటింగ్ బుధవారమే గాజువాకలో ప్రారంభమైంది.

ఆదివాసీ దినోత్సవాన్ని సెలవు జాబితాలో చేర్చాలి

గూడెంకొత్తవీధి: ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఆప్షనల్ సెలవు జాబితాలో చేర్చాలని గిరిజ సంక్షేమ ఉపాధ్యాయుల సంఘం నాయకులు ముక్కలి గణేశ్వర రావు, పోతురాజు బాలయ్య విజ్ఞప్తి చేశారు. గురువారం విలేఖర్లతో వారు మాట్లాడుతూ, ఆదివాసీ దినోత్సవం గిరిజనులకు పెద్ద పండుగలాంటిదన్నారు. ఆదివాసీ ఉద్యోగులందరూ ఈ పండుగను జరుపుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దీంతో సెలవు పెట్టుకుని ఉత్సవానికి హాజరుకావాల్సి వస్తున్నదన్నారు. వారి వెంట సంఘం నాయకుడు సేవా రాజారావు ఉన్నారు.

ప్రభుత్వ విద్యాలయాల్లో హాజరు శాతం పెంచాలనే సదుద్దేశంతో ప్రవేశపెట్టిన మధ్యాహ్న భోజన పథకం గాడి తప్పుతోంది. బిల్లుల చెల్లింపుల్లో జాప్యం.. గ్యాస్ సరఫరాలో నిర్లక్ష్యం.. వెరసి వంటలు చేయడానికి నిర్వాహకులు తంటాలు పడుతున్నారు. బడికి వచ్చే పిల్లలను పస్తులతో ఉంచలేక అప్పులు చేసి మరీ భోజనాలు వడ్డిస్తున్నారు. ఆ తర్వాత వడ్డీలు కట్టలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.


రేవళ్లు పాఠశాలలో మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులు

వంటకు తంటా

కొయ్యూరు: ఏజెన్సీలోని పాఠశాలల్లో మధ్యాహ్న బోజన పథకం ఇప్పటికే అంతంతమాత్రంగా అమలవుతోంది. ఒకపక్క రోజురోజుకూ పెరుగుతున్న ధరలు.. మరోపక్క సకాలంలో అందని బిల్లులు.. వెరసి పథకం అమలుకు ప్రతిబంధకంగా మారింది. ఫలితంగా మారుమూల కొండలపై పాఠశాలల్లో ఈ పథకం పూర్తిస్థాయిలో అమలు కావడం లేదు సరికదా రోడ్డు పక్కన, కొండ దిగువ పాఠశాలల్లోనూ అంతంతమాత్రంగానే జరుగుతోంది.

- గాడి తప్పుతున్న మధ్యాహ్న భోజన పథకం
- నీరుగారుతున్న ప్రభుత్వ ఆశయం
- ఆరు నెలలుగా నిలిచిపోయిన బిల్లులు
- నాలుగు మాసాలుగా అందని గౌరవ వేతనాలు
- గ్యాస్ సరఫరా కాక కట్టెలపైనే వంటలు
- అప్పులు చేసి భోజనాలు పెడుతున్న నిర్వాహకులు



ఐదు మండలాల్లోనూ అదే దుస్థితి

పాడేరు నియోజవకర్గం పరిధిలోని ఐదు మండలాల్లోనూ ఈ పథకం అమలు పరిస్థితి దారుణంగా ఉంది. కొయ్యూరు మండలంలోని 190 పాఠశాలల్లో 8,183 మంది విద్యార్థులకు, పాడేరు మండలంలో 147 పాఠశాలల్లో 3,448 మంది, గూడెంకొత్తవీధిలో 180 పాఠశాలల్లో 7,810 మంది, జి.మాడుగులలో 252 పాఠశాలలకు చెందిన 8,550 మంది, చింతపల్లి మండలంలో 172 పాఠశాలల్లోని 6,243 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నారు. ప్రాథమిక పాఠశాలల్లో ఒక్కో విద్యార్థికి రోజుకు రూ.5.13 చొప్పున, ఆరు నుంచి పదో తరగతి విద్యార్థులకు రూ.7.25 చొప్పున భోజనాలకు ప్రభుత్వం వెచ్చిస్తున్నది. ఈ నిధుల చెల్లింపుల్లో జాప్యంతోనే సమస్య ఉత్పన్నమవుతోంది. ఈ దుస్థితి ఐదు మండలాల్లోనూ ఉంది.

పాఠశాలల పునఃప్రారంభం నుంచి...

ఈ ఏడాది పాఠశాలలు పునఃప్రారంభమైనప్పటి నుంచి బిల్లుల చెల్లింపులో జాప్యం జరుగుతోంది. దాదాపు ఆరు నెలలుగా ప్రభుత్వం నిధులు అందించడం లేదు. అలాగే నిర్వాహకులకు అందించాల్సిన గౌరవ వేతనాలు కూడా నాలుగు నెలలుగా నిలిచిపోయాయి. గ్యాస్ సరఫరా కూడా జరగడం లేదు. అలాగే బియ్యం మాత్రమే సరఫరా అవుతున్నాయి. దీనికితోడు గత ఏడాది ఫిబ్రవరి నుంచి మే నెల వరకు చెల్లించాల్సిన బిల్లులు నిర్వాహకులకు అందలేదు. ఈ నేపథ్యంలో వంటలు చేయడం నిర్వాహకులకు భారంగా మారింది. ప్రస్తుతం ప్రతీ బుధవారం గుడ్డు, మిగిలిన రోజుల్లో కూరగాయలు, సాంబారుతో కూడిన భోజనం మాత్రమే విద్యార్థులకు పెడుతున్నారు. దీన్ని కూడా నిర్వాహకులు అప్పులు చేయాల్సి వస్తోంది. నెలలు తరబడి బకాయిలు పెరిగిపోవడంతో మరిన్ని సరకులు ఇచ్చేందుకు కిరాణా వ్యాపారులు నిరాకరిస్తున్నారు. పిల్లలను పస్తులు ఉంచలేక అప్పులు చేసి భోజనాలు తయారు చేస్తున్నామని, వడ్డీలు చెల్లించలేక తంటాలు పడుతున్నామని నిర్వాహకులు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే నెలలు తరబడి బిల్లులు చెల్లించకపోవడంతో సరుకులు ఇవ్వడానికి కిరాణా వ్యాపారులు కూడా మొరాయిస్తున్నారని వారు వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మధ్యాహ్న భోజన పథకం బిల్లు బకాయిలను తక్షణమే చెల్లించాలని, అలాగే గ్యాస్‌ను సరఫరా చేయాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

అప్పులు చేసి భోజనాలు వండుతున్నాం..



మధ్యాహ్న భోజన నిర్వహణకు సంబంధించి కొన్ని మాసాలుగా బిల్లులు చెల్లించలేదు. అలాగే నాలుగు నెలలుగా గౌరవ వేతనం కూడా అందలేదు. దీంతో వంటలు చేయడానికి ఇబ్బందులు పడుతున్నాం. పిల్లలను ఆకలితో ఉంచలేక అప్పు చేసి పథకం నడిపిస్తున్నాం. సమస్యపై అధికారులకు ఎన్ని పర్యాయాలు మెర పెట్టుకున్నా పట్టించుకోవటం లేదు.

-చుంద్రు సత్యవతి, నిర్వాహకురాలు

నిధులు వచ్చాయి.. త్వరలో చెల్లిస్తాం



జూన్ నెల వరకూ మధ్యాహ్న భోజన నిర్వాహకుల బిల్లులు చెల్లింపులకు నిధులు మంజూరయ్యాయి. త్వరలో నిర్వాహకుల ఖాతాలో జమ చేసేందుకు చర్యలు తీసుకుంటాం. అలాగే గౌరవ వేతన చెల్లింపులకు బడ్జెట్ వచ్చింది. అయితే ఏజెన్సీ వ్యాప్తంగా గుడ్లు సరఫరా జరగడం లేదు.

-బోడంనాయుడు, మండల విద్యాశాఖాధికారి

డిజిటల్ తరగతులను వినియోగించుకోండి: డీడీ

పాడేరు రూరల్: ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు డిజిటల్ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ విజయకుమార్ సూచించారు. పట్టణంలోని శ్రీకృష్ణాపురం బాలికల పాఠశాలలో గురువారం డిజిటల్ తరగతులు, ల్యాప్‌టాప్‌లను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, గిరిజన ప్రాంత విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపర్చేందుకు 50 ఏ-గ్రేడు పాఠశాలలను గుర్తించి డిజిటల్ తరగతులను ఏర్పాటు చేశామన్నారు. ఈ తరగతుల వల్ల విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయన్నారు. అలాగే విద్యార్థుల్లో కంప్యూటర్‌పై అవగాహన పెంచేందుకు ల్యాప్‌టాప్‌లు దోహదపడతాయని చెప్పారు. ఆరు నెలల పాటు విద్యార్థులకు శిక్షణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం కోటేశ్వరరావు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించాలి

జి.మాడుగుల: మండలంలోని కోరాపల్లి పంచాయతీ కేంద్రంలో తాగునీటి కోసం గిరిజనులు తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్నారని వైస్ ఎంపీపీ ఎ.సన్యాసినాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కేంద్రానికి గ్రావిటీ పథకం మంజూరు చేసి మూడేళ్లు కావస్తున్నా నేటికీ పూర్తి కాలేదని చెప్పారు. దీంతో సుమారు 75 కుటుంబాల ప్రజలు తాగునీటికి అవస్థలు పడుతున్నారని చెప్పారు. గత్యంతరం లేక సుదూరంలో ఉన్న ఊటగెడ్డల నీటిని సేకరించేందుకు మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. సంబంధిత అధికారులు స్పందించి తాగునీటి పథకాన్ని పూర్తి చేయాలని ఆయన కోరారు.

గురుకులాల్లో సీఆర్టీ పోస్టుల భర్తీకి కౌన్సెలింగ్

పాడేరు రూరల్: మన్యంలోని ఏపీఆర్ గురుకుల కళాశాల, పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను అర్హత గల సీఆర్టీలతో భర్తీ చేసేందుకు గురువారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు స్థానిక గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కెఎస్ఎస్.శర్మ, గుమ్మకోట పాఠశాల ప్రిన్సిపాల్ జె.వేణుప్రసాద్ కౌన్సెలింగ్ చేశారు. అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులకు పాఠాలను బోధించే విధంగా డెమో తరగతులను నిర్వహించి అభ్యర్థుల సామర్థ్యాన్ని పరిశీలించారు. అలాగే గురుకుల కళాశాలల్లో పోస్టుల భర్తీకి కూడా కౌన్సెలింగ్ నిర్వహించారు. బోధన సామర్థ్యం ఉన్న అభ్యర్థుల జాబితాను గురకులం సెల్‌కు, ఐటీడీఏ పీవోకు అందిస్తామని కౌన్సెలింగ్ నిర్వాహకులు తెలిపారు.


ధ్రువపత్రాలను పరిశీలిస్తున్న ప్రిన్సిపాళ్లు శర్మ, వేణుప్రసాద్

తేనెటీగల దాడిలో నలుగురికి గాయాలు

చింతపల్లి: తేనెటీగలు దాడిలో నలుగురు ఐటీఐ విద్యార్థులు గాయపడ్డారు. వీరిని చికిత్స కోసం చింతపల్లి సీహెచ్‌సీకి తీసుకువచ్చారు. గురువారం సాయంత్రం విద్యార్థులు శిక్షణ పూర్తి చేసుకుని ఐటీఐ నుంచి చింతపల్లికి నడిచి వస్తున్నారు. పెంటపాడు దిగువకు వచ్చేసరికి తేనెటీగలు ఒక్కసారిగా వారిపై దాడి చేశాయి. కొంత మంది విద్యార్థులు ఈ దాడి నుంచి తప్పించుకోగా, ఆర్‌వీ నగర్‌కు చెందిన శ్రీకాంత్, ప్రశాంత్, బాబూరావు, దారకొండకు చెందిన ఉమామహేశ్వరరావు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో చింతపల్లి సీహెచ్‌సీకి తరలించగా, వైద్యాధికారులు చికిత్స చేశారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.

నలుగురు సూపర్‌వైజర్ల నియామకం

చింతపల్లి: ప్రాజెక్టు పరిధిలో నలుగురు ఇన్‌చార్జి సూపర్‌వైజర్లను నియమించామని ఐసీడీఎస్ సీడీపీవో నీలవేణి తెలిపారు. గురువారం విలేఖరులతో ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర నియామక కమిటీ పదేళ్ల సర్వీసు కలిగిన అంగన్‌వాడీ కార్యకర్తలు డిగ్రీ, జేసీపీ శిక్షణ పూర్తి చేస్తే ఇన్‌చార్జి సూపర్‌వైజర్లగా నియమించిందని చెప్పారు. చింతపల్లి ప్రాజెక్టులో పది క్లస్టర్లకుగానూ ఒకే సూపర్‌వైజర్ ఉన్నారన్నారు. క్లస్టర్ పరిధిలో తాజంగి అంగన్‌వాడీ బట్టి నీలమ్మ, లంబసింగి కార్యకర్తలు సరమండ కుమారి, ధనురువీధి పాంగి పెంటమ్మ, బి.కొత్తూరు శోభ ప్రశాంతి ఇన్‌చార్జి సూపర్‌వైజర్ పోస్టులకు అర్హులుగా కమిటీ గుర్తించినట్టు సీడీపీవో వివరించారు.

ఉపాధిలో పురోగతి సాధిస్తేనే వేతనాలు: ఎంపీడీవో

చింతపల్లి: ఉపాధి పథకం పనుల్లో 90 శాతం పురోగతి సాధిస్తేనే వేతనాలు చెల్లిస్తామని ఎంపీడీవో కె.భాగ్యారావు స్పష్టం చేశారు. మండల పరిషత్ కార్యాలయంలో ఏపీడీ రవీంద్రనాథ్ అధ్యక్షతన గురవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాఫీ మొక్కలు నాటే పనులకు సంబంధించి వీఆర్పీలు, లైజన్ వర్కర్లకు లక్ష్యాలను నిర్దేశించామన్నారు. తక్కవ మంది మాత్రమే సకాలంలో పనులు నిర్వహిస్తున్నారన్నారు. ఉపాధి ఉద్యోగులు మండల సమావేశాలకు విధిగా హాజరుకావాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో ఉపాధి పథకం ఏపీవో లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సొలభం రహదారి మరమ్మతు చేయరూ..

జి.మాడుగుల: కొత్తూరుజంక్షన్ నుంచి సొలభం వరకు తారు రోడ్డును మరమ్మతు చేయాలని సర్పంచ్ ఐ.హనుమంతరావు కోరారు. ఈ రోడ్డు గతుకులు ఏర్పడడంతో మూడు పంచాయతీల ప్రజలు రాకపోకల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు ఈ సమస్యను గుర్తించి తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలి

మన గ్రామం-మన విశాఖలో మండల కో-ఆర్డినేటింగ్ అధికారి రమణమూర్తి

కె.కోటపాడు : వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని మండల కో-ఆర్డినేటింగ్ అధికారి డీవీ రమణమూర్తి అన్నారు. మన గ్రామం-మన విశాఖలో భాగంగా గురువారం మండలంలోని కె.సంతపాలెంలో జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం గురించి ఆరా తీశారు. దీనిపై ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది సరైన సమాధానం చెప్పకపోవడంతో అసహనం వ్యక్తం చేశారు. నెలరోజులుగా జరుగుతున్న ఐఎస్ఎల్ నిర్మాణ ప్రగతిని సమీక్షించారు. మరుగుదొడ్ల నిర్మాణాలకు ప్రజలు ముందుకొస్తుంటే అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని, పని చేయకపోతే మానేయాలని చెప్పారు. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులెందుకు మరుగుదొడ్ల నిర్మాణాలను పట్టించుకోలేదని, అంతా ఉపాధి హామీ పథకం సిబ్బందిపై నెట్టడం సరికాదని అన్నారు. రెండు రోజుల్లో మరుగుదొడ్ల నిర్మాణాలపై నివేదిక సమర్పించకుంటే సహించేది లేదని హెచ్చరించారు. మండల స్థాయి అధికారులు గ్రామాల్లో పర్యటిస్తున్నదీ లేనిదీ ప్రజలను అడిగి తెలుసుకున్నారు.



మన గ్రామం-మన విశాఖలో గ్రామసభలో పాల్గొన్న అధికారులు

అధికారుల గ్రామాలను పట్టించుకోకపోవడం వలనే సమస్యలు అధికమవుతున్నాయన్నారు. పారిశుధ్యం మెరుగుకు తీసుకుంటున్న చర్యలేమిటో చెప్పాలని ఈవోపీఆర్‌డీ ఎస్.అప్పారావును నిలదీశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి పిల్లలకు, బాలింతలకు అందిస్తున్న పౌష్టికాహారంపై ఆరా తీశారు. అంతకు ముందు ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థులను పలు ప్రశ్నలు వేశారు. మధ్యాహ్న భోజన పథకం రుచికరంగా ఉంటుందా అని విద్యార్థులను అడిగారు. సబ్ సెంటర్‌లో ఎంఆర్ వ్యాక్సినేషన్‌ను పరిశీలించారు. ఎంపీపీ సబ్బవరపు పుష్పవతి, ఎంపీడీవో ఆర్.పూర్ణిమాదేవి, సర్పంచ్ చల్లా సన్యాసినాయుడు(తులసీ) పాల్గొన్నారు.

పాఠశాలలు, హాస్టళ్ల మూసివేత తగదు



ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు

కె.కోటపాడు : ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్ల మూసివేతను వెంటనే నిలిపివేయాలని పీడీఎస్‌వో జిల్లా ఉపాధ్యక్షుడు జి.రాజు డిమాండ్ చేశారు. గురువారం విద్యారంగ సమస్యలపై విద్యాసంస్థలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అరకొర వసతులు, శిథిల భవనాల్లో విద్యార్థులు చదువులు కొనసాగిస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. మాతృభాషలోనే విద్యాబోధన కొనసాగించాలని, ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్స్ చార్జీలు, స్కాలర్ షిప్‌లు ఇవ్వాలని, ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, తదితర పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ప్రభుత్వమే కేజీ నుంచి పీజీ వరకూ ఉచిత విద్యనందించాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. మూడు రోడ్ల జంక్షన్లో మానవహారం నిర్మించారు. పీడీఎస్‌వో ప్రతినిధులు నాగేశ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలల్లో ఆటల పోటీలు

చీడికాడ: మండలంలోని కోనాం గిరిజన ఆశ్రమోన్నత పాఠశాల, ఏపీ గురుకుల బాలికల కళాశాలలో గురువారం ఆటల పోటీలు నిర్వహించారు. బాలుర పాఠశాలలో కబడ్డీ బాలికల కళాశాలలో ఖోఖో పోటీలు, బాల్ పాస్ రిలే పోటీలు నిర్వహించారు. శుక్రవారం కూడా పోటీలు కొనసాగుతాయి.

62 మందికి వైద్య పరీక్షలు

చీడికాడ: మండలంలోని కోనాంలో గురువారం జరిగిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. చీడికాడ పీహెచ్‌సీ ఆధ్వర్యంలో సబ్‌సెంటర్ వద్ద జరిగిన వైద్య శిబిరంలో 62మందికి వైద్య పరీక్షలు చేయగా, ఆరుగురికి జ్వరాలు ఉన్నట్లు గుర్తించారు. హెల్త్ అసిస్టెంట్ జగన్, హెచ్‌వీలు అచ్చియ్యమ్మ, రామలక్ష్మి, ఏఎన్ఎం భవానీ తదితరులు సేవలందించారు.

మంచినీటి సమస్యపై హైస్కూల్ విద్యార్థుల ఆందోళన

ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా

చీడికాడ: స్థానిక ఉన్నత పాఠశాలలో మంచినీటి సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పాఠశాల విద్యార్థులు సీపీఎం ఆధ్వర్యంలో గురువారం ఆందోళన జరిపారు. ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. సీపీఎం మండల కార్యదర్శి రొంగలి దేముడునాయుడు మాట్లాడుతూ, ఏడాది కాలంగా మంచినీరు లేక విద్యార్థులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. వంటలు చేసేందుకు కంచాలు కడుక్కొనేందుకు నీటి కోసం కిలోమీటరు దూరం వెళ్లి రావాల్సి వస్తోందన్నారు. వెంటనే సమస్యను పరిష్కరించకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎంపీడీవో ఆర్ఎం.గ్లాడ్స్ మంచినీటి సమస్య పరిష్కారానికి కృషిచేస్తా



నని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. స్కూల్ కమిటీ డైరెక్టర్ ముత్యాలు, వైసీపీ నాయకులు పి.రామారావు పాల్గొన్నారు.

మూడు గ్రామాల్లో చంద్రన్న రైతు క్షేత్రాలు

75 ఎకరాల్లో శాస్త్రీయ పద్ధతిలో సాగు • రాష్ట్ర కమిషనరేట్ డీడీ సుధాకరరాజు



వరిపొలాలను పరిశీలిస్తున్న అధికారులు

చీడికాడ: శాస్త్రీయ పద్ధతిలో తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం సమకూర్చేందుకు మండలంలో మూడు గ్రామాల్లో చంద్రన్న రైతు క్షేత్రాలను ఏర్పాటు చేశామని రాష్ట్ర వ్యవసాయశాఖ కమిషనర్ కార్యాలయం డిప్యూటీ డైరెక్టర్ జి.సుధాకరరాజు అన్నారు. మండలంలోని సిరిజాం, బైలపూడి, నీలంపేట గ్రామాల్లో 75 ఎకరాల్లో వీటిని ఏర్పాటు చేశారు. సిరిజాం గ్రామంలో గల రైతుల కళ్లాల వద్ద గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ క్షేత్రాల ద్వారా సాగుచేసే రైతులు విత్తనశుద్ధి చేసే ముందు సుడోమోనస్ మందు, వేప నూనె, వేపచెక్క ఉపయోగించాలన్నారు. సాగులో ఎదుర్కొంటున్న సమస్యలను అధిగమించేందుకు శాస్త్రీయ, జీవనయాన పద్ధతుల గురించి వివరించారు. వ్యవసాయ అధికారులు నిరంతరం పొలాల్లో కాలిబాటలు ఏర్పాటు చేసుకుంటే సుడిదోమలను సమర్థవంతంగా ఎదుర్కొనవచ్చునని ఆయన సలహా ఇచ్చారు. అనంతరం వరి పొలాలను పరిశీలించారు. ఆయన వెంట ఏవో శ్యాంకుమార్, ఏఈవో శైలజ ఎంపీఈవోలు తదితరులున్నారు.

కొండ చీపుర్లకు గిట్టుబాటు ధర కరువు

చీడికాడ: కోనాం సంతలో కొండ చీపుర్లకు గిట్టుబాటు ధర కరువైంది. అటవీ ప్రాంతంలో ఒక కట్ట చీపురు సేకరించడానికి రెండు రోజులు సమయం పడుతుందని సంతకు చీపుర్లు తీసుకువచ్చిన పలువురు గిరిజన మహిళలు తెలిపారు. సంతో ఒక్కో చీపురు రూ.60 నుంచి రూ.70కి మంచి ధర పలకకపోవడంతో తిరిగి ఇంటికి తీసుకువెళ్లలేక వ్యాపారులు అడిగిన ధరకు ఇవ్వవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. జీసీసీ



అయినా ముందుకు వచ్చి గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు.

మరిడిమాంబకు బంగారు, వెండి ఆభరణాల వితరణ

చీడికాడ: మండలంలోని అర్జునగిరి మరిడిమాంబ ఆలయానికి గ్రామానికి చెందిన కోట చినరామారావు కుటుంబ సభ్యులు ఆభరణాలను సమర్పించారు. వాటిని గురువారం అమ్మవారికి అలంకరించారు. మూడున్నర తులాల బంగారు ఆభరణాలు, ఎనిమిది తులాల వెండి ఆభరణాలను వితరణగా అందజేశారు.



ఇళ్ల లబ్ధిదారులకు జాబ్‌కార్డు ఉండాలి : సర్పంచ్ చిన్నమ్మలు

దేవరాపల్లి: ఇల్లు నిర్మించుకొనే లబ్ధిదారులకు జాబ్‌కార్డు ఉండాలని దేవరాపల్లి సర్పంచ్ కిలపర్తి చిన్నమ్మలు అన్నారు. దేవరాపల్లి, మారేపల్లి గ్రామాల్లో గురువారం గ్రామసభ జరిగింది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన మంజూరైన లబ్ధిదారుల వివరాలను అధికారులు తెలియజేశారు. దేవరాపల్లిలో 575, మారేపల్లిలో 57 ఇళ్లు మంజూరయ్యాయని హౌసింగ్ ఏఈ సీహెచ్.దేముడు తెలిపారు. వీరిలో త్వరలోనే ఇళ్ల మంజూరు పత్రాలు అందజేస్తామని ఆయన పేర్కొన్నారు.మారేపల్లి సర్పంచ్ కోటిపల్లి నాయుడు, దేవరాపల్లి ఎంపీటీసీ సభ్యురాలు సోమిరెడ్డి సత్యవతి, ఈవో బి.ఎరకయ్య, ఆర్ఐ.రవికుమార్, వీఆర్‌వో కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సబ్సిడీ రుణాలు : ఎంపీపీ

చీడికాడ: అర్హులందరికీ సబ్సిడీరుణాలు అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఎంపీపీ కుచ్చు కళావతి అన్నారు. మండలంలోని చీడికాడ, జేబీ పురం కెనరాబ్యాంకు, ఏపీజీవీబీ, వీఆర్‌ఆర్‌పేట బ్యాంకు పరిధిలోని లబ్ధిదారులకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరిగాయి. ఎంపీడీవో ఆర్ఎం.గ్లాడ్స్ మాట్లాడుతూ ఆయా బ్యాంకుల పరిధిలో 130 మంది హాజరుకాగా, అర్హులను గుర్తించి లెటర్ ద్వారా తెలియజేస్తామన్నారు. మేనేజర్ రవికుమార్, ఈవోపీఆర్‌డీ బి.చైతన్య, పాల్గొన్నారు.

చోడవరం ఫోన్ నెంబర్లు

పోలీస్‌స్టేషన్	08934-245033
ఎంపీడీఓ	9959550097
తహసీల్దార్	8500632088

సినిమా గైడ్

సాయిసిరీమేక్స్	జయ జానకి నాయక
శ్రీసాయిలక్ష్మి	నేనే రాజు.. నేనే మంత్రి
సాయిలక్ష్మి(ఏసీ)	లై
పూర్ణ	నక్షత్రం

1315 మంది పిల్లకు ఎంఆర్ వ్యాక్సినేషన్



రోలుగుంట : స్థానిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆర్‌సీఎం, పెదబొడ్డేపల్లి క్రియేటివ్ స్కూల్‌లో 915 మంది పిల్లలకు బుచ్చెంపేట ఆరోగ్య కేంద్రం పరిధి కొంతలం, అర్ల, వైబీ పట్నం, గుర్రంపేట గ్రామాల్లోని పాఠశాలల్లో 400 మంది పిల్లలకు గురువారం ఎంఆర్ వ్యాక్సిన్ వేసినట్టు ఆయా పీహెచ్‌సీల వైద్యాధికారులు పి.విజయకుమారి, మౌనిక తెలిపారు.

14న స్వయం ఉపాధి ఇంటర్వ్యూలు

బుచ్చెయ్యపేట : 2017-18 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి స్వయం ఉపాధి పథకం కింద రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ఈ నెల 14న ఇంటర్వ్యూలు నిర్వహించనున్నామని ఎంపీడీవో టి.కొండలరావు తెలిపారు. ఆరోజు తన కార్యాలయంలో ఉదయం 10 గంటలకు జరగనున్న ఇంటర్వ్యూకు దరఖాస్తుదారులు ఆన్‌లైన్‌లో చేసిన దరఖాస్తు కాపీలను మూడు సెట్లు, ఆధార్, రేషన్ కార్డులు, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాలు, విద్యార్హతను తెలిపే ఒరిజినల్ ధ్రువపత్రాలతో హాజరు కావాలని కోరారు.

కృషి విజ్ఞాన కేంద్రం భూముల అప్పగింత

బుచ్చెయ్యపేట : కొండెంపూడిలో కృషి విజ్ఞాన కేంద్రం (కెవికె) భూములను అనకాపల్లి ప్రాంతీయ విజ్ఞాన కేంద్రం అసిస్టెంట్ డైరెక్టర్‌కు అప్పగించారు. నిర్వాసితుల గుర్తింపులో చోటుచేసుకుంటున్న జాప్యం మేరకు అడ్వాన్సు పొజిషన్ ఇవ్వాలని కేవీకే అధికారులు కోరడంతో తహసీల్దార్ కేవీవీ శివ కొండెంపూడి 50 ఎకరాల భూములను అప్పగించారు. నిర్వాసితులకు భూ నష్టపరిహారం నగదును వ్యవసాయశాఖ జేడీకి అప్పగించారు. నిర్వాసితుల జాబితాతో పాటు బ్యాంకు అకౌంట్ వివరాలను జేడీ కార్యాలయానికి నివేదించనున్నట్లు తహసీల్దార్ శివ తెలిపారు.

భూ రికార్డులను సరిచేయాలి

సర్పంచ్ శ్రీనివాసరావు



మల్లాం సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ శ్రీనివాసరావు

బుచ్చెయ్యపేట : తప్పుల తడకగా ఉన్న భూ రికార్డులను సరి చేయాలని మల్లాం సర్పంచ్ గొలగాని శ్రీనివాసరావు అధికారులను డిమాండ్ చేశారు. మన గ్రామం-మన విశాఖలో భాగంగా మండలంలోని మల్లాంలో గురువారం జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ గ్రామంలోని సమస్యల గురించి వివరించారు. భూ రికార్డులు తప్పుల తడకగా ఉండటంతో గ్రామంలో తరచూ రైతుల మధ్య గొడవలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. 15 కిలోమీటర్ల దూరంలో తురకలపూడి పీహెచ్‌సీ ఉన్నందున వైద్యసేవలు సక్రమంగా అందడం లేదని, దీన్ని దృష్టిలో పెట్టుకుని మల్లాంలో సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలని, ఐఎస్ఎల్ నిర్మాణాలకు తక్షణం చెల్లింపులు చేపట్టాలని, హుద్‌హుద్ తుఫానుకి దెబ్బతిన్న వంటషెడ్‌ను పునర్నిర్మించాలని, పెదమల్లాం పాఠశాలకు ప్రహరీ నిర్మించాలని కోరారు.

మా గ్రామానికి రహదారి నిర్మించండి మహాప్రభో....!

అధికారులకు జెడ్.బెన్నవరం గ్రామస్థుల మొర

రావికమతం: నిధులు మంజూరై మూడేళ్ల గడిచినా తమ గ్రామం రహదారి నిర్మాణానికి నోచుకోలేదని, దీన్ని తక్షణమే నిర్మించాలని అధికారుల వద్ద మండలంలోని జెడ్.బెన్నవరం గ్రామస్థులు మొరపెట్టుకున్నారు. మన గ్రామం-మన విశాఖ కార్యక్రమాన్ని గురువారం జెడ్.బెన్నవరం గ్రామంలో సర్పంచ్ కర్రి మణమ్మ అధ్యక్షతన నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి శివరాంప్రసాద్ తోపాటు మండల అధికారులు గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు తమ గ్రామానికి దొండపూడి నుంచి రెండున్నర కిలోమీటర్ల మేర మట్టి రోడ్డును తారురోడ్డుగా అభివృద్ధి పరిచేందుకు 2015లో రూ.కోటి 95 లక్షలు మంజూరయ్యాయన్నారు. ఈ పనులకు అనుమతులు పొందిన కాంట్రాక్టర్ అప్పట్లో పనులు ప్రారంభించి మలివిడత పనులు చేపట్టకుండా వదిలేశారన్నారు. నాటి నుంచి నేటి వరకూ రోడ్డు నిర్మాణ పనులు చేయకపోవడంతో మంజూరైన నిధులు వెనక్కి మళ్లిపోయాయని గ్రామానికి ఆర్.ఈశ్వరరావు, శివలెంక భీమరాజు, వేగిన అప్పారావు, నెల్లూరి అప్పారావు తదితరులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దీంతో రహదారి సౌకర్యం లేక గ్రామంలో ఎవరికి ఆరోగ్యం బాగోక పోయినా వైద్యానికి వెళ్లే సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. గ్రామంలో రక్షిత నీటి పథకానికి విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం వల్ల కుళాయిల నుంచి నీరు రాక తాగునీటికి ఇబ్బంది పడుతున్నామని, ఈ దృష్ట్యా గ్రామంలో రెండు తాగునీటి బోర్లు నిర్మించాలని, ఇంటింటికీ కుళాయిలు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి శివరాంప్రసాద్ మాట్లాడుతూ, గ్రామంలో నూరుశాతం వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుంటేనే ఈ గ్రామ సమస్య పరిష్కారంపై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామన్నారు. ఆరుబయట మల విసర్జనకు గ్రామస్థులు స్వస్తిపలకాలని, ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డు నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని సూచించారు.

రోడ్డు పనుల పునరుద్ధరణ విషయమై జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో పాఠశాల, రేషన్‌డిపో, అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్రి అర్జున, ఎంపీడీవో జయప్రకాశరావు, తహసీల్దార్ సిద్దయ్య, ఈవోపీఆర్డీ మహేష్, హౌసింగ్ ఏఈ ఎర్రాపాత్రుడు, మండల ఇంజినీరింగ్ అధికారి సుమతి తదితరులు పాల్గొన్నారు.



ప్రత్యేక అధికారికి వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్థులు



సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేక అధికారి శివరాంప్రసాద్

ఎల్‌బీపీ అగ్రహారం భూముల పరిశీలన

బుచ్చెయ్యపేట : మండలంలోని లింగభూపాలపుర అగ్రహారం రెవెన్యూ పరిధిలో గల భూములను స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ బీవీ రమణ గురువారం పరిశీలించారు. 1970లో ఈ గ్రామంలో సెటిల్‌మెంట్ ఫర్ అడంగల్‌లో లేని సర్వే నంబరు 109ను సృష్టించి చేపట్టిన భూక్రయ, విక్రయాల్లో రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది పాత్రపై విచారణ చేపట్టి నివేదిక అందజేయాలని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌ను ఆదేశించిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆయన గత వారంలో తొలి విడతగా తహసీల్దార్ కార్యాలయంలో 109 సర్వేనెంబరుకి సంబంధించిన ఎస్ఎంబీ టెన్ వన్ అండగల్ రికార్డులను పరిశీలించారు. రెండో విడతగా గురువారం క్షేత్రస్థాయిలో భూములను పరిశీలించారు. ఎస్ఎంబీలో ఉన్న సర్వే నంబర్లు 106, 107, 108 భూములను పరిశీలించారు. రికార్డుల్లో తప్పుడుగా పేర్కొన్న సర్వే నంబరు 109 భూములుగా పేర్కొంటున్న భూముల లోపూడి రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములుగా గుర్తించారు. ఎల్‌బీపీ అగ్రహారంలో ఆఖరి సర్వే నంబరు 108గా తహసీల్దార్ శివ తెలిపారు. దీంతో 106, 107, 108 సర్వే నంబర్లలో గల భూముల విస్తీర్ణం, వాటి సరిహద్దులను రెవెన్యూ రికార్డులతో సరి చూశారు. ఈ భూముల సాగుదారులు, పట్టాదారుల వివరాల గురించి శివను అడిగి తెలుసుకున్నారు. నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పిస్తానని చెప్పారు. ఆయన వెంట సర్పంచ్ తమరాన దాసు, వీఆర్వో మురళీ తదితరులు పాల్గొన్నారు.



ఎల్‌బీపీ అగ్రహారంలో సరిహద్దు భూములను పరిశీలిస్తున్న ఎస్డీసీ రమణ

సబ్సిడీ ట్రాక్టర్ల కోసం దరఖాస్తు చేసుకోవాలి

బుచ్చెయ్యపేట : సబ్సిడీ ట్రాక్టర్ కోసం అర్హత కలిగిన రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఏఓ శైలజ కోరారు. నాలుగు టైర్ల ట్రాకర్ ఐదు రకాల దుక్కు సెట్లతో అయితే రూ.2.5 లక్షలు, దుక్కుల సెట్లు లేకుండా అయితే రూ.2 లక్షలు, రెండు టైర్ల ట్రాక్టర్ దుక్కు సెట్లతో అయితే రూ.2 లక్షలు, సెట్లు లేకుండా అయితే రూ.1.5 లక్షలు సబ్సిడీ ఉంటుందన్నారు. దరఖాస్తుల కోసం తమ కార్యాలయంలో సంప్రదించాలని ఆమె కోరారు.

ఉనికిని కాపాడుకోవడానికే కొణతాల ఉద్యమం

టీడీపీ నేతల విమర్శ

బుచ్చెయ్యపేట : రాజకీయంగా తన ఉనికిని కాపాడుకోవడానికే మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ఉద్యమాలు చేపడుతున్నారని జడ్పీటీసీ మాజీ సభ్యుడు, టీడీపీ మండల అధ్యక్షుడు గోకివాడ కోటేశ్వరరావు, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, మాజీ ఎంపీపీ ఎంపీటీ సత్యనారాయణ, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి గొలగాని రాజారావు, డీసీసీబీ డైరెక్టర్ కోరుకొండ రవి, గోవాడ షుగర్స్ ఫ్యాక్టరీ డైరెక్టర్ దొంకిన అప్పలనాయుడు, మండల సర్పంచ్‌ల ఫోరం సంఘాధ్యక్షుడు తమరాన దాసు, చోడవరం నియోజకవర్గం టీడీపీ సమన్వయకర్త వియ్యపు అప్పారావు తదితరులు విమర్శించారు. గురువారం ఇక్కడి విలేఖరులతో మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాల ప్రజల తాగు, సాగునీటి అవసరాలను తీర్చడం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.2200 కోట్లతో సుజల స్రవంతి ప్రాజెక్టును మంజూరు చేశారన్నారు. ఈ మేరకు పోలవరం ప్రాజెక్టు అధికారులు, ఇరిగేషన్ అధికారులు సర్వే పనులు చేపట్టారన్నారు. ఈ సమయంలో సుజల స్రవంతి సాధన పోరాట సమితి పేరుతో కొణతాల రామకృష్ణ లక్ష పోస్టుకార్డుల ఉద్యమం చేపట్టడం వెనుక ఉన్న అంతర్యాయం ఏమిటని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైవాడ నీరు రైతులకే అని నినదించిన రామకృష్ణ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత రైవాడ నీటిని రైతులకు ఎందుకు అంకితం చేయలేకపోయారని ప్రశ్నించారు.

రక్తదాన శిబిరం విజయవంతానికి ర్యాలీ

బుచ్చెయ్యపేట : రక్తదానం అత్యవసర పరిస్థితుల్లో మరొకరికి ప్రాణం నిలుబెడుతుందని ఎస్ఐ కృష్ణారావు తెలిపారు. ఈ నెల 15న వడ్డాది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అమ్మ హెల్పింగ్ హార్ట్స్ సంస్థ నిర్వహించనున్న రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరుతూ పలువురు యువకులు గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎస్ఐ కృష్ణారావు ప్రారంభించారు.



వడ్డాదిలో జరిగిన ర్యాలీలో పాల్గొన్న ఎస్ఐ కృష్ణారావు

విద్యార్థులకు ఆటల పోటీలు



షటిల్ ఆడుతున్న విద్యార్థులు

బుచ్చెయ్యపేట : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని పలు ఉన్నత పాఠశాలల విద్యార్థులకు గురువారం ఆటల పోటీలు నిర్వహించారు. వడ్డాది, దిబ్బిడి, విజయరామరాజుపేట, రాజాం, పెదమదీనా, గున్నెంపూడి, తురకలపూడి, సీతయ్యపేట, బుచ్చెయ్యపేట, వడ్డాది కస్తూర్బా పాఠశాలల్లో జరుగుతున్న ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొంటున్నారు.

ఎంపీడీవోల ఫోన్ నంబర్లు

నర్సీపట్నం	9849900151
గొలుగొండ	9000013921
నాతవరం	9000013925
మాకవరపాలెం	9000013920

శ్రీకన్య - ఫిదా
కన్య - దర్శకుడు
కన్యమినీ - వశం
సాయిశ్రీకన్య - ఇదేమి! దెయ్యం
రాజుమూవీమ్యాక్స్ - నక్షత్రం
బంగార్రాజు - గౌతమ్‌నందా

మంత్రి అయ్యన్న చేతుల మీదుగా ఇళ్ల పట్టాల పంపిణీ

ఆర్డీవో సూర్యారావు



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో సూర్యారావు

నర్సీపట్నం రూరల్:
నర్సీపట్నం నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు మంజూరైన 2,200 ఎన్టీఆర్ గృహాలు మంజూరు పత్రాలను రాష్ట్ర ఆర్అండ్‌బీ మంత్రి అయ్యన్నపాత్రుడు చేతులమీదుగా అందజేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆర్డీవో కె.సూర్యారావు అన్నారు. గురువారం సాయంత్రం నర్సీపట్నం, గొలుగొండ, మాకవరపాలెం, నాతవరం మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, తహసీల్దార్‌లు, ఎంపీడీవోలు, హౌసింగ్ అధికారులతో ఆర్డీవో సమావేశం నిర్వహించారు. నర్సీపట్నం మండలానికి 356, మాకవరపాలెం 556, నాతవరం 739, గొలుగొండ 549 ఎన్టీఆర్ గృహాలు మంజూరయ్యాయన్నారు. దీనికి సంబంధించి ఈనెల 17న నర్సీపట్నం మండల లబ్ధిదారులందరికీ ఏరియా హాస్పటల్‌లోను, 18న మాకవరపాలెం, నాతవరం, గొలుగొండ మండలాలకు ఆయా మండల కేంద్రాలలో మంత్రి అయ్యన్నపాత్రుడు చేతులమీదుగా అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీలు సుకల రమణమ్మ, సుర్ల లక్ష్మీనారాయణతో పాటు హౌసింగ్ డీఈఈ ఎస్‌వీఎస్.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలల సమస్యలపై మంత్రికి వినతి



మంత్రి ఆనంద్‌బాబుకు వినతిపత్రం సమర్పిస్తున్న దళిత నాయకులు

నర్సీపట్నం:
కోనాం గురుకుల పాఠశాలలో చదువుతూ మృతి చెందిన ఊసా నూకరత్నం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖా మంత్రి నక్కా ఆనంద్‌బాబుకు వినతిపత్రం సమర్పించామని దళిత కులాల సంక్షేమ సేవా సంఘం రూరల్ జిల్లా అధ్యక్షుడు గాతాడ సహదేవుడు అన్నారు. బుధవారం విశాఖలోని మంత్రిని కలసి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశామన్నారు. మృతిచెందిన నూకరత్నం కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, మృతికి కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరామన్నారు. తమ సంఘం తరుపున రూ5వేలు కుటుంబానికి అందజేశామన్నారు. అలాగే జిల్లాలోని గురుకుల పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు, పాఠశాల ఎత్తివేత, తదితర అంశాలపై వివరించామన్నారు. ఎస్సీ వసతిగృహాలను మూసివేయడం జరగదని, అవి కొనసాగుతాయని, గురుకుల పాఠశాలల సమస్యలపై చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారన్నారు. మంత్రిని కలిసిన వారిలో సంఘం నాయకులు సీహెచ్ చలపతిరావు, జె.ప్రసాద్, వై.పాపారావు, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ప్రీస్కూళ్ల నిర్వహణ బాగుండాలి

మున్సిపల్ చైర్‌పర్సన్ సీహెచ్ అనిత

నర్సీపట్నం టౌన్:
అంగన్‌వాడీ ప్రీస్కూళ్లలో ఎటువంటి లోపాలు తలెత్తకుండా ఐసీడీఎస్ అధికారులు, అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్వహించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ చింతకాయల అనిత అన్నారు. గురువారం మున్సిపాలిటీ పరిధిలోని బీసీకాలనీ, ఎస్సీకాలనీ, రామారావుపేట, పెదబొడ్డేపల్లి, బలిఘట్టం ప్రాంతాల్లో ఏర్పాటుచేసిన అంగన్‌వాడీ ప్రీస్కూల్స్‌ను వైస్‌చైర్మన్ సన్యాసిపాత్రుడుతో కలసి ఆమె ప్రారంభించారు. అనంతరం చిన్నారులకు నూతనంగా ముద్రించిన అంగన్‌వాడీ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ అనిత మాట్లాడుతూ, కార్పొరేట్ పాఠశాలల్లో మాదిరిగా అంగన్‌వాడీ ప్రీస్కూల్స్‌లో నర్సరీ, ఎల్‌కేజీ, యుకేజీ విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. జిల్లాలో ఎక్కడా లేనంత విధంగా మున్సిపాలిటీలో ఆరు అంగన్‌వాడీ ప్రీస్కూల్స్ ఏర్పాటుకావడం అభినందనీయమన్నారు. వైస్‌చైర్మన్ సన్యాసిపాత్రుడు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రీస్కూల్స్ నిర్వహణ కోసం ప్రభుత్వం నిధులు వెచ్చింటే అంగన్‌వాడీ కార్యకర్తలు విలీనం తగదంటూ ఆందోళనలు చేయడం తగదన్నారు. అనంతరం మూడో వార్డు ప్రీస్కూల్‌కి ఆవార్డు కౌన్సిలర్ మామిడి అరుణకుమారి కొనుగోలు చేసిన టీవీను ఐసీడీఎస్ అధికారులకు చైర్‌పర్సన్ చేతుల మీదుగా అందజేశారు. ఈకార్యక్రమంలో కౌన్సిలర్లు రావాడనాయుడు, రుత్తలకృష్ణ, అరుణకుమారి, ఆడారి రమణమ్మ, కో-ఆప్షన్‌మెంబర్ దాడి బుజ్జి, టీడీపీ నాయకులు మాకిరెడ్డి అప్పారావు, లాలం మురళి, నీటికొండ గోవింద్, మళ్ల గణేష్, ఒమ్మి నూకరాజు మామిడి శ్రీను, సీడీపీవో ఎం.శ్రీకళ, ఏసీడీపీవో జీవీ రమణి, సెక్టార్ సూపర్‌వైజర్లు విజయ, టి.జగదీశ్వరి, విజయలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



బీసీ కాలనీలో అంగన్‌వాడీ ప్రీస్కూల్‌ను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత, వైస్‌చైర్మన్ సన్యాసిపాత్రుడు



రామారావుపేట ప్రీస్కూల్‌లో పుస్తకాలను ఆవిష్కరిస్తున్న దృశ్యం

పథకాలు సద్వినియోగం చేసుకోవాలి: ఎంపీపీ రమణమ్మ



నర్సీపట్నం: మాట్లాడుతున్న ఎంపీపీ రమణమ్మ



కేడీపేట: మాట్లాడుతున్న ఎంపీడీవో సువర్ణ రాజు



నాతవరం: మాట్లాడుతున్న డీపీవో కృష్ణకుమారి

నర్సీపట్నం రూరల్:
ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ సుకల రమణమ్మ కోరారు. గురువారం అమలాపురం శివారు కొత్తఉప్పరగూడెంలో నిర్వహించిన మన గ్రామం-మన విశాఖలో ఆమె మాట్లాడారు. ప్రజల విజ్ఞప్తి మేరకు మంత్రి అయ్యన్నపాత్రుడు మెట్టపాలెం మీదుగా తుని రోడ్డును కలుపుతూ రహదారి నిర్మాణానికి రూ.40లక్షల మంజూరు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లాలం శ్రీరామ్మూర్తి, ఎంపీడీవో రమణబాబు, ఈవోపీఆర్డీ ప్రేమలీల, ఏపీవో సూర్యమణి, ఏపీఎం సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాదేవిపేటలో..
గ్రామాల్లో సమస్యలను సత్వరం పరిష్కరించేందుకే మనం గ్రామం-మన విశాఖ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు గొలుగొండ ఎంపీడీవో సువర్ణరాజు అన్నారు. గురువారం చోద్యంలో నిర్వహించిన మన గ్రామం-మన విశాఖ కార్యక్రమంలో అంగన్‌వాడీ, ప్రభుత్వ పాఠశాలలు, రేషన్ డీపోలను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గ్రామసభలో పలు వినతులను ఎంపీడీవో స్వీకరించారు. ఈ సమస్యలను పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అంబేడ్కర్, సర్పంచ్ కోప్పోజు లక్ష్మి, ఎంపీటీసీ సభ్యులు నాతిరెడ్డి అప్పలనాయుడు, వైస్‌సర్పంచ్ ఆదపురెడ్డి ప్రభాకర్, గ్రామస్థులు పాల్గొన్నారు.

నాతవరంలో..
గునుపూడి పశువైద్య కేంద్రంలో వైద్యాధికారిని నియమించాలని ఎంపీటీసీ మాజీ సభ్యుడు వేముల సూరిబాబు, వైసీపీ నాయకుడు చిన పరదేశి జిల్లా పంచాయతీ అధికారి వి.కృష్ణకుమారిని కోరారు. గురువారం గునుపూడిలో మన ఊరు-మనవిశాఖ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎనిమిది నెలలుగా పశువులకు వైద్యసేవలు అందడం లేదన్నారు. ఈ సమస్యలపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్టు డీపీవో కృష్ణకుమారి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరేశ్వరరావు, తహసీల్దార్ కనకారావు పాల్గొన్నారు.

విద్యా సంస్థల బంద్ ప్రశాంతం

నర్సీపట్నం టౌన్:
పలు విద్యాసంస్థల్లో సమస్యలు పరిష్కారం కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ, ఏఎస్ఎఫ్ఐ చేపట్టిన పాఠశాలలు, కళాశాలల బంద్ నర్సీపట్నంలో గురువారం ప్రశాంతంగా జరిగింది. పలు ప్రైవేటు పాఠశాలలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి విద్యార్థులు మినహా మిగిలిన విద్యార్థులంతా బంద్‌లో పాల్గొన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు విద్యార్థులు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు జి.ఫణీంద్ర కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యాసంస్థలలో ఉపాధ్యాయ, అధ్యాపకుల సరిపడా నియమించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు ఎ.రాజ్‌కుమార్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎల్.గణేష్, సాయి, రమణ, ఉపేంద్ర, రాజుబాబు, లోవరాజు, తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలు హామీలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

నర్సీపట్నం రూరల్:
వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించిన నవరత్నాలు హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నర్సీపట్నం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త పెట్ల ఉమాశంకర్‌గణేష్ కోరారు. గురువారం శారదానగర్‌లో పార్టీ బూత్ కమిటీ కన్వీనర్లతో సమావేశమయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో కన్వీనర్లంతా ఓటర్ల నమోదులో చురుగ్గా పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు కె.రామకృష్ణ, కౌన్సిలర్‌లు బి.సుబ్బలక్ష్మి, వి.శ్రీనివాస్, టి.అప్పలనాయుడు, పాల్గొన్నారు.

ఉపాధ్యాయ ఉద్యమాల సారథి యూటీఎఫ్

నర్సీపట్నం:
ఉపాధ్యాయ ఉద్యమాల సారథి యూటీఎఫ్ మాత్రమేనని ఆ సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు దాసరి నాగేశ్వరరావు అన్నారు. ఈనెల 10న సంఘం ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం విలేకరులతో మాట్లాడారు. ఉపాధ్యాయ ఉద్యమాలలో యూటీఎఫ్ 43 వసంతాలను దిగ్విజయంగా పూర్తిచేసుకుందన్నారు. 1974లో పదివేల మంది సభ్యులతో సంఘం ప్రారంభమైందన్నారు. ప్రస్తుతం లక్ష మంది సభ్యులతో ఉందన్నారు. మెరుగైన పీఆర్‌సీలను, అప్రెంటీస్ రద్దు, నోషనల్ ఇంక్రిమెంట్లు సాధనలో సంఘం కీలకపాత్ర పోషించిందన్నారు.

కుల రహిత సమాజ స్థాపనకు కృషిచేయాలి

నర్సీపట్నం టౌన్:
కులరహిత సమాజ స్థాపనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని నడుంబిగించాలని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) జిల్లా కో-కన్వీనర్ ఎ.సతీష్ అన్నారు. గురువారం స్థానిక ఆర్‌టీసీ కాంప్లెక్స్ ఆవరణలో వంద మంది కళాకారులచే నృత్య ప్రదర్శన ద్వారా కుల నిర్మూలనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులాల పేరుతో దేశంలో మానవతా విలువలు, కుటుంబ విలువలు నాశనమౌతున్నాయన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ టౌన్ కార్యదర్శి సాయి, శ్రావణి, వెంకటేష్, ప్రసాద్, తలుపులయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు చంద్రన్న బీమా చెక్కులు పంపిణీ

నక్కపల్లి : నక్కపల్లి మండలంలోని పలు గ్రామాల్లోని బాధిత కుటుంబాలకు మంజూరైన చంద్రన్న బీమా చెక్కులను శుక్రవారం పంపిణీ చేస్తామని ఐకేపీ ఏపీఎం శివప్రసాద్ చెప్పారు. గురువారం ఆయన విలేఖర్లతో మాట్లాడారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత చెక్కులను పంపిణీ చేస్తారని చెప్పారు.

సినిమా గైడ్

గౌతమ్ : లై
సూర్యమహల్ : జయ జానకి నాయక
సాయిమహల్ : నేనే రాజు నేనే మంత్రి
లక్ష్మీ (ఏసీ) : ఫిదా

రాజవరంలో కొత్త డీలర్‌ను నియమించాలి


ఆర్డీఓతో మాట్లాడుతున్న గ్రామస్థులు

పాయకరావుపేట : మండలంలోని రాజవరం గ్రామంలో కొత్త రేషన్ డీలర్‌ను నియమించాలని నర్సీపట్నం ఆర్‌డీఓ కె.సూర్యారావుకు ఆ గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు. గురువారం పాయకరావుపేట వచ్చిన నర్సీపట్నం ఆర్డీఓను రాజవరం గ్రామస్థులు కలిశారు. రాజవరం రేషన్ డీలర్ ఎ.నాగేశ్వరరావును తొలగించి కొత్త వారిని నియమించేంతవరకు రేషన్ తీసుకునే పరిస్థితి లేదని గ్రామస్థులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రాజవరం రేషన్ డీలర్‌ను నియమించాలని కోరారు. దీనిపై ఆర్డీఓ సూర్యారావు మాట్లాడుతూ ప్రస్తుత రేషన్ డీలర్ ఎ.నాగేశ్వరరావు కోర్టును ఆశ్రయించినందున కొత్తవారిని నియమించే అవకాశం లేదన్నారు. వివాదం పరిష్కారమయ్యేంతవరకు కేశవరం రేషన్ డిపో నుంచి సరుకులు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యజ్జల సత్యనారాయణ, కాకాడ కృష్ణ, చోడిపల్లి జగన్నాథం, ఏడిద రమణ, సీహెచ్.లోవరాజు, కె.నాగేశ్వరరావు, జి.గోవిందు పాల్గొన్నారు.

మృతి చెందిన విద్యార్థిని కుటుంబానికి న్యాయం చేయాలి

పాయకరావుపేట : కోనాం గురుకుల పాఠశాలలో ఇటీవల మృతిచెందిన విద్యార్థిని ఊసా నూకరత్నం కుటుంబానికి న్యాయం చేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్క ఆనంద్‌బాబుకు దళిత కులాల సంక్షేమ సేవా సంఘం గౌరవాధ్యక్షుడు జల్లూరి ప్రసాదరావు కోరారు. బుధవారం విశాఖ వచ్చిన మంత్రికి వినతి పత్రం ఇచ్చామన్నారు. విద్యార్థిని మృతికి కారకులైన గురుకుల పాఠశాల సిబ్బందిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు. మృతిచెందిన విద్యార్థిని నూకరత్నం కుటుంబానికి దళిత కులాల సంక్షేమ సేవా సంఘం తరపున రూ.5,000లు ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. మంత్రిని కలిసిన వారిలో సంఘం జిల్లా అధ్యక్షుడు పతివాడ రాంబాబు, మాటూరు చిన్నారావు, గాతాడ సహదేవుడు ఉన్నారని తెలిపారు.

గ్రంథాలయ సంస్థకు జీవీఎంసీ రూ.50 కోట్లు బకాయి

జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఉదయ్‌కుమార్


రికార్డులు పరిశీలిస్తున్న కార్యదర్శి

కోటవురట్ల: జిల్లా గ్రంథాలయ సంస్థకు జీవీఎంసీ రూ.50 కోట్లు బకాయి పడిందని కార్యదర్శి ఉదయ్‌కుమార్ తెలిపారు. గురువారం స్థానిక శాఖా గ్రంథాలయాన్ని ఆయన పరిశీలించారు. జీవీఎంసీ పరిధిలో ప్రతి నెలా రూ.20 లక్షలు వసూళ్లు అవుతాయని అన్నారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ నియమించకపోవడం వల్ల అనేక పనులు పెండింగ్‌లో ఉండిపోయాయని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా 66 పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. గ్రంథాలయాధికారులు సమయపాలన పాటించకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రంథాలయ పరిస్థితి గురించి గ్రంథాలయాధికారి రాజుబాబుతో చర్చించారు. అనంతరం రికార్డులు పరిశీలించారు.

రోగులకు రొట్టెలు, పాలు పంపిణీ

పాయకరావుపేట : పాయకరావుపేట నియోజకవర్గంలో వైఎస్ఆర్ సీపీ బలోపేతంగా ఉందని పట్టణ వైసీపీ అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా అన్నారు. గురువారం వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొల్ల బాబూరావు పుట్టినరోజు పురస్కరించుకుని దగ్గుపల్లి సాయిబాబా, లంక సూరిబాబు తదితరులు రోగులకు పాలు, రొట్టె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో పార్టీ విజయం సాధిస్తుందని చెప్పారు.

ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బంగారమ్మపేట బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం


నగదు అందజేస్తున్న దృశ్యం

పాయకరావుపేట : బంగారమ్మపేటలో ఒక మత్స్యకారుడి హత్యకేసులో యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్న అదే గ్రామానికి చెందిన మత్స్యకారుల కుటుంబాలకు వెంకటనగరం గ్రామస్థులు గురువారం తమ వంతు ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చోడిపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ జైలు శిక్ష అనుభవిస్తున్న బంగారమ్మపేట మత్స్యకారుల కుటుంబాలను ఆదుకోవాలన్న ఉద్దేశంతో వెంకటనగరం గ్రామస్థులు రూ.50 వేల సాయం అందజేశారని ఆయన తెలిపారు.

విద్యార్థులకు బూట్లు పంపిణీ

ఎస్.రాయవరం(నక్కపల్లి) : ఎస్.రాయవరం మండలంలోని గోకులపాడు మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు. జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ప్రతినిధి వెంకటరమణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోని నాలుగు వేల మంది విద్యార్థులకు ఈ ఏడాది బూట్లు పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు యశోద లక్ష్మి, గ్రామ పెద్దలు ఎం.బాబూజీ, అద్దేపల్లి కృష్ణకుమారి, టీచర్ లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

7680 మంది పిల్లలకు టీకాలు

కోటవురట్ల: మీజిల్-రూబెల్లా వ్యాధులు రాకుండా మండలంలో ముందు జాగ్రత్తగా 7680 మందికి టీకాలు వేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని కె.వెంకటాపురం పీహెచ్‌సీ, ఎంపీహెచ్‌వో బి.జె.వి.ప్రసాద్ తెలిపారు. గురువారం స్థానిక కేజీబీవీ, ప్రైవేట్ పాఠశాలవిద్యార్థుకు, అలాగే లింగాపురం, బీకేపల్లిగ్రామాల్లో చిన్నారుకు ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీజిల్స్, (తట్టు) రూబెల్లా అనేది ప్రాణాంతకమైన వ్యాధి అన్నారు. పిల్లలందరకూ టీకాలు వేయించాలని ఆయా తల్లిదండ్రులను కోరారు. ఈకార్యక్రమంలో హెల్త్‌అసిస్టెంట్ రాంబాబు, బి. గోపీ, ఏఎన్ఎం కమల నెహ్రూ వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

బాతుల సందడి!



పాయకరావుపేట : పాయకరావుపేట మండలంలోని పంట పొలాల్లో బాతుల హడావుడి చూపరులను ఆకట్టుకుంటున్నాయి. ఏటా ఖరీఫ్ సీజన్‌లో బాతులను పెంపకందారులు తీసుకొచ్చి పొలాల్లో మేతకు విడిచిపెడుతుంటారు. బాతులు మేతకు దిగిన పొలాల్లో వేసిన పంటలకు చీడపీడలు సోకవని రైతులు చెబుతున్నారు. మడిలో ఉన్న పురుగు గుడ్లను, పురుగులను బాతులు తింటుంటాయి. దీనివల్ల వ్యవసాయాన్ని నాశనం చేసే పురుగుల గుడ్లను బాతులు తినడం వల్ల చీడపీడలు సోకే అవకాశం ఉండదని రైతులు తెలిపారు. దమ్ము మడిలో బాతులు నడవడం వల్ల భూమి గుల్లబారడంతో నాట్లు వేయడం సులువుగా ఉంటుంది. తూర్పుగోదావరి జిల్లాలోని మేడపాడు, వేట్లపాలెం, పెద్దాడ తదితర గ్రామాల్లో సుమారు 500 కుటుంబాలు వంశపారంపర్యంగా బాతులను పెంచుతూ జీవనం సాగిస్తున్నాయని పెంపకందారుడు ఆడపా రమణ తెలిపారు. ఖరీఫ్‌లో నెల్లూరు నుంచి శ్రీకాకుళం జిల్లా వరకు ఉన్న పొలాల్లో వీటిని విడిచిపెడుతుంటారు. కొందరు రైతులు తమ పొలాల్లో విడిచి పెట్టాలని కోరుతుంటారు. ఖరీఫ్‌లో ఈ బాతులను వివిధ ప్రాంతాలకు తీసుకు వెళ్లడంతో దాణా ఖర్చు మిగులుతుందన్నారు.

ఉపాధి కల్పనకు బ్యాంకర్లు సహకరించాలి

ఎంపీపీ వినోద్‌రాజు


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ

ఎస్.రాయవరం(నక్కపల్లి) : ఎస్సీ, బీసీ, కాపు కార్పొరేషన్ ద్వారా పేదలకు రుణాలిచ్చి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమానికి బ్యాంకర్లు సహకరించాలని ఎంపీపీ ఏజర్ల వినోద్‌రాజు కోరారు. గురువారం ఎస్.రాయవరంలో మండలంలోని బ్యాంకర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఇప్పటి వరకూ ఏ బ్యాంకు పరిధిలో ఎంత మందికి రుణాలిచ్చారనే దానిపై చర్చించారు. గ్రామాల్లో రుణాల కోసం ఎంపికైన లబ్ధిదారులకు ఇబ్బందులు పెట్టకుండా రుణాలిచ్చి ఆదుకోవాలని కోరారు. బ్యాంకుల సహకరించినప్పుడే ప్రభుత్వ పథకాలు విజయవంతమవుతాయని చెప్పారు. గత ఏడాది మాదిరిగా రుణాల మంజూరులో వివాదాలు లేకుండా ఏ బ్యాంకుల పరిధిలో ఏ గ్రామాలున్నాయో అక్కడ వారికే రుణాలివ్వాలని సూచించారు. ఎటువంటి అవతవకలు లేకుండా అర్హత వున్నవారికే రుణాలివ్వాలని కోరారు. ఇందులో ఎంపీడీవో డీడీ స్వరూపారాణి, ఈవోఆర్‌డీ కొండలరావు, ఎస్‌బీఐ మేనేజర్ అన్నాజీ తదితరులు పాల్గొన్నారు.

'టీడీపీ బలోపేతానికి కృషి చేయాలి'

ఎస్.రాయవరం(నక్కపల్లి) : గ్రామీణ ప్రాంతాల్లో టీడీపీ బలోపేతానికి కృషి చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు నల్లపురాజు వెంకట్రాజు అన్నారు. గురువారం ఎస్.రాయవరం, బంగారమ్మపాలెం గ్రామాల్లో టీడీపీ గ్రామ కమిటీల సమావేశాలు జరిగాయి. బంగారమ్మపాలెం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు నల్లపురాజు వెంకట్రాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల నాటికి గ్రామ స్థాయిలో పార్టీని మరింత పటిష్టపరుస్తామని చెప్పారు. కార్యక్రమంలో మండల పార్టీ కార్యదర్శి గుర్రం రామకృష్ణ, నాయకులు కారే దుర్గారావు, కె.కొండ, కారే కృష్ణ, దమ్ము అప్పారావు పాల్గొన్నారు. ఎస్.రాయవరంలో పార్టీ సీనియర్ నాయకుడు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామశాఖ సమావేశం జరిగింది.

కొత్త వంతెన నిర్మించాలి


అల్లుమియాపాలెం వద్ద కూలిన వంతెన

కోటవురట్ల: మండలంలోని అల్లుమియాపాలెం గిరిజన గ్రామంలో హుద్‌హుద్ సమయంలో కూలిన వంతెనను పునర్నిర్మించాలని గిరిజనులు కోరుతున్నారు. అల్లుమియాపాలెం గిరిజన గ్రామ సమీపాన పాతపేట-కొత్తపేట గ్రామాలకు మధ్యలో గెడ్డ వంతెన నిర్మించారు. మూడేళ్ల కిందట సంభవించిన హుద్‌హుద్ తుపానుకు కూలిపోయింది. దీంతో రోడ్డు సౌకర్యాన్ని ఆ గ్రామస్థులు కోల్పోయారు. వంతెన నిర్మించాలని కోరినా అధికారులు పట్టించుకోవడం లేదని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

షెడ్డు లేక... పాడవుతున్న సైకిళ్లు


కోటవురట్ల ఉన్నత పాఠశాలలోని ఎండలో ఉన్న సైకిళ్లు

కోటవురట్ల : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైకిల్ షెడ్డు నిర్మించాలని విద్యార్థులు కోరుతున్నారు. ఈ పాఠశాలలో 521 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రతి రోజూ సుదూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు సైకిళ్ల తీసుకొస్తున్నారు. ఎండకు ఎండి, వర్షానికి తడవడంతో సైకిళ్లు పాడవుతున్నాయని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా సైకిళ్లు పంక్చర్లు అవుతున్నాయని అన్నారు. సైకిల్ షెడ్డు నిర్మించాలని టి.జగ్గపేట, లింగాపురం, తంగేడు, గొట్టివాడ, రాజుపేట, కైలాసపట్నం, గవరపేట, జానకిరామపురం గ్రామాలకు చెందిన విద్యార్థులు కోరుతున్నారు.

ఆంధ్రజ్యోతి
4
ఎలమంచిలి
విశాఖపట్నం। శుక్రవారం, 11 ఆగస్టు 2017
ఎలమంచిలి। అచ్యుతాపురం। మునగపాక। రాంబిల్లి

సినిమా గైడ్

సీతాచిత్రమందిర్ - దండుపాళ్యం-2
తులసీ చిత్రమందిర్ - నిన్నుకోరి
పరమేశ్వరి - పటేల్...సార్



ర్యాలీ చేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

కొక్కిరాపల్లిలో స్వచ్ఛ పక్షోత్సవాలు

ఎలమంచిలి : మున్సిపాలిటీలోని కొక్కిరాపల్లి వార్డులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గురువారం స్వచ్ఛ పక్షోత్సవాల్లో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు గ్రామస్తులకు వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సీనియర్ ప్రోగ్రామ్ అధికారి ఏపీ జగన్నాథం, పాఠశాల హెచ్ఎం బొడ్డేడ సత్యనారాయణ, శేషు, పాల్గొన్నారు.

ప్రశాంతంగా విద్యా సంస్థల బంద్

ఎలమంచిలి : పట్టణంలో గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన విద్యా సంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది. అన్ని ప్రైవేటు, ప్రభుత్వ విద్యా సంస్థలు మూతపడ్డాయి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నేత శివాజీ మాట్లాడుతూ విద్యా సంస్థల బంద్ విజయవంతమైందన్నారు. ప్రభుత్వం విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, వసతిగృహాల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

రైతులకు ఈ-పాసు పుస్తకాలు

అనకాపల్లి ఆర్‌డీఓ సూర్యకళ

మునగపాక : మీ-సేవా కేంద్రానికి వెళ్లి వేలిముద్ర వేస్తే అరగంటలోపే రైతులకు ఈ-పాసు పుస్తకం అందజేస్తారని అనకాపల్లి ఆర్డీవో ఎంవీ సూర్యకళ అన్నారు. గురువారం ఆమె తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ రైతులు తమ వివరాలతో వచ్చి ఆధార్‌కార్డు, వేలిముద్ర మీ-సేవా కేంద్రంలో వేసిన పావుగంటలో ఈ-పాస్ పుస్తకం అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆన్‌లైన్ రికార్డుల వల్ల దొర్లుతున్న తప్పుల గురించి ప్రస్తావిస్తూ మొదట్లో కొంత మంది దీన్ని దుర్వినియోగం చేయడానికి ప్రయత్నాలు చేశారని, వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బుచ్చెయ్యపేటలోని లేని సర్వే నంబర్ సృష్టించి 109 ఎకరాలు స్వాధీనం చేసుకోవడానికి కొంత మంది కుట్ర పన్నారని,దాన్ని అడ్డుకుంటామని చెప్పారు. రాజుపేటలో ప్రభుత్వ భూమికి కొంతమంది ఈ-పాస్ పుస్తకాలు సృష్టించడం గమనించి ఆ పుస్తకాలు రద్దు చేయడంతో పాటు అందుకు బాధ్యులైన వారిపై కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు. ఔట్ సోర్సింగ్ సిబ్బంది వల్ల కొన్ని రెవెన్యూ సమస్యలు వచ్చాయని వాటిని సరిదిద్దుతున్నామన్నారు. డివిజన్ పరిధిలో ప్రభుత్వ భూమిని, బంజరు భూముల్ని గుర్తించడానికి



తహసీల్దార్ కార్యాలయంలో రికార్డులు పరిశీలిస్తున్న ఆర్డీవో సూర్యకళ

గ్రామస్థాయిలో కమిటీలు నియమించి నివేదికలు తయారు చేసే కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ప్రస్తుతం సిట్ ఫిర్యాదులు పరిష్కరించడంలో ఈ పనుల్లో కొంత జాప్యం జరిగిందన్నారు. డివిజన్ నుంచి సిట్‌కు 355 ఫిర్యాదులు వెళ్లాయని అందులో 163 ఫిర్యాదులకు సంబంధించి విచారణ జరిపి నివేదిక అందజేశామని చెప్పారు. మరో 192 ఫిర్యాదులపై విచారణ జరుగుతుందన్నారు. మునగపాక మండలం నుంచి 28 ఫిర్యాదులు రాగా ఇప్పటివరకు 13 ఫిర్యాదులపై విచారణ జరిగిందన్నారు. మరో 15 ఫిర్యాదులపై విచారణ జరుగుతుందన్నారు. ఆమెతో పాటు తహసీల్దార్ జి.రాంబాబు, డీటీ కుమారస్వామి తదితరులు ఉన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న జేసీ సృజన

సెజ్‌లో భూముల పరిశీలన

రాంబిల్లి : మండలంలోని లాలంకోడూరు, జడ్‌చింతువా, గొరపూడి గ్రామాల్లో సెజ్‌కు మొదటి విడతగా తీసుకున్న కొన్ని బ్లాక్‌ల్లోని ప్రైవేట్ భూములను జేసీ సృజన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఆయా భూములకు సంబంధించిన మ్యాప్‌ను పరిశీలించి అధికారులతో మాట్లాడారు. కాగా భూములకు మార్కెట్ వాల్యూ ప్రతిపాదనలు తనిఖీ చేసేందుకు జేసీ వచ్చినట్టు తహసీల్దార్ ఆదిమహేశ్వరావు తెలిపారు.

450 మందికి వైద్య పరీక్షలు



రోగిని పరీక్షిస్తున్న వైద్యులు

రాంబిల్లి : మండలంలోని పంచదార్లలో గురువారం ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నేత్ర వైద్య శిబిరం జరిగింది. శిబిరంలో వైద్యులు 450 మంది రోగులకు వైద్య పరీక్షలు చేశారు. అందులో 12 మందిని శస్త్ర చికిత్సకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వి. దిన్‌బాబు, టీడీపీ మండల శాఖ ఉపాధ్యక్షుడు బద్ది రమణ, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ రజిత, తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీకి సైన్స్, గణితం పుస్తకాలు

రాంబిల్లి : రాంబిల్లి కస్తూర్బా గాంధీ విద్యాలయానికి పలు సబ్జెక్టులకు సంబంధించి లైబ్రరీ కిట్లు అందుబాటులోకి వచ్చాయి. గణితం, భౌతిక, రసాయన, జీవశాస్త్రానికి సంబంధించిన పుస్తకాలతో పాటు దృశ్య శ్రవణానికి అవసరమైన సీడీలు వచ్చాయని ఎస్‌వో ఉమాదేవి తెలిపారు. వీటి విలువ సుమారు రూ.2 లక్షలు వరకు ఉంటుందన్నారు. వీటి ద్వారా సులభ పద్ధతిలో బాలికలకు విద్యా బోధన చేస్తామని తెలిపారు.

'భోజన'ంలో అమలు కాని మెనూ

ఎలమంచిలి : ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకంలో మెనూ సక్రమంగా అమలు కావడం లేద. పథకంలో భాగంగా వారంలో మూడు రోజులు విద్యార్థులకు గుడ్డు పెట్టాల్సి ఉంది. కానీ చాలా పాఠశాలల్లో ఇది అమలు కావడం లేదు. ప్రతి బుధవారం విద్యార్థులకు సాంబారు అన్నమే పెడుతున్నారు. ఈ విషయమై ఉపాధ్యాయులు, నిర్వాహకులను అడిగితే కాంట్రాక్టరు సరిగ్గా సరఫరా చేయడం లేదని చెబుతున్నారు. కాగా దీనిపై ఎంఈఓ మూర్తిని వివరణ కోరగా గుడ్డు సరఫరా విషయంలో మొదటి వారం కావడంతో సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. గుడ్డులు అందని పాఠశాలలకు పెండింగ్‌లో ఉన్నవి కూడా అందేలా చూస్తామన్నారు.

ఆల్‌బస్ కర్మాగారంలో ప్రమాదం

అచ్యుతాపురం : ప్రత్యేక ఆర్థిక మండలిలోని ఆల్‌బస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కర్మాగారంలో బుధవారం అర్ధరాత్రి దాటిన తరువాత ప్రమాదం జరిగింది. ఇందులో నలుగురికి గాయాలయ్యాయి. బాధితులను కర్మాగారం యాజమాన్యం అచ్యుతాపురంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో చేర్చారు. అందులో మడుతూరుకి చెందిన పందల రమణకు తీవ్ర గాయాలు కావడంతో గాజువాకలోని ఒక ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.



శ్లాబ్ పనులు తరువాత అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలు



మొండి గోడలతో ఉన్న భవనం.

అసంపూర్తి పనులతో అవస్థలు

- దుకాణాల నిర్మాణంలో నిర్లక్ష్యం
- వృథాగా రూ. 7 లక్షల ప్రజా ధనం
- పట్టించుకోని పాలకులు

రాంబిల్లి : అక్షరాలా రూ.7 లక్షలు ప్రజా ధనాన్ని ఖర్చు చేశారు. కానీ అసంపూర్తి పనులతో వదిలేశారు. దీంతో ఆ భవనాలు ఎందుకూ పనికిరాకుండా పోతున్నాయి. రాంబిల్లిలో మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో రూ.15 లక్షలతో ఎంపీడీవో కార్యాలయం పక్కనే ఉన్న చెరువు గట్టుపై దుకాణాల సముదాయం పనులు చేపట్టారు. రెండు భవనాలుగా విభజించి ఈ పనులు చేపట్టారు. ఒక భవనానికి శ్లాబ్ వేయగా మరో భవనానికి గోడలు నిర్మించి వదిలేశారు. ఈ పనులు రూ.7 లక్షలు మంజూరయ్యాయి. మిగిలిన నిధులు మంజూరు కాకపోవడంతో కాంట్రాక్టర్ పనులను సగంలో నిలిపివేశారు. ఐదేళ్లుగా ఈ పనులు నిలిచిపోయాయి. నిర్మాణాలు పూర్తయితే ప్రజలకు, దుకాణాలు నిర్వహించే వ్యాపారులకు మేలు జరుగుతుంది. కానీ భవనాలు అసంపూర్తిగా ఉండడంతో పాటు ఎవరూ పట్టించుకోకపోవడంతో స్థానికులు కొందరు వీటిని ఆక్రమించుకొని వారి సొంత అవసరాలకు వినియోగించుకుంటున్నారు. ప్రతి మంగళవారం ఇక్కడ సంత నిర్వహిస్తారు.ఈ దుకాణాలను పూర్తి చేయడంతో పాటు చెరువు గట్టును అభివృద్ధి చేస్తే సంతరోజున దుకాణాలను ఆక్కడ ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. రాంబిల్లిలో దుకానాలు నిర్వహించేందుకు తగినన్ని భవనాలు అందుబాటులో లేవు. దీంతో ఉన్న భవనాలకు గిరాకి ఏర్పడింది. అద్దెలు అమాంత్రంగా పెరిగిపోతున్నాయి. అసంపూర్తిగా ఉన్న ఈ దుకా ణాలను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకువస్తే పంచాయతీకి మంచి ఆదాయం సమకూరుతుంది.కానీఈ దిశగా చర్యలు తీసుకోవడంలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా పాలకులు, అధికారులు దృష్టిసారించి అసంపూర్తిగా ఉన్న దుకాణ సముదాయాలను పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.



ఓ భవనంలో కోళ్లఫారం

ఎన్టీఆర్ వైద్యాలయం ఎదుట సీపీఐ ధర్నా

అనకాపల్లి టౌన్ : ఎన్టీఆర్ వైద్యాలయంలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ నాయకులు గురువారం వైద్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు రోజుకీ రోగుల తాకిడి పెరుగుతున్నందున వైద్యులతో పాటు నర్సింగ్ స్టాఫ్, క్లాస్ 4 సిబ్బందిని వెంటనే నియమించాలని కోరారు. పిల్లల వైద్యులు లేకపోవడం వల్ల గర్భిణులు ప్రసవం అయిన తరువాత పిల్లలకు ఇబ్బందులు తలెత్తితే స్పందించేదెవరని ప్రశ్నించారు. ఖాళీగా ఉన్న సివిల్ సర్జన్ పోస్టులను భర్తీ చేయాలని, రోగులను కేజీహెచ్‌కు తరలించకుండా ఇక్కడే వైద్యం అందించాలని కోరారు. సీపీఐ పట్టణ కార్యదర్శి వైఎన్ భద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో పార్టీ నాయకులు ఆడారి అప్పారావు, కోరుబిల్లి శంకరరావు, రేఖా కళ్యాణం, కోన లక్ష్మణ, పాల్గొన్నారు.

డైట్ విద్యార్థుల స్వచ్ఛభారత్

అనకాపల్లి టౌన్ : డైట్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ ఎస్ విద్యార్థులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి రైల్వేస్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్సులలో పరిశుభ్రతను చేపట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్, తదితరులు పాల్గొన్నారు.

14న శ్రీకృష్ణ వేషధారణ పోటీలు

అనకాపల్లి : పట్టణంలోని శ్రీరామనగర్‌లో ఉన్న మాధవ విద్యా విహార్‌లో ఈ నెల 14న శ్రీకృష్ణ వేషధారణ పోటీలు నిర్వహించనున్నారు. నాలుగు విభాగాలుగా జరగనున్న ఈ పోటీల్లో వేషధారణకు అవసరమైన అలంకరణ సామగ్రి ఎవరికివారే వెంట తెచ్చుకోవాలని నిర్వాహకులు తెలిపారు. వివరాలకు 94941 92085లో సంప్రదించాల్సిందిగా కోరారు.

సినిమా గైడ్

వెంకటేశ్వర- నిన్నుకోరి
శ్రీసత్య - లై
రాజా - జయ జానకి నాయక
షిర్డీసాయి - లై
పర్తిసాయి- ఫిదా
రామచంద్ర : నేనే రాజు నేనే మంత్రి
శ్రీసత్యనారాయణ : జయ జానకి నాయక

ఘనంగా మరిడిమాంబ జాతర

◆ కోట్నివీధి, లక్ష్మీదేవిపేట, గవరపాలెం ఆలయాల్లో విశేష పూజలు ◆ పెద్దసంఖ్యలో భక్తుల పూజలు

అనకాపల్లి టౌన్ : పట్టణంలో గురువారం మరిడి మాంబ అమ్మవారి జాతర ఘనంగా జరిగింది. కోట్ని వీధి, గవరపాలెంలోని నూకాంబిక ఆలయం సమీపం, సతకంపట్టు, లక్ష్మీదేవిపేట ప్రాంతాల్లో అమ్మవారి పండగను ఆనందోత్సాహాల నడుమ జరుపుకున్నారు. వేకువజాము ఐదు గంటలకు ఆలయాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, వైసీపీ జిల్లా కన్వీనర్ గుడివాడ అమర్‌నాథ్, పట్టణ శాఖ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు బుద్ద నాగ జగదీశ్వరరావు, మళ్ల సురేంద్ర, బొలిశెట్టి శ్రీనివాసరావు కొణతాల వెంకటరావు, బీఎస్ఎంకే జోగినాయుడు, డాక్టర్ పీలా శ్రీకాంత్, రూరల్ సీఐ రామచంద్రరావులతో పాటు పెద్ద ససంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోట్నివీధి, లక్ష్మీదేవిపేట, గవరపాలెంలలో రహదారులు విద్యుత్ అలంకరణతో ధగధగలాడాయి. రాత్రికి ఏర్పాటైన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.


అమ్మవారిని దర్శించుకున్న అమర్‌నాథ్


అమ్మవారి దర్శనానికి బారులుతీరిన భక్తులు


పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, టీడీపీ నాయకులకు జ్ఞాపికలు అందించిన దృశ్యం

జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో రుణమేళా



అనకాపల్లి : జీవీ ఎంసీ జోనల్ కార్యాలయంలో గురువారం పలు కార్పొరేషన్లకు సంబంధించి రుణమేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ, బీసీ, కాపు కార్పొరేషన్ అధికారులు, బ్యాంకర్లు ఈ రుణమేళాకు హాజరయ్యారు. జోనల్ కమిషనర్ ఎస్కే సుభానీ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే రుణాలు సద్వినియోగం చేసుకొని ఉపాధి అవకాశాలు మెరుగుపర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ రజనీకుమారి, పలు బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

చైనా వస్తువులకు వ్యతిరేకంగా ఉద్యమం



అనకాపల్లి టౌన్ : చైనా వస్తువులకు వ్యతిరేకంగా రింగురోడ్డులోని డాక్టర్ హిమశేఖర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఉద్యమాన్ని ప్రారంభించారు. ఇందుకు సంబంధించి రూపొందించిన బ్రోచర్‌ను కళాశాల కరస్పాండెంట్ కె.జనార్ధన్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఇంటింటికీ వెళ్లి చైనా వస్తువులను కొనుగోలు చేయడంగానీ, వినియోగించడంగానీ చేయరాదని వివరించారు. ప్రిన్సిపాల్ కె.చిన్నికృష్ణ, కె.రమేష్, ఎంజీ రాజ్‌కుమార్, ధర్మలింగం, జ్యోతికావ్య, ఎం.వంశీసాయికుమార్, కె.ఆకాంక్ష తదితరులు పాల్గొన్నారు.

చేపల లోడు లారీ బోల్తా



కశింకోట రూరల్ : కశింకోట జాతీయ రహదారిపై గల కనకమహాలక్ష్మి ఆలయం వద్ద గురువారం చేపల లోడుతో వెళ్తున్న లారీ అదుపుతప్పి బోల్తాపడింది. తాడేపల్లిగూడెం నుంచి విశాఖపట్నం వెళ్తున్న చేపలలోడుతో వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. అయితే అదృష్టవశాత్తు ఎవరికీ ఎటువంటి ప్రమాదం కాలేదు.

తట్టు, రుబెల్లాను తరిమికొడదాం


వ్యాక్సిన్ వేస్తున్న ఎంపీపీ లక్ష్మి

కశింకోట రూరల్ : రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అహర్నిశలూ కృషి చేస్తున్నారని ఎంపీపీ పంచదార్ల లక్ష్మి తెలిపారు. కశింకోటలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల-2లో విద్యార్థులకు గురువారం తట్టు, రుబెల్లా వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని ప్రారంభిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తట్టు, రుబెల్లా వ్యాధి నివారణకు తొమ్మిది నెలల నుంచి పదిహేనేళ్ల పిల్లల వరకు ఈ వ్యాక్సిన్‌ను వేయించాలని కోరారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ ఇప్పటికే పోలియో, మసూచి వంటి వ్యాధులను తరిమి కొట్టామని, ఈ వ్యాక్సిన్ వేసి తట్టు, రుబెల్లా వ్యాధిని తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తిరుచోళ్ల నాగేశ్వరీ, పంచదార్ల సూరిబాబు, ఎంపీహెచ్‌వో సూరిశెట్టి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలను అన్నిరంగాల్లో తీర్చిదిద్దుతాం

'మన ఊరు- మన విశాఖ' సభల్లో ప్రత్యేకాధికారులు సిరి, శ్రీనుబాబు


మామిడిపాలెం గ్రామసభ నిర్వహిస్తున్న శిరి


పేరంటాలపాలెంలో మాట్లాడుతున్న శ్రీనుబాబు

తుమ్మపాల : ఓడీఎఫ్ గ్రామంగా మామిడిపాలేన్ని తీర్చిదిద్దుతామని మండల ప్రత్యేకాధికారిణి డాక్టర్ సిరి తెలిపారు. మామిడిపాలెం పంచాయతీ కార్యాలయంలో గురువారం జరిగిన మన ఊరు- మన విశాఖలో మాట్లాడారు. గ్రామంలో నూరు శాతం మరుగుదొడ్లు, రహదారుల నిర్మాణం వంటి కార్యక్రమాలు చేపడతామన్నారు. టీడీపీ నాయకుడు కరణం శ్రీనివాసరావు మాట్లాడుతూ భూములను సర్వే చేసి సంబంధిత రైతులకు పాస్ పుస్తకాలను అందజేయలని కోరారు. అనంతరం మండల పరిషత్ పాఠశాలను ప్రత్యేకాధికారిణి సందర్శించారు. తుమ్మపాల నుంచి మామిడిపాలెం వరకు అనధికారికంగా నిర్వహిస్తున్న క్వారీలు, క్రషర్లను నిలుపుదల చేయాలని క్వారీ, క్రషర్స్ బాధితుల సంక్షేమ సంఘం నాయకుడు కరణం అప్పారావు వినతిపత్రం అందజేశారు. ఎంపీడీవో వెంకటరమణ, తహసీల్దార్ సత్యనారాయణ, ఈవోఆర్డీ అప్పలరాజు, ఆర్ఐ అచ్చిబాబు, వీఆర్వో సుమిత్ర, కార్యదర్శి గిరిధర్ పాల్గొన్నారు.

పేరంటాలపాలెంలో...

కశింకోట రూరల్ : పేరంటాలపాలెంలో గురువారం మన గ్రామం- మన విశాఖ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి శ్రీనుబాబు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గ్రామంలోని పాఠశాలను పరిశీలించారు. ఎంపీడీవో సత్యనారాయణ, ఈవోఆర్డీ ధర్మారావు, వ్యవసాయాధికారి హరికృష్ణ, సర్పంచ్ బండారు రామారావు పాల్గొన్నారు.

విద్యా సంస్థల్లో సమస్యలపై నినదించిన విద్యార్థులు

అనకాపల్లి టౌన్ : విద్యార్థుల సమస్యలపై పీడీఎస్‌ఓ గురువారం తలపెట్టిన విద్యా సంస్థల బంద్ ప్రశాంతంగా జరిగింది. పీడీఎస్‌వో జిల్లా ప్రతినిధి శంకర్, ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి జి.సురేష్‌ల ఆధ్వర్యంలో ముందుగానే విద్యా సంస్థలకు బంద్ అంశాన్ని తెలియజేయంతో పలు సంస్థలను స్వచ్ఛందంగానే మూసివేశారు. మరికొన్నింటిని ప్రతినిధులు దగ్గరుండి మూయించివేశారు. ఈ సందర్భంగా పట్టణంలో శంకర్, సురేష్‌ల ఆధ్వర్యంలో విద్యార్థులు ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వ పాఠశాలల మూసివేతను ఆపివేయాలని, మున్సిపల్ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని రద్దు చేయాలని, మూసివేసిన సంక్షేమ హాస్టళ్లను తక్షణం తెరిపించాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు.

జాతీయ రహదారిపై రాస్తారోకో

కొత్తూరు : విద్యారంగంలో సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కొత్తూరు జాతీయ రహదారిపై విద్యార్థులు గురువారం రాస్తారోకో నిర్వహించారు. ఏఎంఏఎల్ కళాశాల నుంచి ఎస్ఎఫ్ఐ, పీడీఎస్‌యూ, పీడీఎస్‌వో, ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీగా బయల్దేరి విద్యా సంస్థల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు నినదించారు.



కొత్తూరు జంక్షన్‌లో విద్యార్థుల రాస్తారోకో

ముగిసిన రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు



అనకాపల్లి టౌన్ : పట్టణంలోని వేల్పుల వీధి రాఘవేంద్రస్వామి ఆలయంలో ఐదురోజులుగా జరుగుతున్న రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఇందులో భాగంగా వేకువజాము నుంచి ఆలయాల్లో విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు బొగ్గారపు కృష్ణాజీ, కార్యదర్శి వాకాడ రమ, కోశాధికారి మళ్ల చంద్రశేఖర్, గుండా రమేష్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

టీడీపీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు

పాడేరు రూరల్: గిరిజన సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని టీడీపీ ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు బొర్రా నాగరాజు అన్నారు. కిండంగి పంచాయతీ వర్తనాపల్లి గ్రామంలో గురువారం పర్యటించి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం అక్కడ నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బడుగు, బలహీన వర్గాలను ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేస్తున్న కృషిని వివరించారు. వర్తనాపల్లి గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు రూ.19 లక్షలను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. అలాగే అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందించేందుకు నాయకులు, జన్మభూమి కమిటీ ప్రతినిధులు కృషి చేస్తున్నారని చెప్పారు. ఈ అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నియోజకవర్గ సమస్యలపై సర్వే చేసి జిల్లా మంత్రులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ, ఏఎంసీ చైర్‌పర్సన్ బొర్రా విజయరాణి, టీడీపీ మండల అధ్యక్షుడు ఉల్లి రామారావు, నాయకులు బి.ఆనందరావు, వి.దేముడు, శ్రీను పాల్గొన్నారు.



వర్తనపల్లి ప్రజలతో మాట్లాడుతున్న బొర్రా నాగరాజు

కొయ్యూరులో కిడ్నాప్, హత్య కలకలం

వివరాల కోసం పోలీసులు, విలేకరులు హైరానా

వదంతులుగా తేలడంతో ఊపిరి పీల్చుకున్న జనం

కొయ్యూరు: మండలంలో కిడ్నాప్, హత్య జరిగాయనే వార్త కలకలం సృష్టించింది. ఈ వార్త దావానంలా వ్యాపించడంతో ప్రజలు తీవ్ర ఆందోళన చెందారు. యు.చీడిపాలెం పంచాయతీ సర్పంచ్ వి.చంద్రకళను కిడ్నాప్ చేశారని, పి.ఎర్రగొండ గ్రామానికి చెందిన పాస్టర్ను కొర్రా సీతయ్యను బుధవారం రాత్రి మావోయిస్టులు కిడ్నాప్ చేశారనే ప్రచారం జరిగింది. దీనికితోడు పాస్టర్ను హత్యం చేశారనే వదంతులు గురువారం ఉదయం దావానంలా వ్యాపించాయి. దీంతో వివరాలు తెలుసుకునేందుకు విలేకరులు, పోలీసులు హైరానా పడ్డారు. అయితే, సర్పంచ్ చంద్రకళ తూర్పుగోదావరి జిల్లా గుర్తేడ సమీపంలోని పాతకోట గ్రామంలో ఉంటున్న తల్లిని చూడడానికి వెళ్లగా, ఆమె భర్త కూడా రెండు రోజుల క్రితమే అక్కడికి చేరుకున్నారు. వారిద్దరి సెల్‌ఫోన్‌లు పనిచేయకపోవడంతో కిడ్నాప్ పుకార్లు చెలరేగాయి. అలాగే ఎర్రగొండ గ్రామానికి చెందిన పాస్టర్ సీతయ్య విషయమై స్పష్టమైన సమాచారం లేక మావోయిస్టులు చంపి ఉంటారనే వదంతులు వ్యాపించాయి. వారంతా క్షేమంగా ఉన్నారని గురువారం సాయంత్రానికి తెలియడంతో అందరూ ఊపిరి తీసుకున్నారు. ఈ విషయమై సీఐ ఉదయ్‌కుమార్‌ను సంప్రదించగా, పుకారు రావడం వాస్తవమేనన్నారు. ఏదేమైనా దీనిపై పూర్తి సమాచారం సేకరిస్తామని స్పష్టం చేశారు

12న పూర్వ విద్యార్థుల సమ్మేళనం

పాడేరు రూరల్: తలారిసింగి గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత పాఠశాలలో ఈ నెల 12న పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరగనుంది. 1994-95 సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న విద్యార్థులు ఈ పాఠశాలలో కలవనున్నారు. ఈ విషయాన్ని పూర్వ విద్యార్థులు పెదకాపు రామారావు, బండంగి కంఠంనాయుడు, కూడా మత్స్యలింగం, బాకూరు వీరమహేష్‌రాజు తెలిపారు. 22 ఏళ్ల తర్వాత అమ్మ ఒడి లాంటి బడిలో కలుసుకోవడానికి ఆత్రుతంగా ఉందని వారు పేర్కొన్నారు. పూర్తి సమాచారం కోసం పూర్వ విద్యార్థులు 9492819896, 9493191078, 9494631219 నంబర్లకు సంప్రదించాలని కోరారు.

చట్టాలు సమర్థంగా అమలు చేయాలి

డీఎస్పీకి మహిళా సమాఖ్య కార్యదర్శి విన్నపం



డీఎస్పీతో మాట్లాడుతున్న మహిళా సమాఖ్య నేతలు

చింతపల్లి: ఏజెన్సీలో మహిళా, గిరిజన చట్టాలను సమర్థవంతంగా అమలు చేయాలని మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.విమల కోరారు. ఈ మేరకు డీఎస్పీ పి.అనిల్‌ను గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. అలాగే గూడెంకొత్తవీధి ఎంపీడీవోపై మహిళలు ఇచ్చిన ఫిర్యాదుల గురించి ఆమె అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేఖర్లతో మాట్లాడుతూ, గిరిజన ప్రాంతాల్లోనూ పట్టణాలు మాదిరిగా మహిళలపై వేధింపులు పెరిగిపోయాయన్నారు. తాజాగా జి.మాడుగుల‌లో ఇద్దరు గిరిజన బాలికలపై జరిగిన అత్యాచార సంఘటనలు పునరావృతం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా వేధింపులు, అట్రాసిటీ కేసులపై అధికార యంత్రాంగం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా గిరిజన సమాఖ్య అధ్యక్షురాలు బిమలమ్మ, ఉపాధ్యక్షులు సుబ్బలక్ష్మి, భవానీ, సీపీఐ జిల్లా సహాయక కార్యదర్శి వెంకట రమణ, మండల కార్యదర్శి పెట్టపోతు రాజు, సీనియర్ నాయకుడు జి.నరసింహారావు, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ఎం.రాజబాబు పాల్గొన్నారు.





అభ్యర్థుల ధ్రువపత్రాలు పరిశీలిస్తున్న నిర్వాహకులు... ఇంటర్వ్యూలకు హాజరైన దరఖాస్తుదారులు

రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు

కొయ్యూరు: రాయితీ రుణాల మంజూరుకు గురువారం అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, బ్యాంకు మేనేజర్లు ఈ ప్రక్రియను చేపట్టారు. ముందుగా అభ్యర్థులకు అవగాహన కల్పించారు. అనంతరం వారి ధ్రువపత్రాలను పరిశీలించారు. అయితే ఎస్సీ కార్పొరేషన్ ద్వారా తొమ్మిది, బీసీలకు 80, కాపు కార్పొరేషన్ ద్వారా 95, వికలాంగులకు తొమ్మిది, మైనార్టీలకు మూడు చొప్పున యూనిట్లు మంజూరు కాగా, ట్రైకార్ లక్ష్యం ఎంత అనేది స్పష్టం కాకపోవడంతో ఎస్టీ అభ్యర్థులు నిరాశ చెందారు. అలాగే బ్యాంకర్లకు కూడా లక్ష్యాలు నిర్దేశించకపోవడంతో లబ్ధిదారుల ఎంపిక విషయమై తర్జనభర్జన పడ్డారు. దీంతో అభ్యర్థుల ధ్రువపత్రాలను పరిశీలించి వెనక్కి పంపేశారు. రెండేళ్లుగా ఇంటర్వ్యూలకు పిలవడం తప్పితే రుణాలు మంజూరు చేయడం లేదని, దీంతో మరలా దరఖాస్తులు చేసుకోవాల్సి వస్తున్నదని అభ్యర్థులు అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జి.సత్యనారాయణ, జడ్పీటీసీ సభ్యుడు శ్రీరామ్మూర్తి, ఎంపీడీవో ఇమ్మానుయేలు, ఈవోపీఆర్డీ వరలక్ష్మి, బ్యాంకర్లు శరత్‌చంద్ర, శివకుమార్, ఎన్.బాబూజీ పాల్గొన్నారు.

అంబులెన్స్ మరమ్మతుతో రోగుల పాట్లు

జి.మాడుగుల: గెమ్మెలి పీహెచ్‌సీ అంబులెన్స్ మరమ్మతు కావడంతో రోగులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పీహెచ్‌సీ పరిధిలోని మారుమూల గ్రామాల ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారు. ఈ క్రమంలో అంబులెన్స్ మరమ్మతు కావడంతో ఆయా ప్రాంతాల గిరిజనులకు అత్యవసర సమయాల్లో ఆస్పత్రికి చేరడానికి నరకం చూస్తున్నారు. అలాగే వారం రోజులుగా ఎంఆర్ టీకాలు వేసేందుకు వైద్య సిబ్బంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు స్పందించి అంబులెన్స్ మరమ్మతు చేపట్టాలని రోగులు, సిబ్బంది కోరుతున్నారు.



మూలకు చేరిన అంబులెన్స్ ఇదే..



మాట్లాడుతున్న గిరిజన ఉద్యోగుల సంఘం నాయకులు

ఉద్యోగుల పోరాటంతోనే గృహ రుణాలు

గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కాంతారావు

పాడేరు రూరల్: గిరిజన ఉద్యోగులకు బ్యాంకుల ద్వారా గృహ రుణాలు మంజూరు పోరాట ఫలితమేనని గిరిజన ఉద్యోగుల సంఘం రూరల్ జిల్లా అధ్యక్షుడు కుడుముల కాంతారావు అన్నారు. గిరిజన భవన్‌లో గురువారం విలేఖరులతో ఆయన మాట్లాడుతూ, ట్రైబుల్ ప్లస్ స్కీంలో గిరిజన ఉద్యోగులకు గృహ రుణాలు మంజూరు చేస్తామని సీఎం ప్రకటించడం ఆనందకరమన్నారు. గిరిజన ఉద్యోగ, ఉపాధ్యాయులుగృహ రుణాలు పొందేందుకు చేసిన పోరాటంలో సంఘీభావం తెలిపిన ఉద్యోగులు, సంఘ సభ్యులకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం ప్రతినిధులు బాలకృష్ణ, జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు రిజర్వేషన్‌పై హర్షం

పాడేరు రూరల్: ప్రతిభ గల క్రీడాకారులకు ఉద్యోగ నియామకాల్లో రెండు శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై గిరిజన క్రీడాకారుల విభాగం నాయకులు ఎస్.రాంబాబు, ఎం.కొండబాబు హర్షం వ్యక్తం చేశారు. గురువారం విలేఖరులతో వారు మాట్లాడుతూ, గిరిజన క్రీడాకారులకు సరైన ప్రోత్సాహం లేక ఎంతో మంది మరుగున పడిపోతున్నారన్నారు. ఈ తరుణంలో ప్రభుత్వం ప్రతిభగల క్రీడాకారులకు రాయితీని వర్తింపజేయడంపై ఆనందదాయమన్నారు. ఐటీడీఏ పరిధిలో ప్రతీ విభాగంలోనూ క్రీడాకారులకు రాయితీ కల్పించాలని కోరారు. ఐటీడీఏ ఏర్పడిన నాటి నుంచి గిరిజన క్రీడాకారులకు ఎటువంటి ఉద్యోగ నియామకాల్లో అవకాశం కల్పించలేదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో గిరిజన క్రీడాకారులకు ఉద్యోగాల్లో రాయితీలు లభిస్తాయని వారు ఆనందం వ్యక్తం చేశారు.

'అవార్డుతో మరింత బాధ్యత'

సీలేరు: గిరినేతరుడ్ని అయినప్పటికీ ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా తనకు సన్మానించడం ఆనందంగా ఉందని టీడీపీ మండల కార్యదర్శి నక్కా తిరుమలరావు అన్నారు. గురువారం విలేఖర్లతో ఆయన మాట్లాడుతూ, గిరిజనుల కోసం పోరాడే ప్రతీ నాయకుడ్ని మన్యం వాసులు కుల మతాలతో సంబంధాలు లేకుండా ఆదరిస్తారన్నారు. మన్యంలో పని చేసే ప్రతీ ఒక్కరూ గిరిజనుల హక్కుల సాధనకు పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం గిరిజన సంఘం, గిరిజన ఉపాధ్యాయ సంఘాల నేతలను సత్కరించారు.

లంబసింగి పాఠశాలను యథావిధిగా కొనసాగించాలి

చింతపల్లి: సుదీర్ఘ చరిత్ర కలిగిన లంబసింగి ప్రభుత్వ ఉన్నత పాఠశాల యథావిధిగా కొనసాగించాలని సర్పంచ్ కొర్ర రఘునాథ్ కోరారు. 1973లో ప్రారంభించిన ఈ పాఠశాలలో విద్యనభ్యసించిన వారిలో ఎందరో ఉన్నత స్థాయికి చేరుకున్నారన్నారు. లంబసింగిలో బాలికల, బాలుర వసతి గృహాలను ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటు చేశారన్నారు. దీంతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు తగ్గిపోతున్నారనే కారణాన్ని చూపించి ఎత్తివేయాలని భావిస్తున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలను రద్దుచేస్తే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య అధికంగా ఉందని, పాఠశాలను రద్దు చేయవద్దని ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరికి వినతిపత్రం అందజేశామని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ ఎస్.శ్రీధర్, వైస్ ప్రెసిడెంట్ సత్తిబాబు పాల్గొన్నారు.

సంతకు బస్సులు నడపాలి

సీలేరు: గిరిజన ప్రాంతాల్లో జరిగే వారపు సంతలకు స్పెషల్ బస్సులను నడపాలని దారకొండ, సీలేరు ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు. గతంలో ఆర్టీసీ అధికారులు సంత స్పెషల్ పేరిట ప్రత్యేకంగా ఒక బస్సును నడిపేవారని చెప్పారు. సంత స్పెషల్ బస్సులు ఉపయోగకరంగా ఉంటాయని చెప్పారు. ఈ బస్సు సాయంత్రం మూడు గంటల వరకూ దారకొండ, సీలేరు పరిసర గ్రామాలకు ట్రిప్పులను వేస్తూ అందుబాటులో ఉంటుందన్నారు. ఈ బస్సు రద్దు చేయడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సంత స్పెషల్ బస్సును తిప్పాలని ఆయన కోరారు.

రాతి క్వారీ అనుమతులు రద్దు చేయాలి : సీపీఎం

దేవరాపల్లి: దేవరాపల్లి రెవెన్యూ పరిధి సర్వే నంబరు 20లో బిల్లలమెట్ట రాతి క్వారీ అనుమతులను వెంటనే రద్దుచేయాలని కోరుతూ స్థానిక తహసీల్దార్ వైఎస్.నాగరాజుకు సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు డి.వెంకన్న గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్వారీ అనుమతులు రద్దు చేయడంతోపాటు వ్యవసాయ భూముల్లో చేపలు, రొయ్యిల చెరువుల తవ్వకాలను నిషేధించాలని అన్నారు. డబ్బున్న బడాబాబులు, అధికార పార్టీ నాయకుల సహకారంతో క్వారీ అనుమతుల కోసం దరఖాస్తులు పెట్టుకున్నారని, గతంలో కొంతమంది ఇదే బిల్లలమెట్టలో అక్రమంగా క్వారీలు జరిగేవని, గ్రామానికి ఆనుకొని జలాశయం ఉండటం వల్ల కొండ ప్రాంతంలో క్వారీ నిర్వహించడం సరికాదని మైనింగ్ అధికారులు తెలియజేయడంతో క్వారీ యజమానులు హైకోర్టుకు వెళ్లారని అన్నారు. దీనిపై హైకోర్టు విచారణ జరిపి 2016లో క్వారీ అనుమతులు ఇవ్వడం వల్ల రైవాడ జలాశయానికి ముప్పు వస్తుందని మైనింగ్ అధికారులు కోర్టులో నిరూపించడంతో కోర్టు మైనింగ్ యజమానులకు వ్యతిరేకంగా తీర్పునిచ్చిందని అన్నారు. ఇప్పుడు మరలా కొంతమంది పేర్లు మార్పు చేసి అనుముతల కోసం అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని అన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు కాటపల్లి అప్పారావు, బల్జి పేరయ్య, వై.దేముడు తదితరులున్నారు.



తహసీల్దార్‌తో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

15న మాడుగుల, కె.కోటపాడుల్లో రక్తదాన శిబిరాలు

మాడుగుల: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మాడుగుల, కె.కోటపాడు మండల కేంద్రాల్లో రక్తదాన శిబిరాలను నిర్వహించనున్నామని ఏపీ జన్మభూమి సమన్వయకర్త పైలా ప్రసాదరావు బృంద సభ్యులు శ్రీను, అశోక్ తెలిపారు.

ఆయా మండలాల్లో ఎన్టీఆర్ ట్రస్టు నేతృత్వంలో ఈ శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. మాడుగుల మండల కేంద్రంలోని సామాజిక భవనంలోనూ, కె.కోటపాడులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోనూ నిర్వహించనున్న ఈ శిబిరాల్లో పాల్గొని రక్తదానం చేయాలనుకునేవారు తమ పేర్లు, ఫోన్ నంబర్లు ముందుగా నమోదు చేయించుకోవాలని కోరారు. కాగా మాడుగుల మండలానికి సంబంధించిన రక్తదాతలు 9966535328, 9959383505, కె. కోటపాడు మండలానికి సంబంధించి 9866050248, 986630405 ఫోన్ నంబర్ల ద్వారా సంప్రదించాలని వారు కోరారు.

విద్యార్థులకు ఉత్సాహభరితంగా ఆటల పోటీలు

మాడుగుల: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని పలు పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. స్థానిక జూనియర్ కళాశాలలో మహిళలకు కబడ్డీ, షటిల్ బ్యాడ్మింటన్, చెస్, మ్యూజికల్ చైర్స్, ఖోఖో పోటీలు నిర్వహిస్తున్నారు.



కబడ్డీలో పాల్గొన్న విద్యార్థినులు

ఎంపీడీవోగా చంద్రశేఖర్



దేవరాపల్లి: దేవరాపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా చంద్రశేఖర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ, పక్షపాతం లేకుండా పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలయ్యేలా కృషిచేస్తానని అన్నారు. రాజకీయాలకు అతీతంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తానని అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం స్కానింగ్ కమిటీ సమావేశం నిర్వహించి రుణాలు మంజూరులో బ్యాంకు అధికారులు ఆమోదించిన లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం చేపట్టనున్నట్టు తెలిపారు. ఈ సెలక్షన్ కమిటీలో ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, జడ్పీటీసీ సభ్యురాలు గాలి వరలక్ష్మి, కమిటీ సభ్యులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

మంచినీటి సమస్య పరిష్కారం కోసం వినతి

మారేపల్లిలో మన గ్రామం-మన విశాఖ గ్రామసభ

దేవరాపల్లి: గ్రామంలో సరఫరా అవుతున్న మంచినీటిలో క్లోరైడ్ సమస్య ఉందని, దీన్ని నివారించాలని సర్పంచ్ అవుగడ్డ కోటిపల్లినాయుడు మండల ప్రత్యేక అధికారి మహలక్ష్మి దృష్టికి తీసుకువెళ్లారు. మండలంలోని మారేపలిలో గురువారం మన గ్రామం-మన విశాఖ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో కొన్నేళ్లుగా మంచినీటిలో ఫ్లోరైడ్ సమస్యతో ప్రజలు బాధలు పడుతున్నారని, దీని వల్ల ఒంటి నొప్పులు, కీళ్లనొప్పులు అధికంగా వస్తున్నాయని, ఈ సమస్యను అధికారులు పరిష్కరించాలని కోరారు. నిర్మాణం పూర్తయినమరుగుదొడ్లకు బిల్లులు మంజూరు చేయాలని, అసంపూర్తిగా ఉన్న అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరారు. ప్రత్యేక అధికారి మహలక్ష్మి స్పందిస్తూ మంచినీటి శాంపిల్స్‌ను తీసుకుని పరీక్షించాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఎన్.నీలిమను ఆదేశించారు. ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈవో సీహెచ్.రవీంద్రబాబు, ఏపీఎం బీడీ తిలక్, ఏపీవో తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

వంటర్లపాలెంలో....

మాడుగుల రూరల్ : మండలంలోని వంటర్లపాలెంలో గురువారం మన గ్రామం-మన విశాఖ కార్యక్రమాన్ని మండల ప్రత్యేకాధికారి కె.శైలజ, ఎంపీడీవో ఎస్.డేవిడ్ రాజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అధికారులు ముందుగా గ్రామంలోని పలు వీధులను పరిశీలించారు. స్థానిక పంచాయతీ కార్యాలయ భవనం పూర్తి శిధిలావస్థకు చేరుకోవడంతో ప్రమాదకరంగా మారిందని, నూతన భవన నిర్మాణానికి చర్యలు చేపట్టాలని,స్థానికులు కోరారు. సర్పంచ్ కుమారరాజు, ఈవోపీఆర్డీ కొంకి అప్పారావు, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు పాల్గొన్నారు.



దేవరాపల్లి : మారేపల్లి గ్రామంలో పర్యటిస్తున్న అధికారులు

చంద్రన్న బీమా పంపిణీ



బీమా సొమ్ము అందజేస్తున్న దృశ్యం

మాడుగుల రూరల్ : మండలంలోని గాదిరాయిలో గురువారం చంద్రన్న బీమా సొమ్మును సర్పంచ్ అద్దిపల్లి జగ్గారావ గురువారం బాధిత కుటుంబానికి అందజేశారు. గ్రామానికి చెందిన శనివాడ ముత్యాలనాయుడు మృతి చెందడంతో రూ30వేలు బీమా మంజూరైంది. తక్షణ సహాయంగా రూ.5 వేలు మృతుని భార్య నాయుడమ్మకు సర్పంచ్ అందజేశారు. ఉప సర్పంచ్ ఎస్ఏఎన్ నాయుడు, పాలసంఘం అధ్యక్షుడు శనివాడ ఈశ్వరరావు, అనుపోజు వెంకటరమణ, దరిమిశెట్టి సీతారాం తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి : ఎస్ఎఫ్ఐ

మాడుగుల: విద్యార్థుల సమస్యలను పరిష్కరించకుంటే ఉద్యమం తప్పదని ఎస్ఎఫ్ఐ మాడుగుల డివిజన్ కార్యదర్శి తౌడన్న హెచ్చరించారు. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తౌడన్న మాట్లాడుతూ విద్యాసంవత్సరం ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నా ఇంత వరకూ పుస్తకాలు పంపిణీ చేయకపోవడం శోచనీయమని అన్నారు. నిత్యావసర సరుకుల ధరల పెరుగుదలను దృష్టిలో ఉంచుకుని హాస్టల్ విద్యార్థులకు కాస్మటిక్స్ చార్జీలు పెంచాలని, వసతి గృహాలకు పక్కా భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సంఖ్య తగ్గిందన్న సాకుతో హాస్టళ్లను, పాఠశాలలను మూసివేయడం తగదని అన్నారు. విద్యారంగాభివృద్ధికి, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్ఎఫ్ఐ నాయకులు నాయుడు, నాగేష్, సంజీవి, శ్రీను, శంకర్, సోమరాజు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

650 మంది పిల్లలకు ఆర్ఎం వ్యాక్సినేషన్

దేవరాపల్లి: స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి ఎ.సుష్మాకల్యాణి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది మండలంలోని తెనుగుపూడి గురుకుల పాఠశాలలో విద్యార్థులకు గురువారం ఎంఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మిజిల్స్ (తట్టు) ఒక ప్రాణాంతకమైన వ్యాధి అని, దీని కారణంగా చిన్నపిల్లలు న్యుమోనియా, విరోచనాలు, మెదడువాపు వంటి వ్యాధులకు గురై మరణిస్తారని, వీటన్నింటినీ రూబెల్లా టీకాలు ద్వారా నివారించవచ్చునని అన్నారు. గర్భిణులకు రూబెల్లా సోకితే పుట్టబోయే పిల్లలకు కూడా సోకుతుందని అన్నారు. టీకాలు వేసిన తరువాత చిన్నపిల్లలకు ఏమైనా ఇబ్బంది కలిగితే వెంటనే టీకాలు వేసిన కేంద్రాలను, లేదా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలను సంప్రదించాలని కోరారు. ప్రిన్సిపాల్ కేవీ రమణ, వైద్య సిబ్బంది రామారావు, ఎరుకునాయుడు, మరియమ్మ, సత్యవతి, రమణ తదితరులు పాల్గొన్నారు.



పిల్లలకు వ్యాక్సిన్ వేస్తున్న వైద్య సిబ్బంది

967 మందికి...

మాడుగుల రూరల్ : మండలంలోని పలు పాఠశాలల్లో విద్యార్థులకు కేజే పురం పీహెచ్‌సీ సిబ్బంది మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్‌ను గురువారం వేశారు. ఎం.కోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వీరనారాయణం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పలు పాఠశాలల్లో 967 మంది విద్యార్థులకు ఈ వ్యాక్సిన్ వేశారు. బడి బయట ఉన్న పిల్లలకు ఆరోగ్య కేంద్రాల్లో వ్యాక్సిన్ వేస్తామని వైద్య సిబ్బంది తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించాలని ఈ సందర్భంగా కోరారు.

నూకరత్నం మృతికి బాధ్యులపై చర్యలకు మంత్రి హామీ

దళిత సంక్షేమ సేవాసంఘం నేతల వెల్లడి



విలేఖరులతో మాట్లాడుతున్న దళిత సంక్షేమ సేవాసంఘం నాయకులు

చోడవరం: చీడికాడ మండలం కోనాం సాంఘిక సంక్షేమశాఖ గురుకులంలో ఇంటర్ విద్యార్థిని నూకరత్నం మృతికి బాధ్యులైన వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి నక్కా ఆనందబాబు హామీ ఇచ్చినట్లు జిల్లా దళిత కులాల సంక్షేమ సేవా సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పతివాడ రాంబాబు, వేచలపు ప్రకాష్ తెలిపారు. గురువారం వారు స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ, నూకరత్నం కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, విద్యార్థిని మృతికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం విశాఖపట్నంలో మంత్రి ఆనందబాబును కలిసి విజ్ఞప్తి చేశామని చెప్పారు. దీనిపై స్పందించిన మంత్రి విద్యార్థిని మృతికి బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారన్నారు. ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చే అవకాశాన్ని పరిశీలిస్తామని, ఎక్స్‌గ్రేషియా ఇచ్చే అంశాన్ని ప్రభుత్వానికి నివేదిస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

హాస్టళ్ల ఎత్తివేత ఆపాలి

జిల్లాలో సాంఘిక సంక్షేమ వసతిగృహాలను ఎత్తివేస్తున్న ప్రభుత్వం, ఆ హాస్టల్స్‌లో విద్యార్థులను అంతకంటే అధ్వాన్నమైన వసతిగృహాలలో ఉంచుతోందని సంఘం నేతలు ఆరోపించారు. జిల్లాలో సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో 74, సాంఘిక సంక్షేమశాఖ సొసైటీ ఆధ్వర్యంలో 11 వసతిగృహాలు, గురుకులాలు ఉన్నాయని, సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఉన్న 74 లో రెండేళ్లలో 44 వసతి గృహాలను ఎత్తివేశారని అన్నారు. ఆయా వసతి గృహాల విద్యార్థులను సొసైటీ పరిధిలోని విద్యాసంస్థల్లో చేరుస్తున్నా అక్కడ కనీస సౌకర్యాలు ఉండడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వసతిగృహాలను ఎత్తివేయడం కంటే వాటిని మినీ గురుకులాలుగా అభివృద్ధి చేస్తే బాగుంటుందని వారు విజ్ఞప్తి చేశారు. ఇదే అంశంపై మంత్రి నక్కా ఆనందబాబును కూడా కలిసి హాస్టళ్ల ఎత్తివేతపై నివేదించామని అన్నారు. ఇకపై సాంఘిక సంక్షేమ వసతి గృహాలు ఎత్తివేయకుండా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారని వారు తెలిపారు. సంఘం సలహాదారు మాటూరు చిన్నారావు, జిల్లా ఉపాధ్యక్షుడు గాలి కోటేశ్వరరావు, గ్రేటర్ విశాఖ సంఘం అధ్యక్షుడు రెయ్యి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



మన గ్రామంమన విశాఖలో మాట్లాడుతున్న ఎంపీడీవో చిట్టిరాజు

మైచర్లపాలెంలో మన గ్రామం-మన విశాఖ

చోడవరం : మండలంలోని మైచర్లపాలెంలో గురువారం మన గ్రామం-మన విశాఖ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పంచాయతీలోని అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించారు.

స్థానిక సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో జీవీ చిట్టిరాజు స్థానికులకు విజ్ఞప్తి చేశారు. తహసీల్దార్ కేవీఎస్ రవి, సర్పంచ్ బూరె కనక నరసింహం, ఉపాధి పథకం ఏపీవో గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ పాక్షికం

చోడవరం: మెస్ ఛార్జీల పెంపు, హాస్టళ్ల మూసివేత, పాఠ్యపుస్తకాల పంపిణీతో పాటు విద్యార్థుల సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన విద్యాసంస్థల బంద్ పాక్షికంగా జరిగింది. ప్రభుత్వ పాఠశాలలు మినహా మిగిలిన ప్రైవేటు పాఠశాలలన్నీ బంద్ పాటించాయి. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి కొత్తూరు జంక్షన్ వరకూ విద్యార్థులు ర్యాలీ నిర్వహించి జంక్షన్‌లో మానవహారం నిర్వహించారు. పెరిగిన నిత్యావసరాల ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్‌లు, మెస్ ఛార్జీలు పెంచాలని, ఏపీ సెల్ఫ్ ఫైనాన్స్ ఇండిపెండెంట్ స్కూల్స్ యాక్ట్ 2017ని రద్దు చేయాలని ఎస్‌ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. విద్యా సంస్థల్లో ఖాళీలను భర్తీ చేయాలని, యూనివర్సిటీలకు వంద కోట్ల నిధులు ఇవ్వాలని, కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీకి అడ్డుకట్ట వేయాలని, కేజీ నుంచి పీజీ వరకూ ప్రభుత్వం ఉచిత విద్య అందించాలని విద్యార్థులు నినాదాలు చేశారు. ఎస్‌ఎఫ్ఐ నాయకులు వి.నాగేష్, దిసాన్, సీఐటీ యూ నాయకులు నాయనిబాబు, నాగిరెడ్డి సత్యానారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.



చోడవరంలోని కొత్తూరు జంక్షన్‌లో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు

వృద్ధులకు రొట్టెలు, పండ్లు పంపిణీ



వృద్ధులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

రోలుగుంట: ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక బీజేపీ నాయకులు మండలంలోని కొవ్వూరు వృద్ధాశ్రమంలోని వృద్ధులకు రొట్టెలు, పండ్లు, రోలుగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు, రొట్టెలు పంపిణీ చేశారు. పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆడారి గణేష్‌పాత్రో ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పచ్చిగొళ్ల ఈశ్వరరావు, నాతవరం మండల అధ్యక్షుడు చిట్టుమూరు నారాయణ మూర్తి, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు పసుపులేటి లక్ష్మి, రాజు,-ారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

ఆపన్నుల కోసమే చంద్రన్న బీమా

గుడివాడ సర్పంచ్ గణేష్



బీమా సొమ్ము అందజేస్తున్న దృశ్యం

రావికమతం: ఆపన్నులను ఆదుకునేందుకే చంద్రన్న బీమా పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని గుడివాడ సర్పంచ్ తలారి గణేష్ అన్నారు. మండలంలోని గుడివాడ పంచాయతీ శివారు కట్టువానిపాలేనికి చెందిన మదుమంతి అప్పలనర్సమ్మ బుధవారం మృతి చెందింది. ఆమె భర్త అప్పారావుకు చంద్రన్న బీమా ద్వారా తక్షణ సహాయం కింద మంజూరైన రూ.5 వేలు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గణేష్ మాట్లాడుతూ, ఎన్నో నిరుపేద కుటుంబాలను చంద్రన్న బీమా ఆదుకుంటోందన్నారు. సహజ మరణానికి రూ.30వేలు, ప్రమాద మరణానికి రూ.5లక్షలు ఈ బీమా ద్వారా బాధిత కుటుంబాలకు అందజేస్తారన్నారు. ఎంపీటీసీ సభ్యురాలు రాపర్తి అప్పలనర్సమ్మ, వెలుగు సీసీ లక్ష్మి, బీమామిత్ర పుష్ప తదితరులు పాల్గొన్నారు.

మేలుజాతి పశుగ్రాసంతో అధిక పాల దిగుబడి

పశుసంవర్ధక శాఖ ఏడీఈ రాజ్‌గోపాల్



పాడిరైతులకు మినరల్ మిక్చర్ ప్యాకెట్లు అందజేస్తున్న ఏడీఈ రాజ్‌గోపాల్, తదితరులు

రావికమతం: అధిక పాల దిగుబడి కోసం రైతులు మేలుజాతి పశువులను ఎంపిక చేసుకున్నపుడు వాటికి మేతకు అవసరమైన మేలుజాతి పశుగ్రాసం పెంచుకోవాలని పశుసంవర్ధకశాఖ ఏడీఈ రాజ్‌గోపాల్ సూచించారు. మండలంలోని గొంపలో గురువారం విశాఖ డెయిరీ పాలసేకరణ కేంద్రం ఆవరణలో జిల్లా పశుగణాభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గ్రామ సర్పంచ్ బొర్రా శ్రీను ప్రారంభించారు. ఏడీఈ రాజ్‌గోపాల్, తట్టబంద పశువైద్యాధికారి బాలతేజ పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్‌గోపాల్ మాట్లాడుతూ, పాడిరైతులు పశుపెంపకంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. మంచి పశువులను కొన్నా వాటికి తగినంత మేత, జాగ్రత్తలు పాటించకుంటే ఆశించిన స్థాయిలో పాల దిగుబడి రాదన్నారు. చంద్రన్న పశుక్షేత్రాల ద్వారా మేలురకం పశుగ్రాసం పెంపకానికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తోందన్నారు. ఇప్పటికే మండలంలో 50 ఎకరాలలో పెంపకానికి రైతులను ఎంపిక చేశామన్నారు. వ్యవసాయం కన్నా పాడి అభివృద్ధి ద్వారానే మంచి లాభాలు పొందవచ్చునన్నారు. చూడిపశువుకు రోజుకు 50గ్రాముల మినరల్ మిక్చర్ మేతతోపాటు పచ్చగడ్డిని అందించాలన్నారు. పాలసంఘం అధ్యక్షుడు కలగ శ్రీను, విశాఖ డెయిరీ వీఎల్‌డీఏ సూపర్‌వైజర్ త్రినాథ్, గోపాలమిత్రలు వియ్యపు వెంకటేశ్వర్లు, నవర చినభీమరాజు తదితరులు పాల్గొన్నారు.

నాట్లు వరుస పద్ధతిలో వేసుకోవాలి



వరినాట్లపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రోలుగుంట : వరినాట్లను రైతులు వరుస పద్ధతిలో వేసుకోవడం వల్ల ఏపుగా పెరగడంతో పాటు అధిక దిగుబడిని దోహదపడుతుందని మండల వ్యవసాయాధికారి పి.విజేత తెలిపారు. చంద్రన్న రైతు క్షేత్రంలో భాగంగా కొవ్వూరులో వరి నాట్లు వేసే రైతుల వద్దకు వెళ్లి నాట్లు ఎలా వేయాలి, తరువాత ఏయే పద్ధతులు పాటించాలి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. నాట్లు వేసే ముందు కొనలు తుంచి నాటుకోవాలన్నారు. దీనివల్ల నారు కొనల్లో ఉండే గుడ్లను నాశనం చేసి పురుగుల ఉధృతిని నివారించవచ్చునని అన్నారు. ఏఈవో కె.చిరంజీవి, ఎంపీఈవోలు కె.వాణి, రాజాన భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు విశాఖలో ఎయిర్‌ఫోర్స్ రిక్రూట్‌మెంట్ ఎంపిక

చోడవరం: ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో రిక్రూట్‌మెంట్‌కు హాజరయ్యే నిరుద్యోగ యువకులు ఈనెల 11 శుక్రవారం విశాఖపట్నం ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియంకు నేరుగా హాజరుకావాలని తహసీల్దార్ కేవీఎస్ రవి తెలిపారు. ఎయిర్‌ఫోర్స్‌లో ఉద్యోగాలకు సెప్టెంబర్ 9న విజయవాడలో రిక్రూట్‌మెంట్ ర్యాలీ జరగనుందని, ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న యువకులకు జిల్లా యువజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 30 రోజులపాటు ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించనుందని తెలిపారు. ఇప్పటికీ దరఖాస్తు చేసుకోని అభ్యర్థులు ఎవరైనా ఉంటే వారు నేరుగా శుక్రవారం విశాఖపట్నం మునిసిపల్ స్టేడియంకు చేరుకోవచ్చని, తాజాగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు కూడా ఉచిత శిక్షణ అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఇంటర్ లేదా తత్సమాన పరీక్షలో 50శాతం మార్కులతో పాసై ఉండి, 17 నుంచి 21 సంవత్సరాల మధ్య వయస్కులై ఉండాలని తహసీల్దార్ రవి సూచించారు.

కలగా మిగిలిన జూనియర్ కళాశాల

ఉన్నత విద్యకు దూరమవుతున్న పేద, మధ్యతరగతి విద్యార్థులు

నేతల మధ్య సమన్వయ లోపంతోనే స్థలం ఎంపిక, సౌకర్యాల ఏర్పాటులో జాప్యం

నాతవరం:

నాతవరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు కలగా మిగిలిపోవడంతో తమ పిల్లలు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని నిరుపేద, మధ్యతరగతి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దం నుంచి నాతవరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది. అయితే ఏడాదిన్నర క్రితం మంత్రి అయ్యన్నపాత్రుడు స్వయంగా నాతవరంలో జూనియర్ కళాశాల ఏర్పాటుకు స్థలాన్ని చూడాలని మండల నేతలకు సూచించారు. ఒక్క అడుగు ముందుకు వేసి నాతవరం గ్రామానికి శెట్టి సతీష్ అనే వ్యక్తి ప్రత్యేకశ్రద్ధ తీసుకొని ఈరూడిమెట్ట సమీపంలో ఐదెకరాల భూమి ఉన్నట్టు గుర్తించి సర్వే నంబర్లతో సహా ఫైలును తయారు చేసి మండలనాయకులకు అప్పగించారు. దీంతో మండల నాయకులు తాండవ చైర్మన్ కొండబాబు, జడ్పీటీసీ సభ్యుడు కరక సత్యనారాయణ, వైసీపీ నాయకులు అంకంరెడ్డి జమీలు కమిటీగా ఏర్పడి ఈరూడిమెట్ట వద్ద ఉన్న భూమిని సర్వే చేయించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటుకు కార్పస్‌ఫండ్ కూడా ఏర్పాటు చేసి 2016-17లో నాతవరంలో కళాశాల ఏర్పాటు అవుతుందని అందరూ భావించారు. అయితే మండల నాయకులు సకాలంలో కార్పస్‌ఫండ్, ఇతర సౌకర్యాలు కల్పించకపోవడంతో ఈ ఏడాది కళాశాల ఏర్పాటుపై నీలినీడలు అలుముకున్నాయి. కళాశాలకు అవసరమైన స్థలం డి.యర్రవరంలో చూపుతామని ఇక్కడ కళాశాల ఏర్పాటు చేయాలని మండల పార్టీ అధ్యక్షుడు నందిలిపల్లి వెంకటరమణ అంటున్నారు. జడ్పీటీసీ సభ్యుడు కరక సత్యనారాయణ మండల కేంద్రంలో కళాశాల ఏర్పాటుకు తమకు అభ్యంతరం లేదని, ఇక్కడ నాయకులు ఏర్పాట్లు చేయకపోతే ఏటవతల ఉన్న గునుపూడిలో స్థలం చూపుతానని అంటున్నారు. మంత్రి అయ్యన్న మాత్రం మండల కేంద్రంలోనే కళాశాల ఉంటే అందరికి అందుబాటులో ఉంటుందని భావిస్తున్నారు.



జూనియర్ కళాశాలకు రెవెన్యూ అధికారులు సర్వేచేసిన భూమి ఇదే

ప్రజాప్రతినిధులు ముందుకు రావాలి

పోలుపర్తి నాగేశ్వరరావు, గునుపూడి



నర్సీపట్నం నియోజకవర్గంలో మాకవరపాలెం, గొలుగొండ, నర్సీపట్నం మడలాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉండగా ఒక్క నాతవరంలోనే కళాశాల లేదు. వచ్చే విద్యాసంవత్సరానికైనా నాతవరంలో కళాశాల ఏర్పాటుకు ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలి.

విద్యార్థుల కోసం ఆలోచించాలి

ఎం.శ్రీను,నాతవరం



ప్రజాప్రతినిధులు, అధికారులు పేద విద్యార్థుల కోసం ఆలోచించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నిరుపేద విద్యార్థులు, బాలికలు ఉన్నత విద్యకు దూరం కాకుండా నాతవరంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి. తద్వారా విద్యార్థులకు రవాణా కష్టాలు తీరుతాయి.

చంద్రన్న బీమా సొమ్ము పంపిణీ



శివపురంలో బాధితులకు చంద్రన్న బీమా సొమ్మును అందజేస్తున్న కౌన్సిలర్ గోవిందరావు, బీమామిత్ర

నర్సీపట్నం టౌన్:

చంద్రన్న బీమా పథకం పేదలకు వరమని 26వ వార్డు కౌన్సిలర్ పైల గోవిందరావు అన్నారు. గురువారం శివపురం వీధిలో ఈనెల 8వ తేదీన గుండె సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతూ ఏరియా ఆస్పత్రిలో మృతిచెందిన పట్నాని పైడితల్లికి మంజూరైన చంద్రన్న బీమా సొమ్ము రూ.5వేలును ఆమె భర్త నూకరాజుకు కౌన్సిలర్ అందజేశారు. అదేవిధంగా బలిఘట్టం 16వ వార్డులో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన భూపతి రమణమ్మ కుటుంబసభ్యులకు చంద్రన్న బీమా సొమ్ము రూ.5వేలను బీమామిత్ర సిబ్బంది అందజేశారు. ఈకార్యక్రమంలో బీమామిత్ర మహాలక్ష్మి, మెప్మా కో-ఆర్డినేటర్ తిరుపతి రవి, తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారతతోనే అభివృద్ధి సాధ్యం : సీఐ రేవతమ్మ

నర్సీపట్నం:

సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలంతా విద్య, ఉద్యోగ రంగాలలో అభివృద్ధి చెందినపుడే మహిళా సాధికారత సాధ్యపడుతుందని నర్సీపట్నం రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎల్.రేవతమ్మ అన్నారు. గురువారం అల్లూరి సీతారామరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'మారుతున్న సమాజంలో మహిళ పాత్ర' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. మహిళాభివృద్ధి కోసం ప్రతిఒక్కరూ కంకణబద్ధులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పి.వెంకటరావు, పి.లత, కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఘనంగా మాధవ్ జన్మదిన వేడుకలు

నర్సీపట్నం: పట్టభద్రుల ఎంఎల్‌సీ మాధవ్ జన్మదిన వేడుకలు పట్టణంలోని బీజేపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం పేదలకు అన్నసమారాధన నిర్వహించారు.

18న చీడిగుమ్మలలో ఇళ్ల పట్టాల పంపిణీ

గొలుగొండ:



ఈనెల 18వ తేదీన చీడిగుమ్మలలో లబ్ధిదారులకు ఇళ్లపట్టాలు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖా మంత్రి అయ్యన్నపాత్రుడు ఆదేశించారని టీడీపీ మండల అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు అన్నారు. గురువారం జోగంపేటలో విలేకరులతో మాట్లాడారు. ఈనెల 18వ తేదీన గురుకుల కళాశాలలో భవనాలను ప్రారంభించిన తర్వాత ఇళ్ల పట్టాలను పంపిణీ చేస్తారన్నారు. చీడిగుమ్మల, ఎర్రవరం గ్రామాల మధ్య 120 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు మంజూరుకు జాబితాలు సిద్ధం చేశామన్నారు. అలాగే పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు మంజూరుకు మంత్రి చర్యలు చేపడుతున్నారన్నారు.

స్కేటింగ్ రింక్ స్థలాన్ని పరిశీలించిన వుడా అధికారులు

నర్సీపట్నం టౌన్:

ఈనెల 17న రాష్ట్ర మంత్రులు అయ్యన్నపాత్రుడు, చినరాజప్ప, కామినేని శ్రీనివాస్ చేతులమీదుగా శంకుస్థాపన జరగనున్న స్కేటింగ్‌రింక్ స్థలాన్ని వుడా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషారావు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జేసీపీ సింగ్ గురువారం పరిశీలించారు. మున్సిపల్ వైస్‌చైర్మన్ సన్యాసిపాత్రుడు, కమిషనర్ జె.సురేంద్ర అవసరమైన సమాచారాన్ని వారికి తెలిపారు. ఈ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేషరారావు మాట్లాడుతూ రూ.25లక్షలతో ఇక్కడ పార్కులో స్కేటింగ్‌రింక్ ఏర్పాటుకు నిధులు సిద్ధంగా ఉన్నాయన్నారు. 17న శంకుస్థాపన పూర్తయిన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. అదేవిధంగా పట్టణంలోని ప్రధాన రహదారి విస్తరణ 100 అడుగుల వరకు జరగనున్న నేపథ్యంలో వంద అడుగులు వరకు స్థలాన్ని ఉంచి పనులు చేయాలనే యోచనతో ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో వూడా ఏఈ కె.వేణుగోపాలరావు, మున్సిపల్ డీఈ సీహెచ్. కామేశ్వరరావు, ఏఈ నారాయణ, వాటర్‌సప్లయి ఏఈ డి.శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.



స్కేటింగ్ రింకు ఏర్పాటుచేయనున్న స్థలం గురించి వుడా అధికారులకు వివరిస్తున్న మున్సిపల్ వైస్‌చైర్మన్ సన్నాసిపాత్రుడు

ఇసుకకు అనుమతులు ఇవ్వాలి

మాకవరపాలెం:

మండలంలో నిర్మాణంలో ఉన్న పలు అభివృద్ధి పనులకు ఇసుక అనుమతులు ఇవ్వాలని పలువురు కోరుతున్నారు. మండలంలో అభివృద్ధి పనులతోపాటు ఎన్‌టీఆర్ గృహాల నిర్మాణాలు జరుగుతున్నాయి. రెవెన్యూ అధికారులు ఇసుక అనుమతులు నిలిపివేయడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనుమతులు లేకపోవడంతో కొంత మంది దళారులు ఇసుకను అధిక ధరకు విక్రయిస్తుండడంతో లబ్ధిదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇసుక లేకపోవడంతో చాలాచోట్ల నిర్మాణం పనులు ఆగిపోయాయని హౌసింగ్ అధికారులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక అనుమతులు ఇవ్వాలని ఎన్‌టీఆర్ గృహాల లబ్ధిదారులు కోరుతున్నారు.

రైతులకు జింక్ పంపిణీ పూర్తి

మాకవరపాలెం:

మండలంలో ఆరు టన్నుల జింక్ సల్ఫేట్ పంపిణీ చేసినట్టు వ్యవసాయాధికారి హేమ తెలిపారు. ఈ ఏడాది ప్రభుత్వం పూర్తి రాయితీతో రైతులకు జింక్ సల్ఫేట్ పంపిణీ చేయడంతో ఆరు టన్నుల జింక్ రైతులు తీసుకు వెళ్లినట్టు తెలిపారు. దమ్ముల్లో జింక్ సల్ఫేట్‌ను తప్పనిసరిగా రైతులు వినియోగించాలన్నారు.వర్షాలు అలస్యం కావడంతో వరినారుకు నీటితడులు అందించాలన్నారు. నీటి సదుపాయాలు ఉన్నచోట దమ్ములు చేసి వరినాట్లు వేయాలని తెలిపారు. ఇప్పటికే నారు ముదురిపోవడంతో పంట దిగుబడి తగ్గుతుందన్నారు.

ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ పరిశీలన

నర్సీపట్నం టౌన్: మీజిల్స్-రూబెల్లా వ్యాక్సిన్ విద్యార్థులకు సక్రమంగా వేస్తున్నారా? లేదా? అనే అంశంపై ఏరియా ఆస్పత్రి క్షయ విభాగం వైద్యాధికారి స్వాతికుమార్, కమ్యూనిటీ మెడికల్ ఆఫీసర్ విజయన్‌లు గురువారం పరిశీలించారు. పట్టణంలోని ఐదురోడ్ల జంక్షన్‌లోని జడ్పీహైస్కూల్‌తో పాటు ప్రైవేటు పాఠశాలలు, తదితర ప్రాంతాల్లో వ్యాక్సినేషన్ ఏవిధంగా జరుగుతుందనే అంశాలపై క్షుణ్ణంగా పరిశీలించారు. ఆరోగ్యసిబ్బంది ఏయే పాఠశాల్లో ఎంతమంది విద్యార్థులకు టీకాలు వేశారనే విషయంపై రికార్డులు పరిశీలించారు. ఈకార్యక్రమంలో హెచ్‌వీలు కె.కళ్యాణి, ఎంపీడీఎల్ నారాయణమ్మ, ఏఎన్ఎంలు సన్యాసమ్మ, రత్నకుమారి, స్వాతి, జ్యోతి పాల్గొన్నారు.



జడ్పీహైస్కూల్ (మెయిన్)లో ఎంఆర్ వ్యాక్సిన్ కిట్‌ను పరిశీలిస్తున్న వైద్యాధికారి స్వాతికుమార్, కమ్యూనిటీ మెడికల్ ఆఫీసర్ విజయన్

13న పర్యావరణ పరిరక్షణపై ర్యాలీ

నర్సీపట్నం టౌన్:

ఈనెల 13వ తేదీ ఆదివారం వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ -పాలిథిన్ కవర్ల నిషేధంపై ర్యాలీ నిర్వహిస్తామని వాకర్స్‌క్లబ్ గౌరవాధ్యక్షుడు సీహెచ్ సన్యాసిపాత్రుడు అన్నారు. వాకర్స్‌క్లబ్ మూడో వార్షికోత్సవం సందర్భంగా పట్టణంలోని అబీద్‌సెంటర్ నుంచి కోర్టు రోడ్డు మీదుగా ఎన్టీఆర్ స్టేడియం వరకు ర్యాలీ జరుగుతుందన్నారు. మొక్కలు నాటడం, నీటి వృథాను అరికట్టడం, పాలిథిన్ కవర్ల వినియోగం తగ్గించడం వంటి అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు.

గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలి

• 'మన గ్రామం-మన విశాఖ'లో ప్రజల వినతి • పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల పరిశీలన

కొత్తూరు రహదారిని అభివృద్ధి చేయాలి



మాట్లాడుతున్న ఎంపీడీఓ సాంబశివరావు

పాయకరావుపేట : కొత్తూరు రహదారిని అభివృద్ధి చేయాలని ఆ గ్రామస్థులు అధికారులకు విజ్ఞప్తి చేశారు. గురువారం కొత్తూరు గ్రామంలో 'మన గ్రామం-మన విశాఖ' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామసభలో పలువురు మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రధాన రహదారి గోతులతో అధ్వానంగా ఉందన్నారు. దీనిపై ఎంపీడీఓ సాంబశివరావు మాట్లాడుతూ రోడ్డు పునర్నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకు వెళ్లి త్వరితగతిన రోడ్డు ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అంతకుముందు గ్రామంలో ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం పరిశీలించి రికార్డులు తనిఖీచేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తుమ్మి నాగయ్యమ్మ, ఈఓ పీఆర్డీ పి.వెంకటనారాయణ, ఏఎస్‌డబ్ల్యూఓ. వి.ఆర్.ఎన్.మూర్తి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విమలకుమారి తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలు తొలగించాలి



గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

కోటవురట్ల: మండలంలోని కె.వెంకటాపురం ప్రధాన రహదారికి ఇరువైపుల ఆక్రమణలు తొలగించి, రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని గ్రామస్థులు కోరారు. గురువారం కె.వెంకటాపురం గ్రామంలో సర్పంచ్ కాళ్ల శ్రీనివాసరావు అధ్యక్షతన 'మన గ్రామం-మనవిశాఖ' గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ మెయిన్‌రోడ్డు తారుకు బదులు సిమెంట్ రోడ్డు వేయాలన్నారు. రోడ్డుకు ఇరువైపుల ఆక్రమణలు తొలగించాలని సర్పంచ్ కాళ్లశ్రీనివాసరావు కోరారు. గ్రామంలో లోవోల్టేజ్ సమస్య అధికంగా ఉందని అన్నారు. స్థానిక పీహెచ్‌సీ ఆస్పత్రిలో పాముకాటు, కుక్కకాటు వ్యాక్సిన్ అందుబాటులో ఉంచాలన్నారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాలను, పాఠశాలలను పరిశీలించారు. సమావేశంలో ఎంపీటీసీ సభ్యుడు పైలారమేష్, ఈవోపీఆర్‌డీ ప్రభాకర్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వంశీప్రియ, ఉపాధి ఏపీవో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు పరిహారం చెల్లించాలి

నక్కపల్లి : మండలంలోని బంగారమ్మపేట మత్స్యకార గ్రామంలో 'మన గ్రామం -మన విశాఖ' కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. వేట నిషేధ సమయంలో తమకు రావాల్సిన పరిహారాన్ని చెల్లించాలని ఆ గ్రామ మత్స్యకారులు అధికారులను కోరారు. ఈ సందర్భంగా గ్రామ సభ నిర్వహించి ప్రజల నుంచి పలు సమస్యలను అడిగితెలుసుకున్నారు. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని డిజిటల్ తరగతి గదిని ఎంపీడీవో పిడుగు ఉమామహేశ్వరరావు, ఈవోఆర్‌డీ పీఎస్ కుమార్ పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న డిజిటల్ బోధనను పరిశీలించి హెచ్‌ఎం ఎన్.చలపతిరావును అభినందించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. విద్యుత్‌శాఖ పనితీరుపై గ్రామస్థులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొవిరి మసేనమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు కొవిరి వెంకటలక్ష్మి, ఉప సర్పంచ్ గంటా తాతారావు, పంచాయతీరాజ్ జేఈ భాస్కరరావు, వ్యవసాయశాఖ ఏవో శ్రీకాంత్, ఐసీడీఎస్ పీవో శారదాదేవి, తదితరులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలిస్తున్న అధికారులు

బీజేపీ ఆధ్వర్యంలో వనమహోత్సవం



మొక్కలు నాటుతున్న దృశ్యం

నక్కపల్లి : ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ పి.వి.ఎన్.మాధవ్ జన్మదినం సందర్భంగా గురువారం ఉద్దండపురం గ్రామంలో బీజేపీ నాయకులు వనమహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్దండపురం గ్రామంలో ఆ పార్టీ నాయకులు మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. బీజేపీ మండలశాఖ అధ్యక్షుడు చిట్టూరి బాబూరావు, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పేకేటి రాజారావు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించడంలో మాధవ్ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు యాళ్ల సత్యనారాయణ, బీజేపీ మండల కార్యదర్శి గట్టెం నానాజీ, పార్టీ నాయకులు తిరుపతి రామారావు, టి.వి.ఎస్.సత్యనారాయణ, గట్టెం వీర రాఘవులు, ఈశ్వరరావు, తాతబ్బాయి, జోగారావు, శివాజీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గొల్ల బాబూరావు జన్మదిన వేడుకలు



బాబూరావుకు పూలమాల వేసి శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు

పాయకరావుపేట : వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గొల్ల బాబూరావు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. స్థానిక వైఎస్ఆర్ విగ్రహం వద్ద గొల్ల బాబూరావు బర్త్ డే కేక్‌ను కట్ చేశారు. జడ్పీ ఫ్లోర్ లీడర్ చిక్కాల రామారావు, ఎంపీపీ అల్లాడ శివకుమార్, మండల వైసీపీ అధ్యక్షుడు దనిశెట్టి బాబూరావు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దగ్గుపల్లి సాయిబాబా తదితరులు పూల దండలు, బొకేలతో గొల్ల బాబూరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు బాబూరావు వైఎస్ఆర్, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నీలాపు చిరంజీవిరెడ్డి, లంక సూరిబాబు దేవవరపు వెంకటేశ్వరరావు, త్రివర్ధ సత్యనారాయణ, గూటూరి వెంకటేశ్వరరావు, చోడిపల్లి శ్రీనివాసరావు, కోనే పుత్రరావు, పెనుముచ్చు నాగేశ్వరరావు, స్వర్ణలత, రామాల శ్రీను, మేడిశెట్టి బాబ్జీ, ముప్పిన శ్రీను, దాడి తాతారావు పాల్గొన్నారు.

ఘనంగా వరహాలబాబు జన్మదిన వేడుకలు

పాయకరావుపేట : స్థానిక పాండురంగస్వామి దేవస్థానం చైర్మన్ యాళ్ల వరహాలబాబు జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో యాళ్ల వరహాలబాబు బర్త్‌డే కేక్ కట్‌చేయగా మండల టీడీపీ అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, బోయిడి శ్రీను, బొండి కాశీవిశ్వనాథం, వల్లా విలియం కేరి తదితరులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే యాళ్ల వరహాలబాబుకి వికాసతరంగిణి సభ్యులు చిక్కాల శ్రీనివాసరావు కూడా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యాళ్ళ సన్నబాబు, నారపురెడ్డి పద్మావతి, దేవవరపు గోవిందు, కట్టా శ్రీను, కశింకోట సత్తిబాబు, దొంగల శ్రీను, పల్లెల సత్తిబాబు, పాండురంగస్వామి దేవస్థానం పాలకవర్గం సభ్యులు తూము లూరి వీరభద్రరావు, జగతా శ్రీనివాసరావు, కోడూరి నూకరాజు, వీసం మహేశ్వరరావు, కర్రా వీరవెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

1986 మందికి ఎంఆర్ టీకాలు

ఎస్.రాయవరం(నక్కపల్లి) : మండలంలోని సర్వసిద్ధి పీహెచ్‌సీ పరిధిలో 4446 మంది పిల్లలకు టీకాలు వేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటి వరకు 1986 మందికి వేశామని డాక్టర్ రాజకుమారి తెలిపారు. గురువారం ఎస్.రాయవరం, కర్రివానిపాలెం గ్రామాల్లోని విద్యార్థులకు ఎంఆర్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా రాజకుమారి మాట్లాడారు. ఒక టీకా వల్ల ప్రమాదకరమైన రెండు వ్యాధులను దూరం చేయవచ్చునని చెప్పారు. ఇప్పటి వరకూ 1012 మంది బాలురకు, 974 మంది బాలికలకు టీకాలు వేశామన్నారు. శుక్రవారం లింగరాజుపాలెం గ్రామంలోని పిల్లలకు టీకాలు వేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో రఘునాథస్వామి, పీహెచ్ఎన్ మిరియం, హెచ్‌వీ రమణమ్మ, ఏఎన్ఎం నూకరత్నం, హెచ్‌ఏ కుమార తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సామగ్రి పంపిణీ

నక్కపల్లి : మండలంలోని వేంపాడు, ఉద్దండపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు బిగ్‌హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో విద్యా సామగ్రితోపాటు కాస్మోటిక్స్ కూడా పంపిణీ చేశారు. గురువారం ఉద్దండపురం హెచ్‌ఎం కోడి శ్రీనివాసరావు విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.మారుతీబాయి, ఎస్.సూర్య విష్ణుమ్మ, పీవీ రమేష్‌బాబు, డి.నర్సింహరాజు, టి.సంజీవ్ కుమార్, జి.సుమబిందు పాల్గొన్నారు. అలాగే వేంపాడు హైస్కూల్‌లో హెచ్‌ఎం రాచకొండ శ్రీనివాసరావు విద్యార్థులకు అందజేశారు. స్టేషనరీ సామగ్రితోపాటు నిఘంటువులు, వర్క్‌బుక్స్, స్కెచ్‌పెన్నులను విద్యాకమిటీ చైర్మన్ అయినం పూడి వెంకట్రాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎంఎస్ మూర్తి, వై.శ్రీనివాసరావు, టీజే శ్రీపతి, కె.లక్ష్మీనారాయణ, రత్నకళ, ఎం.భవానీ, బి.మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆటల పోటీలు



నక్కపల్లి హైస్కూల్‌లో వాలీబాల్ పోటీ నిర్వహిస్తున్న దృశ్యం

నక్కపల్లి : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నారు. నక్కపల్లి మండలంలోని 9 ఉన్నత పాఠశాలలు, ఒక గురుకుల పాఠశాల, పది ప్రాథమికోన్నత పాఠశాలలు, 53 ప్రాథమిక పాఠశాలల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. వారం రోజుల కిందట నుంచే గొడిచెర్ల, ఉద్దండపురం, చినదొడ్డిగల్లు, వేంపాడు హైస్కూల్లో పిల్లలకు ఆట, పాటల్లో పోటీలు నిర్వహిస్తున్నారు. రెండు రోజుల నుంచి అన్ని స్కూళ్లల్లోనూ ఈ పోటీలు ఊపందుకున్నాయి. గురువారం నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, తదితర పోటీలు నిర్వహించారు. హెచ్‌ఎం పద్మావతి పర్యవేక్షణలో ఈ పోటీలు జరుగుతున్నాయి. విద్యార్థులు కూడా ఎంతో ఉత్సాహంగా పాల్గొంటున్నారు. విజేతలకు స్వాతంత్ర్యదినోత్సవ రోజున బహుమతులు ప్రదానం చేస్తామని మండల విద్యాశాఖాధికారి డీవీడీ ప్రసాద్ తెలిపారు.

దేశం సుభిక్షంగా ఉండాలంటే రైతు చేతికి పంట రావాలి. దీనికి వాన దేవుడి కరుణ కావాలి. కానీ నెల రోజులుగా వరుణుడు కరుణించడం లేదు. చినుకు జాడ కానరావడం లేదు. దీంతో వరినారు ఎండిపోతోంది. నీటి వనరులు ఉన్న చోట రైతులు ఆయిల్ ఇంజన్లు, ఇతర మార్గాల ద్వారా నారుమళ్లకు నీటి తడులు అందిస్తున్నారు. ఆ అవకాశం లేని చోట చినుకు సడి కోసం ఎదురుచూస్తున్నారు. మరోవైపు ఇప్పటివరకు దమ్ములు, నాట్లు పడకపోవడంతో అదును దాటిపోతోంది. మరో పది రోజులు ఇదే పరిస్థితి కొనసాగితే రైతులకు ఈ ఖరీఫ్‌లోనూ నష్టాలు తప్పేలా లేవు.


ఏటికొప్పాకలో ఎండిపోతున్న వరినారు

నారు..కన్నీరు!

- ఖరీఫ్ ఆరంభంలో వర్షాలు
- తరువాత ముఖం చాటేసిన వరుణుడు
- ఎండిపోతున్న వరినారు
- మొదలు కాని దమ్ములు
- అదును దాటిపోతుండడంతో అన్నదాతల ఆందోళన
- ఈసారి నష్టాలు తప్పవేమోనని భయం

ఎలమంచిలిరూరల్ : మండలంలోని రైతులు ఏటా 2800 హెక్టార్లలో వరిసాగు చేస్తుంటారు. ఈసారి కూడా అదేస్థాయిలో పంట వేసేందుకు సన్నద్ధమయ్యారు. అయితే ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో రైతులను ఆనందింపచేసిన వరుణుడు ఆ తరువాత ముఖం చాటేశాడు. ప్రారంభంలో పడిన వర్షాలకు రైతులు నారుమళ్లు సిద్ధం చేశారు. సరిగ్గా దమ్ముల సమయానికి వర్షాలు లేకపోవడంతో చెరువులు, కాలువల్లోని నీటితో పనులు చేస్తున్నారు. పూర్తిగా వర్షాధారమైన చోట వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు. నీరు లేక ఆకు ఎండిపోతుండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. మోటార్లు ఉన్న వారు ఆకు ఎండిపోకుండా కాపాడుకుంటున్నారు. అవి లేనిచోట్ల నారుమళ్లు ఎండిపోతున్నాయి. రేగుపాలెం, పోతిరెడ్డిపాలెం, లక్కవరం, పురుషోత్తపురం, ఏటికొప్పాక, పద్మనాభరాజుపేట, పులపర్తి, బయ్య వరం తదితర గ్రామాల్లో నారుమళ్లు బీటలు వారాయి. మరోవైపు నీరు లేకపోవడంతో తెగుళ్ల ఉధృతి అధికంగా ఉంది. ముఖ్యంగా రసం పీల్చే పురుగు వల్ల నారు ఎండిపోతోంది. నీటి తడులు లేకపోవడంతో ఈ తెగులు ఉధృతి పెరుగుతోంది. మరో 20 రోజులు నాట్లు వేసుకొనేందుకు అనువుగా ఉంటుందని వ్యవసాయ శాఖాధికారులు చెబుతున్నారు. వర్షాలు సకాలంలో పడక, నదుల్లో నీరు లేక నారుమళ్లు ఎండిపోతున్నాయి. పలుచోట్ల రైతులు వాటిని కాపాడుకొనేందుకు గూడల సాయంలో కాలువల్లోని నీరు తోడుకుంటున్నారు. ఆ అవకాశం లేని వారు బిందెలతో నీటిని తీసుకువెళ్లి ఆకుమళ్లు తడుపుతున్నారు. వారం రోజుల్లో వర్షాలు పడకపోతే ఖరీఫ్‌పై ఆశలు వదులుకోవాల్సిందేనని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


పద్మనాభరాజుపేటలో దుస్థితి



చాలా ఇబ్బందిగా ఉంది

ఎడ్ల గోవిందరరావు, పీఎన్ఆర్‌పేట

సకాలంలో వర్షాలు పడకపోవడంతో చాలా ఇబ్బందిగా ఉంది. నీరు లేక ఆకు మడి ఎండిపోతోంది. మోటారుతో నీరు తోడుతున్నా.. అది ఎటూ సరిపోవడం లేదు.



ఆకు మొత్తం ఎండిపోయింది

నక్కా అప్పలరెడ్డి, లక్కవరం

నేను నాలుగు ఎకరాల్లో వరి నాట్లు వేసేందుకు ఆకు వేశాను. కొద్ది రోజులుగా వర్షాలు లేకపోవడంతో నారు ఎండిపోయింది. దగ్గరలో నీటి వనరులు కూడా లేవు.

డ్రమ్ము సీడర్‌తో ఎంతో ప్రయోజనం

ఏఈఓ దేముడు



నీరు లేక ఆకు ఎండిపోతున్న రైతులు ఆందోళన చెందాల్సిన పనిలేదు. డ్రమ్ము సీడర్ ద్వారా మళ్లీ ఆకు వేసుకోవచ్చు. ఈ విధానంలో ముందుగా ఎకరా వరి పంటకు నాలుగు కిలోల విత్తనాలు తీసుకొని వాటిని 24 గంటల పాటు నాన బెట్టాలి. ఆ తరువాత వాటిని మూటలో కట్టి దానిపై బరువైన రాయి పెట్టి 12 గంటలు ఉంచాలి. వాటిని డ్రమ్ము సీడర్‌కు మూడు డ్రమ్ములు ఉంటాయి. ఆ మూడు డ్రమ్ముల్లో విత్తనాలు నింపి పొలంలో తూర్పు-పడమరగా లాగాలి. అలా చేసిన నాలుగు రోజులు తరువాత పొలంలో మొక్కలు వస్తాయి. ఈ విధానం వల్ల రైతులకు నాట్లు వేయడానికి అయ్యే ఖర్చు తగ్గడమే కాకుండా వరి పంట అధిక దిగుబడి కూడా వస్తుంది.


రైతులకు ఆయిల్ ఇంజన్లు అందజేస్తున్న ఎంపీపీ చేకూరి

రైతు సంక్షేమమే టీడీపీ లక్ష్యం

అచ్యుతాపురం : రైతు సంక్షేమమే టీడీపీ ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ చేకూరి శ్రీనివాసరాజు అన్నారు. గురువారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో రైతులకు రాయితీపై ఆయిల్ ఇంజన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో యాంత్రీకరణను ప్రోత్సహించడానికే ప్రభుత్వం రైతులకు రాయితీపై పరికరాలు అందజేస్తుందన్నారు. రైతు రథం పేరుతో ట్రాక్టర్లు, బిందు, తుంపర సేద్యానికి అవసరమైన రాయితీలు ఇస్తున్నామన్నారు. ఏఓ రంగాచారి మాట్లాడుతూ ఆయిల్ ఇంజన్లు అవసరమైన రైతులు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు ఫొటోతో వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలలో జెడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరావు, వ్యవసాయ విస్తరణాధికారి సూర్యనారాయణ, ఎంపీడీఓ బలరాముడు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పాఠశాలల బంద్

అచ్యుతాపురం : మండలంలో గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన పాఠశాలల బంద్ ప్రశాంతంగా జరిగింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ మండల నాయకుడు సాయి మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాతో పాటు వసతిగృహాల అభివృద్ధి, ఉపకార వేతనాల పెంపు, తదితర డిమాండ్లతో విద్యా సంస్థల బంద్ చేపటినట్టు తెలిపారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సోమునాయుడు, శ్రీను, నవీన్, రవి, తదితరులు పాల్గొన్నారు.

రాజు చెరువు ఆక్రమణలపై విచారణ

మునగపాక : మండలంలోని మడకపాలెం గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 6/11లో ఉన్న రాజు చెరువు ఆక్రమణలపై వచ్చిన ఫిర్యాదుల మేరకు ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు గురువారం విచారణ చేపట్టారు. ఈ సర్వే నంబర్‌లో 80 ఎకరాల విస్తీర్ణంలో చెరువు ఉండాల్సి ఉండగా చాలా వరకు ఆక్రమణకు గురైనట్టు కొంతమంది సిట్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ మళ్ల చిన్నారావు, వీఆర్ఓ రాధాబాయ్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీవే హింసా రాజకీయాలు : బొడ్డేడ


సమావేశంలో మాట్లాడుతున్న ప్రసాద్

మునగపాక : హింసా రాజకీయాలను ప్రోత్సహించేది తెలుగుదేశం ప్రభుత్వమేనని, వారే మళ్లీ నీతులు చెప్పడం విడ్డూరంగా ఉందని వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త బొడ్డేడ ప్రసాద్ అన్నారు.మునగపాకలో గురువారం జరిగిన ఆ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగన్ ప్రకటించిన నవరత్నాలు పథకాలకు ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి ఓర్వలేకే టీడీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారన్నారు. జగన్ తాతగారు రాజారెడ్డిని, కాపు నేత రంగాను హత్య చేయించింది టీడీపీ నాయకులు కాదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలు మాని రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో ఉండేలా చూడాలని కోరారు. సమావేశంలో ఆ పార్టీ నాయకులు నరాలశెట్టి సూర్యనారాయణ, అల్లవరపు రమణబాబు, అప్పలనాయుడు, తదితరులు పాల్గొన్నారు.


పీఏసీఎస్ గొడౌన్‌ను పరిశీలిస్తున్న విద్యార్థులు

సహకార సంఘాల పనితీరు పరిశీలన

మునగపాక : చూచుకొండలోని సహకారం సంఘం పనితీరు, ఆ సంఘం ద్వారా రైతులకు అందుతున్న రుణాలు, ఎరువులు గురించి నైరా కళాశాల విద్యార్థులు గురువారం తెలుసుకున్నారు. పని అనుభవం కార్యక్రమంలో భాగంగా కొద్ది రోజులుగావిద్యార్థులు ఇక్కడి వ్యవసాయ పనులతో పాటు రైతులకు అందుతున్న సేవల గురించి తెలుసుకుంటున్నారు.

చంద్రబాబుకు జగన్ క్షమాపణ చెప్పాలి

మునగపాక: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని నడిరోడ్డుపై కాల్చివేయాలని వ్యాఖ్యానించిన వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి తక్షణమే చంద్రబాబుకు క్షమాపణ చెప్పాలని జిల్లా తెలుగు యువత నాయకుడు ఆడారి కుమార్ డిమాండ్ చేశారు.ఈమేరకు గురువారం ఆయన స్థానిక పీఏసీఎస్ కార్యాలయం ఎదుట 48 గంటల పాటు నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ అందరి మన్ననలు పొందుతున్న చంద్రబాబును జగన్ విమర్శించడంతో ప్రజలంతా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారు.ఎంపీపీ ఆడారిమంజు మాట్లాడుతూ యువతకు ఆదర్శంగా ఉన్నచంద్రబాబు నాయుడును జగన్ విమర్శించడంతో అందరూ తీవ్ర ఆవేశాలకు లోనవుతున్నారన్నారు. యువత ఆవేశాన్ని తెలియజేయడం కోసం కార్యక్రమం చేపట్టామన్నారు.


నిరాహార దీక్ష చేస్తున్న ఆడారి కుమార్

ఈ కార్యక్రమంలో తెలుగు మహిళ జిల్లా ఉపాధ్యక్షురాలు కడియం అనూరాధ, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు భీమరశెట్టి శ్రీనివాసరావు, డి. ముసిలినాయుడు, కె.వీరరాజశేఖర్, మళ్ల వరహానరసింగరావు, ఆడారి జనార్దన్, దొడ్డి రమేష్, రాపేటి పరమేష్, పాల్గొన్నారు.

● అడుగడుగునా అవస్థలు ● పట్టించుకోని పాలకులు ● కన్నెత్తి చూడని జీవీఎంసీ అధికారులు

గాంధీనగరంలో సమస్యల ఘోష!


గాంధీనగరంలోని మొదటి వీధి

అనకాపల్లి/ నెహ్రూచౌక్ : అనకాపల్లి పట్టణంలోని గాంధీనగరం, అంజయ్య కాలనీలు సమస్యల సుడిగుండంలో చిక్కుకున్నాయి. గాంధీనగరం పరిధిలో కోర్టు వీధి, రామాలయం వీధి, ఇన్‌కంటాక్స్ వీధి, పార్కు వీధి, రామ్మూర్తి డాక్టర్ వీధి ఉన్నాయి. అంజయ్యకాలనీ కూడా ఒకటో వార్డు పరిధిలోనే ఉంది. ఈ ప్రాంతంలో సుమారు మూడువేల మంది జనాభా నివసిస్తున్నారు. అడుగడుగునా సమస్యలు పేరుకుపోవడంతో వీరంతా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.


రోడ్డుపై ఉన్న చెత్త

వీధుల్లో ఎక్కడి చెత్త అక్కడే!

కృష్ణ మందిరం పక్కన ఉన్న ఖాళీ స్థలంలో వేసిన చెత్త డంపింగ్ యార్డును తలపిస్తోంది. కాలువల్లో పూడిక తీయకపోవడం వలన దోమల బెడద అధికంగా ఉంది. ఇళ్లపై విద్యుత్ వైర్లు వేలాడుతుండడంతో ఎప్పుడు ఏం ప్రమాదం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారు. ఇళ్ల చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగిపోవడంతో పాముల సంచారం అధికమైందని వాపోతున్నారు. అంజయ్య కాలనీలో కూడా సమస్యలు పేరుకుపోయాయి. కాలువలు, రోడ్లపైనుంచి ఇళ్లలోకి వర్షపు నీరు చేరుతుండడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇదిలావుంటే, కొత్తగా సీసీ రోడ్డు వేయడం వలన దాని ఎత్తు పెరిగిపోయి ఇళ్లలోకి నీరు చేరుతోందని చెపుతున్నారు. జీవీఎంసీ జోనల్ అధికారులు తక్షణమే స్పందించాల్సిందిగా కోరుతున్నారు.

రహదారులు, డ్రైనేజీలు అస్తవ్యస్తం

ప్రధానంగా ఈ ప్రాంతాల్లో రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారాయి. నాయకులు వీటిపై శ్రద్ధ చూపకపోవడంతో నివాసితులకు అవస్థలు తప్పడం లేదు. అసలే ఇరుకు సందులు, వాటి పక్కన మున్సిపల్ కుళాయిల కోసం గోతులు తీసి వదిలేడంతో వీటిలోపడి పలువురు వాహనచోదకులు గాయాలకు గురవుతున్నారు. వీటితో పాటు రోడ్డుపక్కన చెత్తాచెదారం పారబోయడంతో ఈ మార్గాలన్నీ దుర్గంధభరితంగా మారాయి.


పైప్‌లైన్ కోసం తవ్వేసిన సిమెంట్ రోడ్డు


రోడ్డుపైకి చేరుతున్న మురుగు

భయపెడుతున్నపైప్‌లైన్ గోతులు



మంచినీటి పైప్‌లైన్ వేసేందుకు గోతులు తవ్వారు. పైపల ఏర్పాటు అనంతరం సరిగా పూడ్చకపోవడంతో వీధుల్లో రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నాం. ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలి.

- ఆళ్ల కనకరాజు, స్థానికుడు

ఎక్కడికక్కడ మురుగు తిష్ఠ



ఈ ప్రాంతంలో ఇటీవలే సిమెంట్ రోడ్డు నిర్మించారు. ప్రణాళిక ద్వారా పనులు చేపట్టకపోవడంతో లోతట్టు ప్రాంతమైన మొదటి వీధిలో మురుగు ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. వర్షాలు పడేటప్పుడు మరిన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

- పేకేటి లక్ష్మి, గాంధీనగరం, మొదటివీధి

దోమల బెడద అధికం



వర్షా కాలం కావడం, కాలువలో మురుగు సరిగా పారకపోవడం వల్ల దోమల బెడద అధికంగా ఉంది. వీధిలో ఉన్న పెద్ద కాలువలను శుభ్రం చేస్తున్నారే తప్ప, చిన్న కాలువలను పట్టించుకోవడం లేదు. వీటిని కూడా ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ దోమల నివారణకు మందులు చల్లాలి.

- మరిసా రమణమ్మ, గాంధీనగరం, మొదటివీధి

తగరంపూడి గ్రోయిన్ నుంచి నీరు విడుదల

కొత్తూరు : పంట పొలాలకు నీరందించేందుకు తగరంపూడి గ్రోయిన్‌ను లక్షలాది రూపాయలతో ఆధునీకరించినట్టు సర్పంచ్ ముమ్మిన రాములమ్మ తెలిపారు. గ్రోయిన్ నుంచి గురువారం ఆమె నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించేందుకు తెలుగుదేశం ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. ఇందులో భాగంగానే ఎమ్మెల్యే పీలా రూ.50 లక్షలతో తగరంపూడి గ్రొయిన్‌ను ఆధునీకరించినట్టు చెప్పారు. ఈ గ్రోయిన్ పరిధిలో తగరంపూడి, సీతానగరం, వెంకుపాలెం, మెట్టపాలెం తదితర గ్రామాల్లో సుమారు 600 ఎకరాలు సాగులో ఉన్నట్టు చెప్పారు. ఎంపీటీసీ సభ్యుడు అండిబోయిన అప్పలరాజు, నీటి సంఘం అధ్యక్షుడు నడిపల్లి తిరుపతిరాజు, టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు నక్కా చెల్లయ్యతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.


గ్రోయిన్ నుంచి నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

బవులవాడలో సిట్ దరఖాస్తుల పరిశీలన

తుమ్మపాల : బవులవాడ రెవెన్యూ పరిధిలోని ఎల్‌పీసీ భూములను గురువారం తహసీల్దార్ బి.సత్యనారాయణ పరిశీలించారు. గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వేనంబర్ 178/3లోని పది ఎకరాలు ఎల్‌పీసీ భూములను పరిశీలించి అర్హులైన లబ్ధిదారులకు పంపిణీ చేయాలని సిట్‌కు దరఖాస్తు అందిన మేరకు వాస్తవిక పరిస్థితులను పరిశీలించేందుకు వచ్చినట్టు తహసీల్దార్ తెలిపారు. అనంతరం అనకాపల్లి సౌత్-2, బట్లపూడి గ్రామాల్లో వచ్చిన సిట్ దరఖాస్తులను పరిశీలించారు. ఆర్ఐ అచ్చిబాబు, వీఆర్వో శంకర్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.


బవులవాడలో భూమిని పరిశీలిస్తున్న తహసీల్దార్ సత్యనారాయణ

డైట్ విద్యార్థుల స్వచ్ఛభారత్

అనకాపల్లి టౌన్ : డైట్ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు గురువారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి రైల్వేస్టేషన్, ఆర్టీసీ కాంప్లెక్సులలో పరిశుభ్రతను చేపట్టారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే ఇటువంటి సేవా కార్యక్రమాలను అలర్చుకోవడం అవసరమన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అమరేంద్ర, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వెంకటమురళీ, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


రైల్వే స్టేషన్‌లో పరిశుభ్రత

విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకోవాలి

పట్టణ సీఐ విద్యాసాగర్

నెహ్రూచౌక్ : విద్యార్థులు దేశభక్తి భావాన్ని పెంపొందించుకోవాలి పట్టణ సీఐ సంపతిరావు విద్యాసాగర్ సూచించారు. ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపంలో గల వివేకానంద హాలులో హైస్కూల్ విద్యార్థులకు గురువారం నిర్వహించిన దేశభక్తి గీతాలాపన పోటీల్లో మాట్లాడారు. విద్యార్థులంతా పెద్దల పట్ల గౌరవభావంతో మెలగాలన్నారు. వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డాక్టర్ విష్ణుమూర్తి, సత్యవతి, పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త ముత్తంశెట్టి మహేష్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కాయల మురళీధర్, టీడీపీ నాయకులు తాడి రామకృష్ణ, గౌరీపతి, పప్పల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ వైద్యాలయం ఎదుట సీపీఐ ధర్నా

వైద్యుల నియామకానికి డిమాండ్

అనకాపల్లి టౌన్ : ఎన్టీఆర్ వైద్యాలయంలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ నాయకులు గురువారం వైద్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు రోజుకీ రోగుల తాకిడి పెరుగుతున్నందున వైద్యులతో పాటు నర్సింగ్ స్టాఫ్, క్లాస్ 4 సిబ్బందిని వెంటనే నియమించాలని కోరారు. పిల్లల వైద్యులు లేకపోవడం వల్ల గర్భిణులు ప్రసవం అయిన తరువాత పిల్లలకు ఇబ్బందులు తలెత్తితే స్పందించేదెవరని ప్రశ్నించారు. ఖాళీగా ఉన్న సివిల్ సర్జన్ పోస్టులను భర్తీ చేయాలని, రోగులను కేజీహెచ్‌కు తరలించకుండా ఇక్కడే వైద్యం అందించాలని కోరారు. అనంతరం ఆర్ఎంవో సింహాచలం నాయుడుకు వినతిపత్రం అందజేశారు. సీపీఐ పట్టణ కార్యదర్శి వైఎన్ భద్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో పార్టీ నాయకులు ఆడారి అప్పారావు, కోరుబిల్లి శంకరరావు, రేఖా కళ్యాణం, కోన లక్ష్మణ, తాకాశి వెంకటేశ్వరరావు, శ్రీరామదాసు అబ్బులు తదితరులు పాల్గొన్నారు.


వైద్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న నాయకులు